సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 7.00
సంపుటి: 17 సంచిక: 15
ఆదివారం 7-4-2024
SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'



ADITYA UNIVERSITY

[Established under Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016]

ACCREDITATIONS AND RANKINGS

- NBA National Board of Accreditation — 6 UG Programs Accredited by NBA under tier I
- Accredited by NAAC with A++ Grade
- Recognized by UGC under sections 2(f) and 12(B)
- DSIR SIRO — Recognized as SIRO by DSIR
- NABL — Civil Engineering Dept. Labs are Accredited by NABL
- Ministry of Science and Technology — DST Sponsored Technology Business Incubator
- THE WEEK — Best Private Engineering Colleges 2023-24 as per THE WEEK Hansa Research Survey 2023-24 — Ranked 59
- ARIIA — Atal Ranking of Institutions on Innovation Achievements — 26-50 Rank Band
- NPTEL — AA — Recognized as best local chapter by NPTEL and stood 39th Position in India and 7th Position in AP
- DATAQUEST — Top 100 T-Schools in India 2024 Rankings in Private Colleges — Ranked 59
- DL — Top Engineering Institute Ranking 2023-24 in South India — AAAA Ranked
- THE ACADEMIC INSIGHTS — India's Top 50 Engineering Colleges Ranking 2023-24 — 32
- siliconindia — Among Top 10 Engineering Colleges in South India 2023-24 — 4
- 10 Agriculture Institutes — The 10 Best Agriculture Institutes in India 2023-24 — Knowledge Review
- CAREERS360 A Career is a Life — India's Best Engineering Colleges 2023-24 in South Zone — AAA+ Ranked
- TIMES ENGINEERING — As per Times Engineering Rankings in AP 2023-24 — 9

FOREIGN UNIVERSITIES COLLABORATION

- Stanford University
- RWTH Aachen University
- University of Illinois Urbana-Champaign
- The University of Wisconsin Madison
- Georgia Institute of Technology
- Learning Partner University of Cambridge

"ASAT"

ADITYA'S SCHOLASTIC APTITUDE TEST

for B.Tech aspirants
(Phase-1 commencing from 13.04.2024)
every Saturday & Sunday.

ACADEMICS

- Curriculum as per NEP 2020
- Choice based credit system
- Student Exchange Programs
- Joint Degree Certification
- Minors Degree
- Honors Degree
- Full Semester Internship
- Skill Oriented Certifications

RESEARCH CREDENTIALS

- Funded Projects **Rs. 16.3 Cr.**
- Research Publications indexed by Scopus/WoS **1015**
- Patents Published **235**
- Text Books Published **144**
- Doctorates **100+**
- Patents Granted **20**

PROGRAMMES OFFERED

BACHELOR OF TECHNOLOGY

- Civil Engineering
- Electrical & Electronics Engg.
- Mechanical Engineering
- Electronics & Communication Engg.
- Computer Science & Engineering
- Information Technology
- Artificial Intelligence & Machine Learning
- Data Science
- Petroleum Technology
- Mining Engineering
- Agricultural Engineering

MASTER OF TECHNOLOGY

- Structural Engineering
- Power Electronics & Drives
- Thermal Engineering
- VLSI Design
- Computer Science & Engineering

Master of Business Administration
MBA (INTEGRATED)
Master of Computer Applications



HOSTELS AC & NON AC

- WI-FI Facility
- Free Health Insurance
- Uninterrupted Power Supply
- Round the clock Ambulance Facility
- Banking Facility on the Campus
- A/C and Non A/C Rooms available with attached washroom
- 24/7 CCTV Surveillance
- Apollo shine functioning 24/7 on campus

Boys Hostels



Girls Hostels



INDUSTRY IMMERSION FOR CERTIFICATIONS & EXPERIENTIAL LEARNING

aws academy, paloalto, Juniper, UiPath, Certiport, epam, Vired, blueprism, HubSpot, Automation Anywhere, Dassault Systemes, CFL, AR, Infosys Springboard, Siemens Center for Excellence, celonis, mile2, CompTIA Authorized Partner, L&T EduTech, Microchip, GitHub, PEGA, Skill AP


"THANKS"

to all the Parents, Students, Alumni, Faculty, and Staff for your unwavering trust & constant support....

- Management

adityauniversity.in | /adityauniversity | +91 95536 49666

ADITYA NAGAR, SURAMPALEM, KAKINADA DIST, ANDHRA PRADESH. Cell: (+91) 76590 76662, 70950 76663


'జల ప్రాజెక్టులపై జనం ఎన్నెన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్ల నమ్మకం వమ్ము కాకుండా పనిచేయాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 7.00 సంపుటి: 17 సంచిక: 15

SUNDAY Special

ఆదివారం 7-4-2024

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



రాజస్తాన్ ఘన విజయం

జైపూర్‌లో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాజస్తాన్ 6 వికెట్లతో బెంగళూరును ఓడించింది. బట్లర్ శతకం (100 నాటౌట్) రాయల్స్‌ను గెలిపించగా, కోహ్లి సెంచరీ (113 నాటౌట్) వృథా అయింది.

- వివరాలు 12లో



గ్రేటర్ ఓటర్లు బద్ధకస్తులే!

ఎన్నిక ఏదైనా సరే.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోలింగ్ అతి తక్కువగా నమోదవుతూ వస్తోంది. నిర్లక్ష్యం, ఉదాసీనత కారణాలేమైనా ఇక్కడి ఓటర్లు బద్ధకస్తులే నన్న అభిప్రాయం నెలకొంది.

- వివరాలు 14లో



మేనిఫెస్టోలో ముస్లిం భావజాలం

కాంగ్రెస్ మేనిఫెస్టో స్వాతంత్య్ర ఉద్యమం నాటి ముస్లిం లీగ్ భావజాలాన్ని పోలి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు.

- వివరాలు 6లో



కజిరంగాలో సీట్ల వేట!

14 లోక్‌సభ నియోజకవర్గాలున్న అసోంలో సార్వత్రిక సమరంలో పార్టీలన్నీ సీట్ల వేటకు సై అంటున్నాయి.

- వివరాలు 6లో



భారత ఎన్నికలపై చైనా గురి

భారత్‌లో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై చైనా సైబర్ గ్రూప్‌లు గురి పెట్టాయని మైక్రోసాఫ్ట్ వెల్లడించింది.

- వివరాలు 6లో



పల్లె నాడి పట్టడం లేదు..

పట్టణ, గ్రామీణ ప్రాంతాలను వేరువేరుగా చూస్తే గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు బాగా వెనుకబడి ఉన్నట్లు స్పష్టమవుతోంది.

- వివరాలు 14లో



శనివారం తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర బహిరంగ సభకు హాజరైన జనం

అంతిమ విజయం మాదే..

మోదీ దగ్గర ఈడీ, సీబీఐ, సంపద ఉంటే.. మా దగ్గర నిజాయతీ, ప్రజల ప్రేమ ఉన్నాయి

తుక్కుగూడ జనజాతర సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ



తుక్కుగూడ సభలో మాట్లాడుతున్న రాహుల్‌గాంధీ

- చివరికి గెలిచేది నిజాయతీ, ప్రజల ప్రేమ మాత్రమే..
- బీజేపీ దేశంలో విద్వేషాలు నింపుతోంది.. హింసను ప్రోత్సహిస్తోంది
- ఆ పార్టీ బలవంతపు వసూళ్ల కోసం ఓ విభాగమే పనిచేస్తోంది
- ఎలక్టోరల్ బాండ్లు ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం
- అసెంబ్లీ ఎన్నికల్లో బీ టీంను ఓడించాం.. లోక్‌సభ ఎన్నికల్లో ఏ టీంను ఓడించబోతున్నాం... మేం అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన
- తెలంగాణతో మాది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం
- రాష్ట్ర ప్రజలు ఎప్పుడు పిలిచినా మీ ముందుంటా
- మేడిన్ తెలంగాణ.. మేడిన్ చైనాతో తలపడేలా చేద్దామని వ్యాఖ్య

సాక్షి, హైదరాబాద్

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీటీంగా ఉన్న బీఆర్‌ఎస్‌ను ఓడించామని.. లోక్‌సభ ఎన్నికల్లో ఏ టీం బీజేపీని ఓడిస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మోదీ దగ్గర ఈడీ, సీబీఐ, సంపద ఉన్నాయని.. తమ దగ్గర నిజాయతీ, ప్రజల ప్రేమ ఉన్నాయని చెప్పారు. అంతిమ విజయం నిజాయతీది, ప్రజల ప్రేమదేనన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపొందించామని.. న్యాయపత్రం పేరిట విడుదల చేసిన ఈ మేనిఫెస్టోకు ఐదు గ్యారంటీలు ఆత్మలాంటివని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని, ఇప్పటివరకు 20వేల ఉద్యోగాలిచ్చామని, త్వరలోనే మరో 50వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని ప్రకటించారు. తెలంగాణ దేశానికి మోడల్ కావాలని ఆకాంక్షించారు. శనివారం రాత్రి హైదరాబాద్ శివార్లలోని

మిగతా 2వ పేజీలో ▶



జైల్లో చిప్పకూడు తినిపిస్తా..

- సైలెంట్‌గా ఉన్నామని ఏదిపడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోం
- మాజీ సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ నేతలకు సీఎం రేవంత్ హెచ్చరిక
- గంటకో డ్రెస్ మార్చే మోదీ కావాలా? ప్రజల కోసం తిరుగుతున్న రాహుల్ గాంధీ కావాలా? తేల్చుకోవాలని పిలుపు

2 లో

గ్యారంటీలపై చర్చకు రాహుల్ సిద్ధమా?



- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్
- రాహుల్ వచ్చి అబద్ధాలు మాట్లాడారు..

2 లో

కాంగ్రెస్ చెప్పేదొకటి.. చేసేది మరొకటి



- ఆయా రాం – గయా రాం సంస్కృతి మార్చుకోవడం మంచిదే: కేటీఆర్

2 లో

చమన్‌ఖాన్‌దొడ్డిపై నివేదిక ఇవ్వండి

- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం
- గ్రామాన్ని సందర్శించిన ఆర్డీఓ, తహసీల్దార్
- 'సాక్షి' కథనంతో కదలిన యంత్రాంగం
- తరతరాలుగా ఇక్కడే జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్తుల మొర

13 లో

ట్యాపింగ్‌పై నివేదిక అడగండి

- సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడండి
- గవర్నర్ రాధాకృష్ణన్‌కు బీజేపీ ప్రతినిధి బృందం వినతి

10 లో

రైతులను ఆదుకునే దాకా ఉద్యమిస్తాం

- రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్ రైతు దీక్షలు..
- వరికి బోనస్, పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్
- సిరిసిల్లలో కేటీఆర్, సంగారెడ్డిలో హరీశ్, మిగతాచోట్ల ఇతర నేతల దీక్ష
- జనం కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయి.. గోసపడుతున్నరు: కేటీఆర్
- కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయేలా చేశారని ఆరోపణ
- మిషన్ భగీరథను నిర్వహించలేక మంచినీటి కరువు తెచ్చారని మండిపాటు
- అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నేతలకు కళ్లు నెత్తికెక్కాయి: హరీశ్‌రావు
- రూ. 2 లక్షల రుణమాఫీ, వరికి రూ.500 బోనస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్

- వివరాలు 5లో

టిఫిన్ పే చర్చ

- ఉల్లాసంగా... ఉత్సాహంగా బీజేపీ టిఫిన్ బైఠక్‌లు
- ఎక్కడికక్కడ పాల్గొన్న ముఖ్యనేతలు
- సీనియర్ నేతలు, కార్యకర్తలకు శాలువాలతో సన్మానం

5 లో



సాగర్ జలాశయం బ్యాక్ వాటర్ వెనక్కి వెళ్లిపోవడంతో అక్కడ బావి తవ్వి పంటలకు నీటిని తరలించేందుకు కిలోమీటర్ల పొడవున రైతులు వేసుకున్న పైపులైన్

అన్నదాత భగీరథ ప్రయత్నం!

- నల్లగొండ జిల్లాలో పంటలను కాపాడుకోవడానికి రైతుల తంటాలు
- సాగర్ జలాశయం అడుగంటడంతో బ్యాక్ వాటర్‌లో తేలిన భూములు
- వాటిల్లో బావులు తవ్వి, 8 కి.మీ. దాకా పైపులు వేసి నీటి తరలింపు

10 లో

త్వరలో 25 మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి

- కేసీఆర్ పొగరు వల్లే 104 నుంచి 39కి ఆ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య తగ్గింది
- ఆయన ఎవరినో తొక్కడం కాదు.. ఎన్నికల్లో జనమే కేసీఆర్‌ను బొంద పెడతారు
- షెడ్యూల్ ప్రకారమే నీళ్లు ఇస్తున్నాం.. విద్యుత్, తాగునీటి సమస్య రానీయం
- విలేకరుల సమావేశంలో సాగునీటి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- వివరాలు 3లో

ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి

- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా శనివారం ఉదయం జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధి పూజారి కాంకేర్– నంబి సమీపాన కర్రిగుట్టల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ పోలీసు బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా బలగాలు, మావోయిస్టులకు నడుమ ఎదురుకాల్పులు జరిగాయి.

- వివరాలు 6లో

ఇదండీ సంగతి



ఆగ్రహం వెలిబుచ్చేది ప్రత్యర్థులపై కాదు! సొంత పార్టీ కార్యకర్తలపైనా!!

కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణేశ్

ప్రకటించిన ఏఐసీసీ



సాక్షి, న్యూఢిల్లీ: కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణ్ శ్రీగణేశ్‌ను ఆ పార్టీ ఖరారు చేసింది. ఇటీవల కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నికల సంఘం ఉప ఎన్నికను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా కంటోన్మెంట్ అభ్యర్థిగా శ్రీగణేశ్‌ను ప్రకటిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం ప్రకటన విడుదల చేశారు. నారాయణ్ శ్రీగణేశ్ 2014 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి కంటోన్మెంట్ టికెట్‌ను ఆశించగా రాలేదు. ఆ తర్వాత 2018లో కూడా అధిష్టానం మొండిచేయి చూపించింది. దీంతో బీజేపీలో చేరిన గణేశ్ 2018, 2023 ఎన్నికల్లో రెండు పర్యాయాలు ఆ పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

'సీబీఐ విచారణ'పై కోర్టుకు కవిత

కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి ప్రత్యేక కోర్టు ఆదేశం



సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో తనను విచారించేందుకు సీబీఐకి కోర్టు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కవిత తరపున సీనియర్ న్యాయవాది నితీష్ రాణా శనివారం పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణకు అనుమతి ఇవ్వడంపై యథాతథ స్థితి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీబీఐ తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని కోర్టుకు పేర్కొన్నారు. అయితే ఈ వాదనను కోర్టు తోసిపుచ్చింది. పిటిషన్‌పై వాదనలు విన్నాకే ఏ ఉత్తర్వులైనా ఇస్తామని స్పష్టం చేసింది. కవిత పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ రెండు రోజులు సమయం కోరడంతో ఈ నెల 10న విచారిస్తామని కోర్టు తెలిపింది. ఏ నిబంధనల ప్రకారం పిటిషన్ దాఖలు చేశారో స్పష్టంగా తెలియజేయాలని సీబీఐని కోర్టు ఆదేశించింది.

కోర్టు ఆర్డర్ గురించి సీబీఐకి ముందే తెలుసా?: కవిత తరపు అడ్వొకేట్

జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించేందుకు కోర్టు అనుమతి ఇవ్వడంతో సీబీఐ అధికారులు శనివారం తీహార్ జైల్లో కవితను ప్రశ్నించినట్లు ఆమె తరపు అడ్వొకేట్ మోహిత్ రావు 'సాక్షి'కి తెలిపారు. సీబీఐ చర్యను ఆయన తప్పుబట్టారు. సీబీఐ విచారణను సవాల్ చేస్తూ తాము ఉదయం 10 గంటలకే ట్రయల్ కోర్టులో పిటిషన్ వేయగా సాయంత్రం 5:20 గంటలకు కోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. కానీ ఈలోగానే సీబీఐ కవితను ప్రశ్నించడాన్ని చూస్తే కోర్టు ఆర్డర్ ఇలాగే వస్తుందని సీబీఐకి ముందే తెలుసా? అని అనుమానం వ్యక్తం చేశారు. ఈడీ కేసులో కవితకు బెయిల్ వస్తుందనే ఉద్దేశంతోనే సీబీఐ ఆమెను అరెస్ట్ చేసేందుకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. కానీ తాము కోర్టులో పిటిషన్ వేయడంతో ఆ ఆలోచన విరమించుకుందన్నారు.

రాజ్యసభ సభ్యుడిగా అనిల్ ప్రమాణ స్వీకారం

సాక్షి, న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవల రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన అనిల్ కుమార్ యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో శనివారం ఢిల్లీలోని రాజ్యసభ చైర్మన్ కార్యాలయంలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రమాణస్వీకారం చేయించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశా రు.

'పేదల గుడిసెల ధ్వంసం అప్రజాస్వామికం'

సాక్షి, హైదరాబాద్: పేదల గుడిసెలను ధ్వంసం చేయడం అప్రజాస్వామికమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. వరంగల్ నగరంలో పైడిపల్లి– కొత్తపేట శివారులో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న 1200 పేదల గుడిసెలను శుక్రవారం రాత్రి పోలీసులు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తున్నామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వమే గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని, ఇళ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'దుష్ప్రచారాన్ని కట్టడి చేయండి'

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు టీడీపీ, బీజేపీ, జనసేనలతోపాటు ఆ పార్టీకి కొమ్ముకాస్తున్న పత్రికలు, మీడియా చానళ్లు నిరాధార ఆరోపణలతో తమపై చేస్తున్న దుష్ప్రచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. కీలకమైన ఎన్నికల తరుణంలో ఐపీఎస్ అధికారులతోపాటు యావత్ పోలీసు వ్యవస్థ మనోస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు పక్కా పన్నాగంతోనే ఈ దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని ఆధారాలతో సహా ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఉద్దేశించి 19 మంది ఐపీఎస్ అధికారుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఐపీఎస్ అధికారుల సంఘం ప్రతినిధులు కాంతిరాణా టాటా(విజయవాడ పోలీస్ కమిషనర్), రవీంద్రబాబు(డీఐజీ–శాంతిభద్రతలు) రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనాకు శనివారం సమర్పించారు. ఆ వినతిపత్రంతో పాటు ఇటీవల ఐపీఎస్ అధికారులపై టీడీపీ, బీజేపీ, జనసేన అనుకూల మీడియాలో వచ్చిన 17నిరాధార వార్తా కథనాలను జత చేశారు.



జన జాతర సభలో తెలుగులో 'న్యాయ పత్రం' పేరిట కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న రాహుల్ గాంధీ, సీఎం రేవంత్. చిత్రంలో మహేశ్‌కుమార్ గౌడ్, కోమటిరెడ్డి, ఉత్తమ్, భట్టి, కేసీ వేణుగోపాల్, శ్రీధర్‌బాబు, దీపాదాస్ మున్షీ తదితరులు



వేదికపై రాహుల్‌తో ముచ్చటిస్తున్న ఉత్తమ్. చిత్రంలో కేసీ వేణుగోపాల్

అంతిమ విజయం మాదే

▶ మొదటి పేజీ తరువాయి

తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ జన జాతర సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ ప్రసంగం ఆయన మాటల్లోనే..

''దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులందరికీ ఏడాదికి రూ.లక్ష వేతనంతో అప్రెంటిస్‌షిప్ పథకాన్ని ప్రారంభించబోతున్నాం. నారీ న్యాయ్ పేరుతో ఏటా రూ.లక్షను ప్రతి కుటుంబంలోని ఒక మహిళకు ఇస్తాం. ఇది విప్లవాత్మక మార్పు. దీనిద్వారా దేశ ముఖచిత్రం మారబోతోంది. కిసాన్ న్యాయ్ పథకం ద్వారా రుణమాఫీ చేస్తాం. పంటల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించబోతున్నాం. స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తాం. శ్రామిక్ న్యాయ్ పథకం ద్వారా కార్మికులు, కూలీలకు కనీస వేతనాలు అమలు చేస్తాం. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారితో పాటు ఇతర రంగాల్లోని కార్మికులకు రోజుకు రూ.400 కనీస వేతనం ఇస్తాం.

ఎవరెంతో.. వారికంత..

మేం మరో చరిత్రాత్మకమైన గ్యారంటీ ఇస్తున్నాం. దేశంలో 50శాతం మంది ప్రజలు బలహీనవర్గాలకు చెందినవారే. 15శాతం దళితులు, 8 శాతం గిరిజనులు, ఆదివాసీలు, 15 శాతం మంది మైనార్టీలు, 5శాతం మంది పేద అగ్రవర్ణాల ప్రజలున్నారు. 90శాతం వీరే ఉన్నారు. కానీ దేశంలోని ప్రభుత్వ సంస్థలు, పెద్ద కంపెనీల్లో వీరు కనిపించరు. దేశంలోని పెద్ద 200 కంపెనీల యజమానులను చూస్తే ఈ వర్గాలకు చెందిన వారుండరు. దేశాన్ని పాలించే ముఖ్యమైన 90 మంది ఏఐఎస్ అధికారుల్లో ముగ్గురు మాత్రమే ఓబీసీలు ఉన్నారు. జనాభా 50శాతం అయితే పాలనలో భాగస్వామ్యం ఐదుగురిదే. ఒక గిరిజనుడు, ముగ్గురు దళితులు ఉన్నారు. ఇక బడ్జెట్ ఖర్చులో వెనుకబడిన వర్గాలు, అణగారిన వర్గాలకు 6 శాతమే వస్తోంది. మా ప్రభుత్వం వస్తే.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి మాట నిలబెట్టుకున్నట్టుగానే.. జనాభా కులగణన చేస్తాం. దేశాన్ని ఎక్స్‌రే చేసి పాలకు పాలు, నీళ్లకు నీళ్ల తేటతెల్లం చేస్తాం. ఆయా వర్గాల ఆర్థిక, వ్యవస్థీకృత సర్వే కూడా చేయించి.. ఎవరి హక్కులు వారికి కల్పిస్తాం.

మావి గ్యారంటీలు కాదు.. ప్రజల గొంతుక..

జాతీయ స్థాయి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను ఇప్పుడు ఆవిష్కరించుకున్నాం. మేమిచ్చింది ఐదు గ్యారంటీలు కాదు. అది ప్రజల గొంతుక. తెలంగాణలో అమల్లోకి తెచ్చిన రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి గ్యారంటీలన్నీ ప్రజల గొంతుకలే. తెలంగాణలో హామీలను నిలబెట్టుకున్నాం. దేశంలో భారీగా నిరుద్యోగం ఉన్న సమయంలో తెలంగాణలోని 20వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. 50వేల మందికి త్వరలోనే ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. ఇక్కడ మాట నిలబెట్టుకున్నట్టుగానే.. జాతీయ స్థాయి మేనిఫెస్టోను అమలు చేస్తాం.

కేసీఆర్, మోదీలవి బలవంతపు వసూళ్లు

గతంలో తెలంగాణ సీఎం ప్రభుత్వాన్ని ఎలా నడిపించారో తెలుసు. వేల మంది ఫోన్లు ట్యాప్ చేశారు. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, పోలీసు వ్యవస్థలను దుర్వినియోగం చేశారు. ప్రభుత్వం మారగానే డేటా మొత్తం ధ్వంసం చేసి నదిలో పడేశారు. భయపెట్టి, బలవంతం చేసి మీ సంపద దోచుకున్నారు. తెలంగాణలో అదంతా వెలికితీసే పని ప్రారంభమైంది. ఇక్కడ కేసీఆర్ చేసినట్టుగానే ఢిల్లీలోని మోదీ ప్రభుత్వం చేస్తోంది. ఆ పార్టీ పక్షాన ఓ బలవంతపు వసూళ్ల విభాగం (ఎక్స్‌టార్షన్ డైరెక్టరేట్) పనిచేస్తోంది. దేశంలోని అత్యంత అవినీతిపరులంతా మోదీ వెనుక నిలబడ్డారు. ఎన్నికల కమిషన్‌లో కూడా మోదీ తన మనుషులను పెట్టుకున్నారు. ఎలక్టోరల్ బాండ్లు ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం. ఆ బాండ్లను పరిశీలిస్తే వాస్తవాలేంటో తెలుస్తాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన మొత్తం బ్యాంకు ఖాతాలను నిలిపివేశారు. కానీ మేం భయపడేది లేదు. తెలంగాణలో బీజేపీకి బీటీంను ఓడించాం. ఇప్పుడు దేశంలో ఏ టీంను ఓడించబోతున్నాం.

మనది కుటుంబ బంధం

తెలంగాణ ప్రజలతో నాకున్నది రాజకీయ బంధం కాదు. కుటుంబ బంధం. సోనియాగాంధీ ఎలాగూ మీ వైపే ఉంటారు. ఢిల్లీలో నేను కూడా మీ సిపాయినే. తెలంగాణ ప్రజలు, యువకులు ఎప్పుడు పిలిచినా వస్తాను. చిన్న పిల్లాడు పిలిచినా మీ ముందుంటా. మీ కోసం వస్తా. దేశంలో తెలంగాణ కొత్త రాష్ట్రం. ఈ రాష్ట్రం దేశానికి మార్గం చూపించాలి. మేడిన్ తెలంగాణ.. మేడిన్ చైనాతో తలపడేలా చేద్దాం.

రాజ్యాంగాన్ని బీజేపీ రద్దు చేయాలనుకుంటోంది

దేశంలోని పౌరులందరికీ రక్షణ కల్పించే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ భావిస్తోంది. కానీ మేం ఆ పని చేయనీయం. బీజేపీ హింసను ప్రోత్సహిస్తోంది. మత విద్వేషాలు రేపుతోంది. అదే మా పోరాటం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే. మా విప్లవాత్మక మేనిఫెస్టో దేశ ముఖచిత్రాన్ని మార్చబోతోంది. అది దేశ ఆత్మ. పేదలు, రైతులు, మహిళలు, యువకుల జీవితాలను మార్చగలదు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేరుస్తుంది. జైహింద్... జై తెలంగాణ'' అంటూ రాహుల్ గాంధీ తన ప్రసంగాన్ని ముగించారు.

జైల్లో చిప్పకూడు తినిపిస్తా

సైలెంట్‌గా ఉన్నామని ఏదిపడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోబోం

మాజీ సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

సాక్షి, హైదరాబాద్: కేసీఆర్ కాలు విరిగిందని, అధికారం పోయిందని, కూతురు జైలుకెళ్లిందని ఇన్నాళ్లూ సంయమనం పాటించామని.. సైలెంట్‌గా ఉన్నామని ఏదిపడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తాను జానారెడ్డి టైపు కాదని.. తప్పుడు మాటలు మాట్లాడితే అంగీ, లాగు ఊడదీసి చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తానని హెచ్చరించారు. గతంలోనే తాను చెప్పినట్టు కేసీఆర్, కూతురు, అల్లుడు, కుటుంబం ఉండేట్టు అందులో డబుల్ బెడ్రూం కట్టిస్తానని వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి హైదరాబాద్ శివార్లలోని తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో రేవంత్ ప్రసంగించారు. బీఆర్‌ఎస్‌తోపాటు బీజేపీపై, ఆ పార్టీల నేతలపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సభలో రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

''ఇన్నాళ్లూ కుక్కలు మొరిగినయ్. ఇప్పుడో నక్క వచ్చింది. మొన్న సూర్యాపేటకు, నిన్న కరీంనగర్‌కు వెళ్లింది. కేసీఆర్ తననేం పీకుతారని అడుగుతున్నారు. వెంట్రుక కూడా పీకలేరని అంటున్నారు. అది మాజీ ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా? పదేళ్లుగా రాష్ట్రాన్ని పీడించి, దోచుకున్న దొంగలు వాళ్లు.

ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం..

గత ఏడాది సెప్టెంబర్ 17న సోనియాగాంధీ ఇదే చోట సభలో ఆరు గ్యారంటీలిచ్చి తెలంగాణలో మూడు రంగుల జెండాను రెపరెపలాడించారు. ఇప్పుడు మళ్లీ అదే విధంగా దేశానికి ఐదు గ్యారంటీలను రాహుల్‌గాంధీ ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుస్తుంది. జూన్ 9న ఢిల్లీలో ఎర్రకోటపై మువ్వన్నెల జెండా ఎగురుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను తుక్కుతుక్కుగా ఎలా తొక్కారో.. అదే ఊపు, ఉత్సాహం, పట్టుదలతో బీజేపీని తొక్కడానికి లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సభకు వచ్చారు. వైబ్రెంట్ తెలంగాణ నినాదాన్ని జాతీయ స్థాయిలో వినిపిస్తాం.

మా పాలనను మీ ముందు పెట్టాం

మా 100 రోజుల పాలనను మీ ముందు పెట్టాం. మేం మంచి పాలన ఇస్తే, సంక్షేమ పథకాలు అమలు చేస్తే, ఆరు గ్యారంటీల అమలుకు చిత్తశుద్ధితో ప్రయత్నించామని అనుకుంటే మమ్మల్ని 14 సీట్లలో గెలిపించండి. ఢిల్లీ నుంచి రాష్ట్రానికి భారీగా నిధులు, అనుమతులు తెచ్చుకోవాలన్నా తెలంగాణ నుంచి 14 మంది ఎంపీలు గెలవాలి.

మోదీ.. గాంధీ కుటుంబం మధ్య పోరాటం..

విదేశాలు తిరుగుతూ గంటకో డ్రెస్ మార్చే మోదీ దేశ ప్రధాని కావాలో.. దేశం కోసం ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడి చుట్టివస్తున్న రాహుల్ గాంధీ కావాలో తేల్చుకోవాలి. రాబోయేవి ఎన్నికలు కావు. పోరాటం. నరేంద్ర మోదీ కుటుంబం, గాంధీ కుటుంబం మధ్య పోరాటం. మోదీ కుటుంబంలో ఈవీఎం, ఈడీ, ఐటీ, సీబీఐ ఉన్నాయి. గాంధీ కుటుంబంలో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీతోపాటు ప్రధాని, రాష్ట్రపతి వంటి పదవులను త్యాగం చేసిన సోనియాగాంధీ, దేశం కోసం ప్రాణత్యాగం చేసేందుకు సిద్ధపడిన రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, దేశంలో దేశభక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఉన్నారు.

నమో అంటే నమ్మితే మోసం..

రాజ్యాంగాన్ని మార్చాలనే మోదీ ప్రయత్నాలను ఆపాలంటే తెలంగాణ రాహుల్ గాంధీ వెంట నడవాలి. అసలు బీజేపీకి ఎందుకు ఓటేయాలి? ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని మోసం చేసినందుకా? రైతులను చంపినందుకా? దేశంలోని దక్షిణ, ఉత్తర ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టినందుకా? హైదరాబాద్‌లో వరదలు వస్తే ఈ సిగ్గులేని కిషన్‌రెడ్డి ఒక్క రూపాయి అయినా వరద సాయం తెచ్చారా? నమో అంటే నమ్మితే మోసం. 2024 నాటికి ప్రతిపేద కుటుంబానికి ఇల్లు కట్టిస్తామని మోదీ చెప్పారు. మరి తెలంగాణలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో బీజేపీ నేతలు లెక్కచెప్పి ఓట్లడగాలి..'' అని రేవంత్ డిమాండ్ చేశారు.

సెంటిమెంట్.. కొత్త ఉత్తేజం..

కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహం నింపిన తుక్కుగూడ జన జాతర సభ

- భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు.. ఆకట్టుకున్న రాహుల్ ప్రసంగం
- తెలుగులో కాంగ్రెస్ మేనిఫెస్టో.. 'మార్పు కోసం హస్తం' పేరుతో ఐదు గ్యారంటీల పత్రం విడుదల
- తెలంగాణకు ప్రత్యేకించిన 23 హామీల ప్రకటన వాయిదా..

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభ ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇక్కడ్నుంచే ప్రచారభేరి నిర్వహించి, అధికారంలోకి వచ్చిందని.. లోక్‌సభ ఎన్నికల్లోనూ కలసి వస్తుందన్న సెంటిమెంట్ కనిపించింది. ఈ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. సాయంత్రం 5 గంటల సమయానికి సభా ప్రాంగణం కిక్కిరిసింది. ముఖ్య అతిథి రాహుల్, ఇతర కీలక నేతల రాక ఆలస్యమైనా.. మంత్రులు, ఇతర నేతలు ప్రసంగిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. రాహుల్ సభా వేదిక వద్దకు చేరుకున్నాక.. సీనియర్ నేతలు వీహెచ్, జగ్గారెడ్డి, చిన్నారెడ్డి, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పలువురు మహిళా నేతలు ఆయన వద్దకు వెళ్లి మాట్లాడారు. అనంతరం రాహుల్ ర్యాంప్‌పై నడుస్తూ అభివాదం చేశారు. తర్వాత ప్రసంగించారు. ఈ సమయంలో కార్యకర్తల నినాదాలతో సభాస్థలి మార్మోగిపోయింది.



తుక్కుగూడ సభకు హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

రాహుల్ రాక ఆలస్యం..: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం సాయంత్రం 6:15 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు స్వాగతం పలికారు. రాహుల్ వారితో కలసి నేరుగా నోవాటెల్ హోటల్‌కు వెళ్లారు. కాసేపు వారితో భేటీ అయ్యారు. తర్వాత సాయంత్రం 7:15 గంటల సమయంలో తుక్కుగూడ సభావేదిక వద్దకు చేరుకున్నారు. సభ అనంతరం 8:30 గంటల సమయంలో శంషాబాద్‌కు వెళ్లి, ఢిల్లీకి తిరుగు ప్రయాణం అయ్యారు. సభ తర్వాత సీఎం రేవంత్, మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు నోవాటెల్ హోటల్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా సభ జరిగిన తీరు, లోక్‌సభ ఎన్నికల ప్రచార షెడ్యూల్‌పై చర్చించినట్టు సమాచారం.

న్యాయపత్రం విడుదల.. 'ప్రత్యేక హామీలు' వాయిదా

జన జాతర సభ వేదికగా రాహుల్ గాంధీ కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను తెలుగులో 'న్యాయ పత్రం' పేరిట విడుదల చేశారు. 'మార్పు కోసం హస్తం'పేరుతో ఐదు గ్యారంటీల పత్రాన్ని కూడా విడుదల చేశారు. అయితే.. ఈ సభలోనే తెలంగాణ కోసం 23 హామీలతో రూపొందించిన ప్రత్యేక హామీలను కూడా ప్రకటించాల్సి ఉన్నా.. చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఈ హామీలను త్వరలోనే తెలంగాణ ప్రజల ముందుంచుతామని టీపీసీసీ వర్గాలు తెలిపాయి.

తెల్లం వెంకట్రావు రాకపై చర్చ!

జన జాతర సభ వేదికపై భద్రాచలం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కనిపించడం చర్చకు దారితీసింది. ఆయన ఇంకా కాంగ్రెస్‌లో చేరకపోయినా.. సభా వేదికపై కూర్చోవడం గమనార్హం. ఆయనతోపాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఆసీనులయ్యారు. వెంకట్రావు, ప్రసాదరెడ్డిలను పలువురు కాంగ్రెస్ నేతలు కలసి అభినందిస్తూ కనిపించారు.

దేశానికి తెలంగాణ మోడల్ కావాలి

రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి బయటికి తీసుకొస్తున్నాం: భట్టి విక్రమార్క

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో బీఆర్‌ఎస్ సర్కారు ఆర్థిక, విద్యుత్ సంక్షోభాన్ని సృష్టించి.. రాష్ట్రాన్ని సుడిగుండంలా చేసి వెళ్లిపోయిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. జనజాతర సభలో ఆయన మాట్లాడారు. సంక్షోభ పరిస్థితిని క్రమంగా మార్చుకుంటూ వస్తున్నామని.. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలిచ్చే స్థాయికి తీసుకొచ్చామని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు రుణాలు ఇప్పిస్తామని చెప్పారు. తెలంగాణ దేశానికే మోడల్ కావాలని ఆకాంక్షించారు. కాగా.. ఈ సభలో మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తదితరులు ప్రసంగించారు.

డిప్యూటీ సీఎం వాహనాన్ని ఆపిన సీపీ..

డ్రైవర్‌పై చేయి చేసుకున్న పోలీసులు

మహేశ్వరం: తుక్కుగూడ సభకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాన్వాయ్‌లోని ఓ వాహనాన్ని పోలీసులు అనుమతించలేదు. డిప్యూటీ సీఎం కాన్వాయ్‌లోని వాహనమని.. సభలోకి వెళ్లేందుకు డయాస్ పాస్ ఉందని డ్రైవర్ చెప్తున్నా వినిపించుకోలేదని తెలిసింది. పైగా డ్రైవర్ శ్రీనివాస్‌పై రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి చేయి చేసుకున్నారని..అతడి జేబులోని ఐడీ కార్డును లాక్కుని, వాహనాన్ని నిలిపివేశారని సమాచారం. అరగంట తర్వాత తిరిగి ఆ డ్రైవర్‌ను పిలిపించి, చుట్టూ పోలీసులను నిలబెట్టి ఏసీపీతో కొట్టించారని ఆరోపణలు వచ్చాయి. ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్న వీడియోగ్రాఫర్, ఇతరుల సెల్‌ఫోన్లను పోలీసులు లాక్కుని, చేయిచేసుకున్నట్టు తెలిసింది.



డిప్యూటీ సీఎం కాన్వాయిలోని వాహనం, డ్రైవర్

గ్యారంటీలపై చర్చకు రాహుల్ సిద్ధమా?

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్

- ఇక్కడ హామీల అమలుకు దిక్కు లేదు గానీ.. దేశవ్యాప్తంగా కూడానా?
- రాహుల్ వచ్చి అబద్ధాలు మాట్లాడారు..
- ఇవన్నీ ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకునేందుకే
- చైనాను పొగుడుతున్న రాహుల్‌కు బుద్ధి లేదని విమర్శ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా అబద్ధాలు చెబుతున్నారని.. కాంగ్రెస్ హామీలు, డిక్లరేషన్లు, గ్యారంటీలకు దిక్కులేకుండా పోయిందని, వీటిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో బహిరంగ చర్చకు సిద్ధమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు రాహుల్ సిద్ధమేనా అని సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మేనిఫెస్టోను తుక్కు గూడలో విడుదల చేశామని, తెలంగాణలో అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామంటూ రాహుల్ గాంధీ పేర్కొనడాన్ని కిషన్‌రెడ్డి తప్పుబట్టారు. హామీల్ని నిలబెట్టుకున్నామంటున్న రాహుల్ గాంధీకి దమ్ము, ధైర్యముంటే హామీలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు .'తెలంగాణ ప్రజల తరఫున మేం వస్తాం. కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీ చర్చకు రావాలి' అని డిమాండ్ చేశారు. ఉట్టికెగరనోడు.. ఆకాశానికి ఎగురుతానన్నట్లు రాహుల్ తీరు ఉందని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో తెలియని పరిస్థితుల్లో రాహుల్ గాంధీ ఉన్నారని విమర్శించారు. తుక్కుగూడలో కాంగ్రెస్ సభ ముగిశాక శనివారం బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.



బీజేపీ సంస్థాపక దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేస్తున్న లక్ష్మణ్, కిషన్‌రెడ్డి తదితరులు

ఇక్కడ చేత కాలేదు కానీ దేశవ్యాప్తంగా చేస్తారా?

తెలంగాణలో హామీ ఇచ్చిన మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వడం చేత కాలేదు కానీ దేశవ్యాప్తంగా దానిని అమలుచేస్తామంటూ వచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి నిర్వహణ చేత కాక రాజీనామా చేసిన రాహుల్ గాంధీ చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

ఫిరాయింపులపై ఉన్న దృష్టి పాలనపై ఏదీ?

సీఎం రేవంత్‌రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న ధ్యాస పాలనపై కానీ, ఎన్నికల హామీల అమలుపై కానీ లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుని ఫిరాయింపుల చట్టానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు బీజేపీ 44వ సంస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం పార్టీ కార్యక్రమంలో పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో ఆట ఆడేది బీజేపీ మాత్రమేనని అన్నారు.

మీ ఇళ్లలో నోట్లు ముద్రించే యంత్రాలున్నాయా?

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఆ పార్టీ కార్యాలయాల్లో, రేవంత్ రెడ్డి ఇంట్లోనో, సోనియా గాంధీ ఇంట్లోనో నోట్లు ముద్రించే యంత్రాలు పెట్టుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. చైనా బ్రాండ్ వస్తువులు బాగుంటాయంటున్న రాహుల్‌గాంధీ అవి ఇక్కడకు వస్తాయని అంటున్నారా.. సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చైనాను పొగుడుతున్న ఆయనకు కొద్దిగా కూడా బుద్ధి లేదని మండిపడ్డారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు గాంధీ పరివార్ కి మోదీ పరివారానికి మధ్య జరిగే పోరాటమేనని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఈవీఎంల ద్వారానే గెలిచిన రేవంత్ రెడ్డి వాటిపైనే ఆరోపణలు చేయడానికి సిగ్గుండాలన్నారు.

కాంగ్రెస్ చెప్పేదొకటి.. చేసేది మరొకటి

- ఆయా రాం – గయా రాం సంస్కృతి మార్చుకోవడం మంచిదే
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సాక్షి, హైదరాబాద్: పార్టీ మారే నేతలు వెంటనే తమ పదవులు కోల్పోయేలా చట్టం తెస్తామని కాంగ్రెస్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి, చేసేది మరొకటి ఉంటుందని సామాజికమాధ్యమ వేదిక 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను ప్రస్తావిస్తూ.. రాహుల్ గాంధీపై కేటీఆర్ సెటైర్లు వేశారు. 'దేశంలో ఇతర పార్టీల నుంచి నాయకులను చేర్చుకోవడం ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ. అయితే తను ప్రారంభించిన 'ఆయా రాం– గయా రాం సంస్కృతి'పై ఇప్పటికైనా కాంగ్రెస్ విధానం మార్చుకోవడం మంచిదే. కానీ ఇచ్చిన హామీలకు పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ విధానాలు ఉంటాయి. ఇతర పార్టీల నుంచి నేతలను తమ పార్టీలో చేర్చుకోబోమని ఒకవైపు చెప్తూనే, తెలంగాణలో మాత్రం బీఆర్‌ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలకు ఎంపీ టికెట్లు ఇచ్చింది. మరో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే రాజీనామా చేయకున్నా పార్టీలో చేర్చుకుంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీకి నిబద్ధత ఉంటే ఈ అంశంపై మాట్లాడాలి'అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించడం ద్వారా తాము అబద్ధాలు చెప్పమని రాహుల్ దేశం ఎదుట నిరూపించుకోవాలని కేటీఆర్ హితవు పలికారు.

'సాక్షి' ఆధ్వర్యంలో
ఈఏపీసెట్, నీట్ మాక్‌టెస్టులు

- ఈ నెల 27న నీట్.. 28న ఈఏపీసెట్

సాక్షి, ఎడ్యుకేషన్: ఎక్కువ మంది విద్యార్థుల లక్ష్యం ఇంజనీరింగ్ లేదా మెడిసిన్. అధికశాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్‌ను అందించే ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల్లో చేర్పించాలని కోరుకుంటున్నారు. అందుకు ఖర్చులకు వెనుకాడకుండా పిల్లలను కోచింగ్‌లో చేర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్.. అలాగే తెలంగాణలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో అడ్మిషన్ కల్పించే ఈఏపీసెట్‌కు లక్షల మంది విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు చేయూతనిచ్చేలా నిపుణుల ఆధ్వర్యంలో ఈఏపీసెట్, నీట్ పరీక్షలకు సాక్షి మీడియా మాక్‌టెస్టులు నిర్వహించనుంది. టెక్నాలజీ పార్ట్‌నర్ మై ర్యాంక్ వ్యవహరించనుంది. పరీక్షకు కొద్ది రోజుల ముందు వాస్తవ పరీక్షలాంటి వాతావరణంలో జరిగే సాక్షి మాక్ టెస్టులు రాయడం ద్వారా విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్థాయిని అంచనా వేసుకుని, మరింత మెరుగుపరచుకోవచ్చు. ఆసక్తిగల అభ్యర్థులు https:// www.arenaone.in/mock ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.250. రిజిస్ట్రేషన్‌కు ఏప్రిల్ 22 చివరి తేదీ. రిజిస్టర్ చేసుకున్న ఈమెయిల్‌కు పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్ నెంబర్ వస్తుంది. ఏప్రిల్ 27న నీట్, ఏప్రిల్ 28న ఈఏపీసెట్ అగ్రికల్చర్, ఇంజనీరింగ్ పరీక్షలుంటాయి. ఈ ఆన్‌లైన్ టెస్ట్ ఉదయం 6 నుంచి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఈ సమయంలో ఎప్పుడైనా రాసుకోవచ్చు. పరీక్షా సమయం 3 గంటలు. ఈ పరీక్షలను మీ హాల్ టికెట్ నెంబర్ (యూజర్ నేమ్), ఫోన్ నెంబర్ (పాస్‌వర్డ్)తో ఆ సమయంలో ఎప్పుడైనా లాగిన్ అయి రాసుకోవచ్చు. అలాగే పరీక్ష ముగిసిన వెంటనే మీ స్కోర్‌ను కూడా మీరు చూసుకోవచ్చు. మాక్ పరీక్షలను https://sakshimocktest.myrank.co.in వెబ్‌సైట్‌లో నిర్వహిస్తారు. టెస్ట్‌కి సంబంధించిన 'కీ'ని ఏప్రిల్ 30న ఇదే వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నంబర్లు: 95055 14424, 96660 13544, 96665 72244.

అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

గవర్నర్ సీపీ రాధాకృష్ణన్



సాక్షి, హైదరాబాద్: భిన్నత్వంలో ఏకత్వం అనే విధానం ద్వారా దేశం అద్భుతమైన పురోగతి సాధిస్తూ ప్రపంచంలోనే అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. రాజ్‌భవన్‌లో శనివారం జరిగిన నాలుగో దశ 'యువ సంగం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాట్నా ఎన్‌ఐటీతో కలిసి హైదరాబాద్ యూనివర్సిటీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత ఆవశ్యకతను విద్యార్థులకు నొక్కి చెప్పారు. విద్య ఆధారిత పురోగతి పాత్రను వివరించారు. జీవితంలో ఎదురయ్యే అనేక సవాళ్లను విద్య ద్వారానే అధిగమించడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. ఉత్పత్తి, పంపిణీ మధ్య బంధాన్ని వివరిస్తూ, మొదటిది రెండోదానికి ఆధారమన్నారు. స్వయం సమృద్ధి ద్వారా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలు, దేశాభివృద్ధికి సంబంధించిన వినూత్న ఆలోచనలను గవర్నర్‌తో పంచుకున్నారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం ఎన్‌ఐటీ పాట్నా, హైదరాబాద్ విశ్వవిద్యాలయం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్‌ఈఏపీ సెట్‌కు 3.41 లక్షల దరఖాస్తులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించే టీఎస్‌ఈఏపీ ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించే గడువు శనివారంతో ముగిసింది. ఇప్పటివరకు 3,41,548 దరఖాస్తులు అందినట్టు సెట్ కన్వీనర్ డీన్ కుమార్ తెలిపారు. ఇందులో తెలంగాణ నుంచి 2,83,570 దరఖాస్తులొస్తే, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థుల నుంచి 57,978 దరఖాస్తులొచ్చాయి. ఇంజనీరింగ్ విభాగానికి 2,46,056 దరఖాస్తులు, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 95,185 దరఖాస్తులొచ్చాయి. ఇంటర్‌లో ఎంపీసీ సబ్జెక్టులతో చదివేవారు ఇంజనీరింగ్ విభాగానికి, బైపీసీతో చదివేవారు ఫార్మసీ, అగ్రికల్చర్‌కు దరఖాస్తు చేసుకుంటారు. రూ. 5 వేల పెనాల్టీతో దరఖాస్తులు పంపుకునేందుకు మే 1 వరకూ గడువు ఉంటుంది. అభ్యర్థులు ఈ నెల 29 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈఏపీ సెట్ మే 7 నుంచి 11వ తేదీ వరకూ నిర్వహిస్తారు.

సెట్ ప్రధాన తేదీలు...	
రూ.250 ఫైన్‌తో దరఖాస్తులకు గడువు	09-04-2024
రూ.500 ఫైన్‌తో దరఖాస్తుకు గడువు	14-04-2024
రూ.2,500 ఫైన్‌తో దరఖాస్తుకు గడువు	19-04-2024
రూ.5 వేల ఫైన్‌తో దరఖాస్తుకు గడువు	01-05-2024
హాల్ టికెట్ల డౌన్‌లోడ్ మొదలు	29-04-2024
సెట్ జరిగే సమయం (మొదటి సెషన్)	ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12
రెండో సెషన్	సాయంత్రం 3 నుంచి 6 వరకు
అగ్రికల్చర్, ఫార్మసీ సెట్ తేదీలు	07, 08-05-2024
ఇంజనీరింగ్ సెట్ తేదీలు	9, 11-05-2024

వెల్లువెత్తిన ధాన్యం

శనివారం ఒక్కరోజే 58,886 బస్తాల వడ్ల రాక



ధాన్యంతో నిండిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డు

భానుపురి (సూర్యాపేట): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు ధాన్యం వెల్లువెత్తింది. శనివారం ఒక్కరోజే దాదాపు 58,886 బస్తాల ధాన్యం (38,277 క్వింటాళ్లు) అమ్మకానికి వచ్చింది. ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్‌కు ధాన్యం రావడం ఈ యాసంగి సీజన్‌లో ఇదే తొలిసారి. దీనికి తోడు గురువారం కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు 15వేల బస్తాల వరకు మార్కెట్ యార్డులోనే ఉండడంతో ఎటుచూసినా ధాన్యం బస్తాలే కనిపిస్తున్నాయి.

ఏఎంఓ ఎలక్ట్రిక్ బైక్స్‌కు ప్రమోటర్‌గా అజయ్ దేవ్‌గన్



సాక్షి, హైదరాబాద్: ఏఎంఓ ఎలక్ట్రిక్ బైక్స్‌కు ప్రచారకర్తగా బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గన్ వ్యవహరించనున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం మైదాన్ రిలీజ్ సందర్భంగా ఏఎంఓ సంస్థ కొత్తగా విడుదల చేయనున్న ఏఎంఓ జాంటీ -ఐప్రో ఎలక్ట్రిక్ బైక్‌లకు ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు ఆ ఏఎంఓ సంస్థతో అజయ్ దేవ్‌గన్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఏఎంఓ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ సీఈఓ సుశాంత్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అజయ్ దేవ్‌గన్‌తో తమ సంస్థ ప్రచారకర్తగా వ్యవహరించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆయన నటించిన మైదాన్ సినిమా, తమ సంస్థకు చెందిన ఎలక్ట్రిక్ బైక్స్ జాంటీ -ఐప్రో ఒకే రోజు విడుదల కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఉగాదికి అన్‌లిమిటెడ్ సరికొత్త కలెక్షన్

సాక్షి, హైదరాబాద్: రానున్న ఉగాది వేడుకల సందర్భంగా అన్‌లిమిటెడ్ సంస్థ సరికొత్త కలెక్షన్‌ను విడుదల చేసింది. మహిళలు, పురుషులు, పిల్లల కోసం అధునాతన డిజైన్ల అద్భుతమైన దుస్తులను రూపొందించింది. మహిళల ఎత్నిక్, సాధారణ దుస్తుల ఎంపికలో అద్భుతమైన భారీ డిజైన్‌లు ఉంటాయి, ఇవి ఏ పండుగ సందర్భానికైనా చక్కగా ఉంటాయి. పురుషులు, పిల్లలు ధరించే ప్రత్యేక శ్రేణి వస్త్రాలు విభిన్న రంగుల్లో ఉల్లాసభరితమైన డిజైన్లను కలిగి ఉన్నాయి. అన్‌లిమిటెడ్ బ్రాండ్ ప్రత్యేకంగా పురుషుల కోసం భారీ పరిమాణంలో ఉన్న టీ షర్టులు, కార్గోలు, రిసార్ట్ కాలర్ షర్టులు, మహిళల కోసం కుర్తాలు, సల్వార్ సూట్లు, అధునాతన టాప్‌లను రూపొందించింది.

త్వరలో 25 మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి

కేసీఆర్ పొగరు వల్లే 104 నుంచి 39కి ఆ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య తగ్గింది

- ఆయన ఎవరినో తొక్కడం కాదు.. ఎన్నికల్లో జనమే కేసీఆర్‌ను బొంద పెడతారు
- షెడ్యూల్ ప్రకారమే నీళ్లు ఇస్తున్నాం.. విద్యుత్, తాగునీటి సమస్య రానివ్వం
- విలేకరుల సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. చిత్రంలో పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు

సాక్షి, హైదరాబాద్: కేసీఆర్ పొగరు కారణంగానే గత ఎన్నికలకు ముందు 104 మందితో ఉన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఇటీవలి ఎన్నికల తర్వాత 39కి తగ్గిందని సాగునీరు, పౌరసరఫరాల మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. ఇప్పుడు అందులోనూ 25 మంది త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని జోస్యం చెప్పారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలసి ఉత్తమ్ మాట్లాడారు. కరీంనగర్ పర్యటనలో కేసీఆర్ అన్నీ అబద్ధాలు మాట్లాడారని, కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ఎవరినో తొక్కడం కాదని, లోక్‌సభ ఎన్నికల్లో జనమే కేసీఆర్‌ను బొంద పెడతారని వ్యాఖ్యానించారు. సాగునీటి రంగంపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఇంట్లో పడుకున్న కేసీఆర్ ఇప్పుడు నైరాశ్యంలో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తమను బ్రోకర్, జోకర్ అంటున్న కేసీఆర్ లాగా తాము పాస్‌పోర్టులు అమ్ముకొని బ్రోకర్లుగా పనిచేయలేదని దుయ్యబట్టారు. కేసీఆర్ లాంటి పొగరుబోతు వ్యక్తిని తానెప్పుడూ చూడలేదని, ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వేరే దేశాల్లో అయితే ఉరి తీస్తారన్నారు.

కరువు తెచ్చింది కేసీఆరే..

కేసీఆర్ సాగునీటి రంగాన్ని పదేళ్లపాటు సర్వనాశనం చేశారని, ఆయన కమీషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు పుట్టుకొచ్చిందని ఉత్తమ్ ఆరోపించారు. కరువును తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదని, కేసీఆరేనని, ఆయన మాటలు ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తాగు, సాగునీటి అవసరాల కోసం కేసీఆర్ మొహం చూసి తాము నీళ్లు విడుదల చేయట్లేదని, షెడ్యూల్ ప్రకారమే విడుదల చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్, తాగునీటి సమస్య రాకుండా చూసుకుంటామని ఉత్తమ్ భరోసా ఇచ్చారు.

కేసీఆర్‌ను పాతిపెట్టాలి: జూపల్లి

కేసీఆర్ చవట, దద్దమ్మ కాబట్టే ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన రూ. 8 లక్షల కోట్ల భారం మోపారని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. ప్రాంతీయుడు అన్యాయం చేస్తే ప్రాంతంలోనే పాతిపెట్టాలన్న కాళోజీ అన్నట్టు కేసీఆర్‌ను పాతిపెట్టాలని వ్యాఖ్యానించారు. ఆయన అధికారంలో ఉన్న పదేళ్లలో ఏనాడైనా పంట నష్టం పరిహారం రైతులకు ఇచ్చారా అని ప్రశ్నించారు. నాలుగు మాసాల తమ పాలన చూసే కేసీఆర్ ఉలిక్కిపడుతున్నారని, ఆయన తలకిందులుగా తపస్సు చేసినా ఒక్క లోక్‌సభ స్థానం కూడా రాదని అన్నారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండమని తాము ధైర్యంగా చెబుతున్నామని, లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతే పార్టీని రద్దు చేసుకుంటానని చెప్పే ధైర్యం కేసీఆర్‌కు ఉందా అని సవాల్ విసిరారు.

తల ఎక్కడ పెట్టుకుంటావ్... కేసీఆర్: పొన్నం

మిషన్ కాకతీయ పేరుతో రూ. 40 వేల కోట్లు పెట్టి కేసీఆర్ చెరువుల్లో పూడికలు తీయిస్తే భూగర్భంలో ఉన్న నీళ్లు ఏమయ్యాయని రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు. ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయానన్న అసహనంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ఉపయోగించిన భాషతోనే తాము కౌంటర్ ఇస్తే ఆయన తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. తాము రేపటి నుంచి ఫీల్డ్‌లోనే ఉంటామని, ఎవరు ఎవరిని తొక్కుతారో చూద్దామని సవాల్ చేశారు.

అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీకి న్యాక్ ఏ గ్రేడ్

- తొలుత 2.96 పాయింట్లతో బీ ప్లస్‌ప్లస్ గ్రేడ్ ఇచ్చిన న్యాక్
- మళ్లీ అస్సెస్‌మెంట్ కావాలని కోరిన విశ్వవిద్యాలయం అధికారులు
- రెండోసారి అస్సెస్‌మెంట్‌లో 3.12 పాయింట్లతో వర్సిటీకి ఏ గ్రేడ్

సాక్షి, హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీకి న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు లభించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏ.వి.ఎన్.రెడ్డి శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. గత జూలైలో న్యాక్ బృందం విశ్వవిద్యాలయంలో పర్యటించి అన్ని విభాగాలను పర్యవేక్షించి 2.96 పాయింట్లతో బి ప్లస్ ప్లస్ గ్రేడ్ ఇవ్వగా తమకు రావాల్సిన స్థాయిలో పాయింట్లు రాలేదని మళ్లీ అస్సెస్‌మెంట్ కావాలని న్యాక్‌కు దరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో న్యాక్ కమిటీ ఆరుగురు సభ్యుల బృందంతో మార్చి 21–23 వరకు మళ్లీ అస్సెస్‌మెంట్ చేసినట్లు వెల్లడించారు. ఈ ఆరుగురు సభ్యుల బృందం ఇచ్చిన నివేదికతో న్యాక్ పాలక వర్గం శనివారం బెంగళూరులో సమావేశమై బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్‌కు 4 పాయింట్ల ఫార్ములాలో 3.12 స్కోర్‌తో ఏ గ్రేడ్ కేటాయించినట్లు రిజిస్ట్రార్ వివరించారు. విశ్వవిద్యాలయం ఏ గ్రేడ్ పొందడానికి కష్టపడ్డ ఉద్యోగులకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.సీతారామారావు అభినందనలు తెలిపారు.

డిగ్రీ వన్‌టైం చాన్స్ పరీక్షల ఫీజు వివరాల వెల్లడి

ఒక్క సబ్జెక్టుకు రూ.10 వేల నుంచి రూ.2 వేలకు తగ్గింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో డిగ్రీ చదివి ఫెయిలైన పూర్వ విద్యార్థులు తిరిగి పరీక్షలు రాసుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. బీఏ, బీకాం, బీఎస్సీ ఇతర డిగ్రీ కోర్సుల్లో 2000 నుంచి 2019 వరకు తప్పిన విద్యార్థులు ఈ నెల 15 వరకు, రూ.500 అపరాధ రుసుముతో ఈనెల 20 నుంచి 22 వరకు ఫీజు చెల్లించవచ్చు. గతంలో ఒక్క సబ్జెక్టుకు రూ.10 వేలు ఉన్న పరీక్ష ఫీజును రూ.2,000కు తగ్గించినట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు www. osmania.ac.in వెబ్‌సైట్‌ను చూడవచ్చని సూచించారు.

మూతపడే దశలో సంక్షేమ హాస్టళ్లు: ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్ (హైదరాబాద్): తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల బిల్లులు గత పది నెలలుగా చెల్లించని కారణంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లు మూతపడే దశకు చేరుకున్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న ఎనిమిది లక్షల మంది విద్యార్థులు ఆకలి కేకలతో అలమటిస్తున్నారని ఆయన తెలిపారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం హాస్టల్ భవనాల అద్దె బిల్లులు కూడా చెల్లించడం లేదని చెప్పారు. వీటికి సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శనివారం ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. మార్చి నెల 31తో ముగిసిన ఆర్థిక ఏడాదికి హాస్టళ్లకు కేటాయించిన బడ్జెట్ ల్యాప్స్ అవుతుందని గత పది నెలల హాస్టల్ మెస్ బిల్లులు, మూడేళ్ల ఫీజుల బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అందులో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని హాస్టల్స్ బకాయిలు చెల్లించాలని కోరారు.



నన్ను కరుణింపుము దేవా నన్ను కరుణింపుము.
నేను నీ శరణుజొచ్చి యున్నాను. ఈ ఆపదలు తొలగిపోవు వరకు
నీ రెక్కల నీడను శరణుజొచ్చి యున్నాను.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు
ఫాల్గుణ మాసం, **తిథి:** బ.చతుర్దశి రా.2.47 వరకు, తదుపరి అమావాస్య,
నక్షత్రం: పూర్వాభాద్ర ఉ.11.51 వరకు తదుపరి ఉత్తరాభాద్ర, **వర్జ్యం:** రా.8.48 నుండి 10.16 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.35 నుండి 5.23 వరకు, **అమృతఘడియలు:** తె.5.10 నుండి 7.11 వరకు (తెల్లవారితే సోమవారం).

సూర్యోదయం : 5.54
సూర్యాస్తమయం : 6.10
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

కుమారస్వామి (మాజీ సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

మాండ్య, హసన్, కోలార్... ఈ మూడు సీట్లిచ్చి... "సరిపోతాయి కదా కుమార్ స్వామీజీ?!" అని మోదీజీ అన్నప్పుడు... కనీసం ఇంకో రెండు సీట్ల కోసమైనా పట్టుబట్టి ఉండాల్సిందని నేనేమీ అనుకోలేదు. కనీసం ఇంకో రెండు సీట్లయినా మోదీజీ ఇచ్చి ఉంటే... మొత్తం 28 సీట్లలో బీజేపీకి 23 సీట్లు, జేడీఎస్‌కి 5 సీట్లు అన్నట్లుగా లెక్కకు బావుండేదని మాత్రం మనసులో అనుకున్నాను.

మనసులోనే మళ్లీ మరొకటి అనిపించింది. జేడీఎస్ ఎన్డీయేలో ఒక మిత్రభాగం అయినప్పుడు సీట్లకు లెక్కేమిటి, లెక్కకు బాగుండేదేమిటి?! 25+3 అయినా, 23+5 అయినా, 27 +1 అయినా, అసలు 28+0 అయినా లెక్క ఒకటే కదా అని!

ఫ్లస్‌గా ఉన్నామన్నదే లెక్క కానీ, ఫ్లస్‌కు అటిన్ని ఇటిన్ని అని లెక్కేసుకుంటూ పోతే మొత్తానికే మైనస్ అయిపోతాం. ఆ లెక్క నాకు తెలుసు కనుకే... "సరిపోతాయి కదా కుమార్ స్వామీజీ?!" అని మోదీజీ అనగానే నేనేమీ ఎక్కువ తక్కువ మాట్లాడలేదు. చిరునవ్వు నవ్వాను.



నాన్నగారు ప్రధానిగా ఉన్న కాలంలో నాతో అంటుండేవారు – ఎక్కువ తక్కువ మాట్లాడవలసి వచ్చినప్పుడు చిరునవ్వుతో సరిపుచ్చాలని, లేదంటే చిన్న కునుకైనా తీయాలని! అంతే తప్ప, కినుక వహించినట్లు బయటికి కనిపించకూడదని!

"సంతోషమేనా?!" అన్నారు మోదీజీ, మాండ్యకు నేను నామినేషన్ వేసి బయటికి వచ్చీరాగానే నాకు ఫోన్ చేసి!!

ఆశ్చర్యచకితుణ్ణి అయ్యాను. మోదీజీ ప్రతి చిన్న విషయాన్నీ ఎలా పట్టించుకోగలుగుతున్నారు!

"కుమార్ స్వామీజీ... ఏంటి మాట్లాడరు?! సంతోషమేనా?" అని మళ్లీ అడిగారు మోదీజీ.

"ఆ... ఆ... సంతోషమే మోదీజీ! సంతోషంలో వెంటనే మాట్లాడలేకపోయా నంతే. ఈసారి కూడా ప్రధాని మీరే..." అన్నాను నేనూ నవ్వుతూ.

"హో హ్హ హో..." అంటూ ప్రసంగ ధ్వనితో పెద్ద పెట్టున నవ్వి... "అంటే మాండ్యలో మీరు ఎంపీగా గెలిచి, నన్ను మళ్లీ ప్రధానిని చేయబోతున్నారన్న మాట..." అన్నారు మోదీజీ.

"నేనొక్కడినే కాదు మోదీజీ... నాతో పాటుగా జేడీఎస్‌లోని మిగతా ఇద్దరు ఎంపీ అభ్యర్థులు, దేశంలోని తక్కిన 397 మంది... మొత్తం 400 మంది ఎన్డీయే అభ్యర్థులు మీరు ఆశించినట్లుగా మిమ్మల్ని మళ్లీ ప్రధానిగా గెలిపించబోతున్నారు..." అన్నాను.

మరొకసారి మనస్ఫూర్తిగా నవ్వారు మోదీజీ. ఆ నవ్వులోనే నా మాటల్ని కలిపేస్తూ... "మోదీజీ... నాదొక విన్నపం" అన్నాను.

"ఆ విన్నపం ఏమిటో నాకు తెలుసు కుమార్ స్వామీజీ... ట్రాక్టర్ తప్ప కారు లేని ఎంపీ మూడో టర్మ్ మోదీ గవర్నమెంటులో కేంద్ర వ్యవసాయ మంత్రి అంటే దేశానికీ ప్రతిష్ఠే కదా..." అన్నారు మోదీజీ.

"ధన్యవాదాలు మోదీజీ" అన్నాను.

"మీ అఫిడవిట్‌లో మీరు వ్యవసాయవేత్త అని రాసుకున్నారు. ఆ తర్వాతే రాజకీయవేత్త అని రాశారు. అది కూడా నాకు నచ్చింది..." అన్నారు మోదీజీ!

మళ్లొకసారి ఆశ్చర్యచకితుణ్ణయ్యాను. మోదీజీ ఇంత సూక్ష్మంగా చూస్తారా!!

"మా తాత గారు దొడ్డె గౌడ వరి పండించే వారు మోదీజీ. ఆయన అడుగు జాడల్లో, మీ అనుగ్రహంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా రైతుల కలల్ని పండిద్దామని అనుకుంటున్నాను..." అన్నాను.

మోదీజీ నవ్వారు. "అందరం గెలవాలి..." అన్నారు. ఆ వెంటనే ఫోన్ పెట్టేశారు.

సాయంత్రం గోధూళి వేళ... నేను ఇంటికి చేరుకునే సమయానికి... "డియర్ హెచ్.డి. కుమారస్వామి... మీతో కాస్త మాట్లాడవచ్చా?" అని మెసేజ్! ఆ మెసేజ్ ఇచ్చింది శ్రీ అర్జున్ ముండా! కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి!!

మోదీజీ సూక్ష్మంగా చూడటం మాత్రమే కాదు, సూక్ష్మంగా ఆలోచించి కూడా ఉండాలి. సూక్ష్మంగా ఆలోచిస్తేనే మోదీజీకైనా, మరొకరికైనా సెకండ్ థాట్స్ వస్తాయి.

ఒక అత్యాశ... ఒక అసూయ... ఒక మాయావి!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



పురందేశ్వరి

భారతీయ జనతా పార్టీ ఏపీ శాఖకు అధ్యక్షురాలు. ఎన్టీ రామారావు కూతురు అనే అర్హత ఆమెకు రాజకీయ ఆశ్రయాన్ని కల్పించింది. తాజా హోదాకు కూడా కారణమైంది. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు, రామోజీల తర్వాత ఈమె పాత్రే ముఖ్యమైనదని లక్ష్మీపార్వతి ఇప్పటికీ చెబుతూనే ఉన్నారు. తండ్రి షాజహాన్‌కూ, పెద్దన్న దారాషికోకూ వెన్నుపోటు పొడిచిన ఔరంగజేబుతో చంద్రబాబును ఎన్టీఆర్ పోల్చారు. చంద్రబాబు ఔరంగజేబయితే లక్ష్మీపార్వతి లెక్క ప్రకారం పురందేశ్వరిది రోషనారా పాత్ర అవుతుంది. అంతఃపుర కలహాల్లో చిన్నక్క రోషనారా చేసిన సాయానికి గుర్తుగా తాను రాజైన పిదప ఔరంగజేబు ఆమెను అందలాలెక్కించి కృతజ్ఞతను ప్రకటించుకున్నాడు. ఎన్టీఆర్ కుటుంబం 'చిన్నమ్మ'గా పిలుచుకునే పురందేశ్వరి పట్ల చంద్రబాబు అటువంటి కృతజ్ఞత ప్రకటించుకోలేదని ఆమె క్యాంపు కినుకతో ఉండేది. చంద్రబాబు మోసంపై పురందేశ్వరి భర్త ఓ పుస్తకం కూడా రాశాడు.

షర్మిల

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సోదరి. మూడేళ్ల కింద తండ్రి పేరుతో తెలంగాణలో ఒక పార్టీ పెట్టారు. పార్టీ ఎందుకు పెట్టారన్నది ఎవరికీ అర్థం కాలేదు. ఏపీలో అన్న ముఖ్యమంత్రి అయ్యారు కనుక తెలంగాణలో తానెందుకు కాకూడదన్న ఆరాటం తప్ప మరో హేతుబద్ధమైన కారణం కనిపించలేదు. కనుకనే ఆ ప్రాంతంలో వైఎస్ అభిమానులు లక్షల సంఖ్యలో ఉన్నా పార్టీలో చేరడానికి ఎవరూ ముందుకు రాలేదు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పెట్టడంలోని ఔచిత్యాన్ని వారు ప్రశ్నించారు. అటువంటి వారికి షర్మిల ఘాటుగానే సమాధానం చెప్పారు. తెలంగాణ తాను మెట్టినిల్లనీ, తనకిక్కడ సర్వహక్కులున్నాయనీ ఢంకా భజాయించారు. అయితే తాను మెట్టినవారి ఇంటి పేరు మొరుసుపల్లిని మాత్రం ఆమె స్వీకరించలేదు. స్వీకరించాలనే రూల్ కూడా ఏమీ లేదు. తాను ఏ ఇంటి పేరు స్వీకరించాలో నిర్ణయించుకునే అధికారం ప్రతి మహిళకూ ఉంటుంది. కాకపోతే మెట్టినింటి ఆధారాలతో పొలిటికల్ క్లెయిమ్ పెట్టినప్పుడు ఇటువంటి ప్రశ్నలు సహజంగానే తలెత్తుతాయి. తలెత్తాయి.

చంద్రబాబు నాయుడు

వయోభారం మీద పడింది. ఈసారి గెలిస్తేనే పార్టీ బతుకుతుంది. కొడుకు రాజకీయ భవిష్యత్తు నిలబడుతుంది. కానీ క్షేత్రనాడి బలహీనంగా కొట్టుకుంటున్నది. ఆయన దగ్గర ఎన్నికల ఎజెండా లేదు. ఎజెండాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్ణయించేశారు. 'నా పరిపాలన వల్ల మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటేయండి. మీ ఊరికి మంచి జరిగిందనుకుంటేనే నాకు స్టార్ క్యాంపెయినర్లుగా నిలబడండ'ని జగన్‌మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. చరిత్రలో ఇంత సూటిగా, ఇంత నిక్కచ్చిగా చెప్పగలిగిన నేత వైఎస్ జగన్ మాత్రమే. ఐదేళ్ల పారదర్శక పాలన ఇచ్చిన ఆత్మవిశ్వాసం అది. ఈ ఛాలెంజ్‌ను చంద్రబాబు స్వీకరించలేకపోతున్నారు. తాను పాలించిన ఐదేళ్లలో మంచి జరిగితేనే ఓటేయండనే ధైర్యం చంద్రబాబుకు లేదు. ఛాలెంజ్ స్వీకరించకపోతే తాను చేసిన మంచి ఇసుమంతైనా లేదని అంగీకరించినట్టే! అందుకే ఆయన మల్లగుల్లాలు పడుతున్నారు. ఎజెండాల మీద చర్చలు జరగవద్దు. పొత్తులతో నెట్టుకుని రావాలి. దుష్ప్రచారంతో పబ్బం గడుపుకోవాలి. యెల్లో ముఠా ముందున్న ఆప్షన్లు ఇవే!

పురందేశ్వరి

తండ్రి అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని నంజుకోవడం కుదరలేదు. లక్ష్మీపార్వతిని అడ్డు తొలగిస్తే కుదురుతుందని చంద్రబాబు, రామోజీ నమ్మబలికారు. ఎన్టీ రామారావును గద్దె దింపకుండా లక్ష్మీపార్వతి అడ్డును తొలగించలేమని తీర్మానించారు. సోదర సోదరీమణులందరిలోకీ తెలివైనదిగా పేరున్న పురందేశ్వరికి కూడా ఈ తీర్మానంలో నిజాయితీ కనిపించింది. ఆపరేషన్ వైస్రాయ్‌కు తోబుట్టువులను సిద్ధం చేసింది ఆమేననే ప్రచారం ఉన్నది. వ్రతం చెడింది కానీ ఫలం దక్కలేదు. ఈసారి తాను మారిన మనిషినని బంధువర్గ సర్వసభ్య సమావేశంలో చంద్రబాబు ప్రకటించారట! పులి ముసలిదైపోయింది. శాకాహారిగా మారిపోయింది. బంగారు కడియాన్ని కూడా నమల్లేకపోతున్నది. మనం కలిసుంటే పిల్లలు సంయుక్తంగా నములుకుంటారని ప్రతిపాదించారట! తాము మిస్సయిన బస్సు తమ వారసుడికి దొరికితే దగ్గుబాటి కుటుంబానికి ఇంకేమి కావాలి? చంద్రబాబు ఎటువంటి హామీ ఇచ్చారో తెలియదు కానీ డీల్ కుదిరింది. పురందేశ్వరికి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కడానికి చంద్రబాబు – రామోజీలు కలిసి ఆరెస్సెస్‌లో కదపాల్సిన పావులన్నీ కదిపి చివరికి కృతకృత్యులయ్యారని సమాచారం. ఎన్నికలు పూర్తయ్యేలోగా ఆమె నిర్వహించవలసిన పాత్రకు సంబంధించిన స్క్రిప్టు పుస్తకాన్ని ఆమె చేతిలో పెట్టారు.

చంద్రబాబుకు వయోభారం మీద పడింది. ఈసారి గెలిస్తేనే పార్టీ బతుకుతుంది. కొడుకు రాజకీయ భవిష్యత్తు నిలబడుతుంది. కానీ క్షేత్రనాడి బలహీనంగా కొట్టుకుంటున్నది. ఆయన దగ్గర ఎన్నికల ఎజెండా లేదు. ఎజెండాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్ణయించేశారు. 'నా పరిపాలన వల్ల మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటేయండి. మీ ఊరికి మంచి జరిగిందనుకుంటేనే నాకు స్టార్ క్యాంపెయినర్లుగా నిలబడండ'ని జగన్ పిలుపునిచ్చారు. చరిత్రలో ఇంత సూటిగా, ఇంత నిక్కచ్చిగా చెప్పగలిగిన నేత వైఎస్ జగన్ మాత్రమే. ఐదేళ్ల పారదర్శక పాలన ఇచ్చిన ఆత్మవిశ్వాసం అది. ఈ ఛాలెంజ్‌ను చంద్రబాబు స్వీకరించలేకపోతున్నారు. తాను పాలించిన ఐదేళ్లలో మంచి జరిగితేనే ఓటేయండనే ధైర్యం చంద్రబాబుకు లేదు. ఛాలెంజ్ స్వీకరించకపోతే తాను చేసిన మంచి ఇసుమంతైనా లేదని అంగీకరించినట్టే! అందుకే ఆయన మల్లగుల్లాలు పడుతున్నారు. ఎజెండాల మీద చర్చలు జరగవద్దు. పొత్తులతో నెట్టుకుని రావాలి. దుష్ప్రచారంతో పబ్బం గడుపుకోవాలి. యెల్లో ముఠా ముందున్న ఆప్షన్లు ఇవే!

షర్మిల

తాను పాదయాత్ర చేస్తే ఓట్లు జలజలా రాలతాయనే మూఢ నమ్మకం ఏదో షర్మిలకు ఉండేదట! ఆ నమ్మకాన్ని యెల్లో మీడియా పెద్దలు మరింత ఎగదోశారు. తెలంగాణలో ఆ నమ్మకం వమ్మయింది. వైఎస్సార్, వైఎస్ జగన్‌లలో ఉన్న 'మాట తప్పని – మడమ తిప్పని' లక్షణం షర్మిలలో ఏ కోశానా కనిపించలేదు. తెలంగాణలోనే ఆమె పలుమార్లు నాలుక మడతేశారు. దీంతో ఉన్న కొద్దిపాటి అనుచరుల్లోనూ భ్రమలు పటాపంచలైపోయాయి. 'చావైనా బతుకైనా తెలంగాణ'తోనే అంటూ ఆమె చేసిన ప్రకటన హాస్యాస్పదంగా మిగిలిపోయింది. 'ఏ పార్టీతో పొత్తు పెట్టుకోను, 119 సీట్లలో ఒంటరిగా పోటీ చేస్తాన'ని పలుమార్లు చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చకుండా చూడటం తమ పనికాదని చెప్పారు. అదే నోటితో వ్యతిరేక ఓటును చీల్చడం ఇష్టం లేదు. అందుకే కాంగ్రెస్‌తో పొత్తుకోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఏడాది తిరక్కుండానే కాంగ్రెస్ పిలుపు కోసం తహతహలాడారు. రేవంత్‌రెడ్డిని తిట్టని తిట్టు లేదు. ఆయన సీఎం కావడమే తరువాయి, ఆమె స్వరంలో చిత్రమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఆమె నిలకడలేనితనంపై అప్పటికే అవగాహన ఉన్నందువల్ల ఆమె స్వర విన్యాసాలను ఎవరూ పట్టించుకోలేదు. ఈ దశలో యెల్లో పెద్దలు మళ్లీ రంగంలోకి దిగారు. చంద్రబాబుకు రెండు అవసరాలున్నాయి కదా! బీజేపీతో పొత్తు – పొత్తు ద్వారా కలిగే ప్రయోజనాలు పొందడం మొదటిది. ఇందుకోసం పురందేశ్వరి డీల్. రెండోది జగన్ ప్రభుత్వంపై దుష్ప్రచారం. యెల్లో మీడియా దిగంబర ప్రదర్శన జనంలో వెగటు పుట్టిస్తున్నది. కొత్త గొంతుకతో యెల్లో పలుకులు పలకాలి. ఆ గొంతుక జగన్ ఇంటి నుంచే వస్తే ఇంకేం కావాలి? చకచకా ఏర్పాట్లు జరిగాయి. ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి షర్మిలను వరించేట్టుగా శకుని పాచికలు విసిరాడు. తల బీజేపీలో, మొండెం టీడీపీలో ఉండే సీఎం రమేశ్‌కు చెందిన ప్రైవేట్ విమానాలు అటూ ఇటూ పరుగులు తీశాయి. కొసమెరుపు ఏమిటంటే మొన్న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేయడానికి కూడా సదరు బీజేపీ నాయకుడి విమానంలోనే షర్మిల కడపకు వెళ్లారు. తన ఉపన్యాసాల్లో మాటిమాటికీ రాజశేఖరరెడ్డి బిడ్డనని చెప్పుకునే షర్మిల ఆయన మరణానంతరం అవినీతి కేసులో ఆయన పేరు చేర్చిన కాంగ్రెస్‌లో చేరడంపై ఇప్పటికీ సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేకపోయారు. అలా చేర్చినట్టు సోనియాకూ, రాహుల్‌కూ తెలియదట! 'ఈ విషయం నాకు ప్రత్యేకంగా చెప్పార'ని షర్మిల చెప్పారు. క్విడ్ ప్రో కో కేసుల్లో విధాన నిర్ణయాలపై ప్రభుత్వాధి నేత పేరు లేకుండా బయటి వ్యక్తిపై కేసు ఎట్లా పెడతారు? సోనియాకు, రాహుల్‌కు తెలియదనడం చెవుల్లో పూలు పెట్టడంకాదా!

చంద్రబాబునాయుడు

అన్నిరకాల పొత్తుల్నీ జాగ్రత్తగానే అల్లుకుంటూ వచ్చాడు. ఇంటి ముందు 'ఎన్డీఏ' బోర్డు పెట్టుకున్నాడు. దొడ్లో ఇండియా కూటమిని కట్టేసుకున్నాడు. ఒక్క వైసీపీ తప్ప ఎవ్వరూ వ్యతిరేకం కాదు. అయినా గ్రాఫ్ వేగంగా పడిపోతున్నది. గుండె లయ తప్పుతున్నది. మాటలు తడబడుతున్నవి. దుష్ప్రచారాన్ని ఇప్పటికే ఆరున్నొక్క రాగంతో హైపిచ్‌కు తీసుకెళ్లారు. అయినా ఏదో వెలితి. రెండు జాతీయ పార్టీల రాష్ట్ర శాఖల అధ్యక్షురాళ్లతో సమన్వయం కుదిరినా కూటమిలో కళ లేదు, కలవరం తప్ప! రెండు జాతీయ పార్టీల రాష్ట్ర శాఖలను ఇద్దరు మహిళలే నడిపిస్తున్నందుకు గర్వపడాలో, ఒక ప్రాంతీయ పార్టీకి ఆ రెండు పార్టీల ఆఫీసులు సబ్–స్టేషన్‌లుగా మారినందుకు క్షోభ పడాలో తెలియని పరిస్థితి రాష్ట్ర ప్రజలది!

యెల్లో కార్డ్

రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా నియుక్తురాలైనప్పటి నుంచి టీడీపీ ప్రయోజనాలకే పురందేశ్వరి పెద్దపీట వేస్తున్నారని బీజేపీ కాషాయ టీమ్ వాపోతున్నది. టిక్కెట్ల పంపిణీలోనూ యెల్లో టీమ్‌కే పెద్దపీట వేశారన్న విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ పోటీ చేస్తున్నదే 10 అసెంబ్లీ సీట్లకు! కానీ 22 మంది ఉన్నతాధికారులను తొలగించాలని, వారి స్థానంలో ఫలానా వారిని నియమించాలని బీజేపీ అధ్యక్షురాలి హోదాలో ఆమె ఎన్నికల సంఘానికి రాసిన లేఖ వివాదాస్పదంగా మారింది. చంద్రబాబు – రామోజీల డ్రాఫ్టు కింద ఆమె సంతకం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇక షర్మిల కూడా యెల్లో కూటమి ప్రయోజనాలకు అనుగుణంగానే ప్రచారాన్ని ప్రారంభించారు. వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్ ప్రభుత్వాన్ని నిందించడం, ముస్లిం, మైనారిటీ ఓట్లను దూరం చేయడం అనే డబుల్ యాక్షన్ ప్రోగ్రామ్‌ను షర్మిలకు అప్పగించారు. ఈ కర్తవ్యంలో ఆమె టీడీపీ నేతలను కూడా మించిపోయి మాట్లాడుతున్నారు. మణిపూర్‌లో అల్లర్లు జరిగితే జగన్ ఖండించలేదట. మణిపూర్ అల్లర్ల నేపథ్యమేమిటి? దానికి మతం రంగు పులమాలని ఎందుకు ప్రయత్నిస్తున్నారు? కొండ ప్రాంతంలోని ప్రజలకూ, మైదాన ప్రాంత ప్రజలకూ మధ్యన చెలరేగుతున్న భూసమస్య. తెగల సమస్య. ఈశాన్య రాష్ట్రాలు కేంద్రం స్పందించాల్సిన సమస్య. భారత్‌లోని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఉక్రెయిన్‌పై రష్యా చేసిన దాడిని కూడా ఖండించవచ్చు. కానీ ప్రయోజనముంటుందా? ఉక్రోషం ఎక్కువైతే చేసే విమర్శల్లో పస ఉండదు.

బీజేపీకి జగన్ బానిసగా మారాడట! ఒక ముఖ్యమంత్రి బాధ్యతాయుతమైన వైఖరితో కేంద్రంతో సఖ్యంగా ఉంటే బానిసగా మారడమా? కేంద్రంలో జనతా పార్టీ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా ఎంజీఆర్ సఖ్యంగానే ఉండేవారు. ఆయన బానిసగా మారినట్టా? ఇప్పుడు నవీన్ పట్నాయక్ కూడా అదే వైఖరి అవలంబిస్తున్నారు. ఒడిషాకు ఈ విధానం వల్ల ప్రయోజనం కలుగుతున్నది. కేంద్ర – రాష్ట్ర సంబంధాలు అనేవి ఒక విధానపరమైన నిర్ణయం. దీనికి పార్టీల ఐడియాలజీలతో సంబంధం లేదు. బీజేపీకి జగన్ బానిసగా మారితే ఎన్డీఏలోనే చేరేవాడు కదా! వైసీపీ సిద్ధాంతాలకూ, బీజేపీ సిద్ధాంతాలకు పొసగదు కనుకనే జగన్ పార్టీ ఒంటరి పోరాటం చేస్తున్నది. ఇక వివేకా హత్యపై యెల్లో కూటమి చేస్తున్న ఆరోపణలను మరింత బలంగా షర్మిల వినిపిస్తున్నారు. ఆమెకు చంద్రబాబు అప్పగించిన బాధ్యత కూడా అదే కదా! ఈ హత్యపై వివిధ కోణాల్లో తలెత్తుతున్న సందేహాలన్నీ షర్మిల పక్కన తిరుగుతున్న సునీత కుటుంబం వైపే వేలెత్తి చూపుతున్నాయి. అయినా విచారణ పూర్తి కాలేదు కనుక బాధ్యత కలిగిన వ్యక్తులుగా ఎవరినీ హంతకులని సంబోధించడం లేదు. అటువంటి నాగరికమైన కట్టుబాటును కూడా షర్మిల గిరాటేశారు. చట్టాన్నీ, ఎన్నికల నియమావళిని కూడా ఉల్లంఘించారు. అవినాశ్‌రెడ్డిని పదేపదే హంతకుడని సంబోధించారు.

బీజేపీకి జగన్ బానిసగా మారాడట! ఒక ముఖ్యమంత్రి బాధ్యతాయుతమైన వైఖరితో కేంద్రంతో సఖ్యంగా ఉంటే బానిసగా మారడమా? కేంద్రంలో జనతా పార్టీ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా ఎంజీఆర్ సఖ్యంగానే ఉండేవారు. ఆయన బానిసగా మారినట్టా? ఇప్పుడు నవీన్ పట్నాయక్ కూడా అదే వైఖరి అవలంబిస్తున్నారు. ఒడిషాకు ఈ విధానం వల్ల ప్రయోజనం కలుగుతున్నది. కేంద్ర – రాష్ట్ర సంబంధాలు అనేవి ఒక విధానపరమైన నిర్ణయం. దీనికి పార్టీల ఐడియాలజీలతో సంబంధం లేదు. బీజేపీకి జగన్ బానిసగా మారితే ఎన్డీఏలోనే చేరేవాడు కదా! వైసీపీ సిద్ధాంతాలకూ, బీజేపీ సిద్ధాంతాలకు పొసగదు కనుకనే జగన్ పార్టీ ఒంటరి పోరాటం చేస్తున్నది. ఇక వివేకా హత్యపై యెల్లో కూటమి చేస్తున్న ఆరోపణలను మరింత బలంగా షర్మిల వినిపిస్తున్నారు. ఆమెకు చంద్రబాబు అప్పగించిన బాధ్యత కూడా అదే కదా! ఈ హత్యపై వివిధ కోణాల్లో తలెత్తుతున్న సందేహాలన్నీ షర్మిల పక్కన తిరుగుతున్న సునీత కుటుంబంవైపే వేలెత్తి చూపుతున్నాయి. అయినా విచారణ పూర్తి కాలేదు కనుక బాధ్యత కలిగిన వ్యక్తులుగా ఎవరినీ హంతకులని సంబోధించడం లేదు. అటువంటి నాగరికమైన కట్టుబాటును కూడా షర్మిల గిరాటేశారు. చట్టాన్నీ, ఎన్నికల నియమావళిని కూడా ఉల్లంఘించారు. అవినాశ్‌రెడ్డిని పదేపదే హంతకుడని సంబోధించారు. ఈ వైఖరిని ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని అవినాశ్ హుందాగా స్పందించారు.


రెడ్‌కార్డ్

చంద్రబాబు, యెల్లో కూటముల కథ ముగిసింది. ఎన్ని కుప్పిగంతులు వేసినా ఈ రెండు నెలలే. యెల్లో కూటమితో ఊరేగుతున్న ఉపగ్రహాలన్నీ పునరాలోచించుకోవాలి. కూటమి క్షుద్రవిద్యల కారణంగా, కుయుక్తుల కారణంగా జనంలో వారి పట్ల ఏవగింపు కలుగుతున్నది. క్షేత్ర సమాచారం ప్రకారం వైసీపీ ఓటింగ్ బలం 55 శాతానికి చేరుకున్నది. కూటమి ఉమ్మడి మద్దతు 41 శాతం. ఈ తేడా మరింత పెరగనున్నది. రాబోయే ఘోర పరాజయం తర్వాత యెల్లో కూటమి బతికి బట్టకట్టడం జరిగితే అదొక ప్రపంచ వింతే!

vardhelli1959@gmail.com

కాలచక్ర భ్రమణంలో మార్పులెన్నో!

అభిప్రాయం



డా॥ కె.బి. గోపాలం

చాలామంది వచ్చే సంవత్సరం బతుకు ఎలా సాగుతుందని తెలుసుకోవాలి అనుకుంటారు. మరికొందరికి వచ్చే వారంలో విశేషాలు తెలియాలని ఆత్రం. రానున్న తరాల తీరు, మనుషుల బతుకు గురించి తెలుసుకోవాలనే వారు కూడా ఉన్నారు. నిజంగా తెలివి తెలిసిన తర్వాత కూడా వేల ఏళ్లు గడిచాయి. ఈ మధ్యన జరిగిన ఒక పరిశోధన ప్రకారం మన దేశంలో 54 వేల సంవత్సరాల కాలం నుంచి మను షులు ఉన్నట్టు ఆధారాలు కనిపించాయి. ఇప్పటికి పదివేల సంవత్సరాల మునుపు వ్యవసాయం మొదలైంది. అప్పటి వరకు మనిషి ప్రకృతి మీద ఆధారపడి మాత్రమే బతికాడని అర్థం. వ్యవసాయం వచ్చిన తర్వాతే నగరాలు పుట్టుకొచ్చాయి. నగరాలు వచ్చాయి అంటే నాగరికత వచ్చిందని అర్థం. ఇప్పుడేమో ఏకంగా 21వ శతాబ్దిలోకి వచ్చేశాము మనము!

ఉత్త రోజులు వస్తాయి అని అందరూ ఎదురుచూచిన కాలం ఇదేనేమో? కొంతకాలం పోతే నీళ్లు ఉండవు, తిండి ఉండదు, చివరకు గాలి కూడా ఉండదు, అంతా సర్వనాశనం అవుతుంది లాంటి మాటలు తరచుగా వినబడుతున్నాయి. అది నిజమేనేమో? ఇప్పటికే కొన్ని చోట్లలో మంచినీళ్లు దొరకక పెట్రోల్ కొన్నట్టు లీటర్ల ప్రకారం నీళ్లు కొంటున్నారట! అయినప్పటికీ మనిషి జాతి మరో లక్ష సంవత్సరాలు మనగలగడం మాత్రం గ్యారెంటీ అంటున్నారు మరికొందరు!

అటువంటి పరిస్థితులలో మనిషి మనుగడ ఏ రకంగా ఉంటుంది? యువాల్ నోవా హరారి లాంటివారు రానున్న కాలంలో బ్రతుకులను గురించి తమ ఊహలను బయట పెట్టి సంచలనం సృష్టించారు. మనకు గతం గురించి తెలుసు కనుక, ఆ విషయాలు, వివరాల ఆధారంగా భవిష్యత్తును కూడా ఊహించడానికి వీలవుతున్నది.

మనుషులు ఇలాగే ఉంటారా? మునుముందు కూడా ఈ రకంగానే మాట్లాడతారా? ఎక్కడ బతుకుతారు? ప్రకృతి మనకోసం ఇలాగే మిగిలి కొనసాగుతుందా? మనిషి విశ్వం లోతులలోకి వెళ్ళగలుగుతాడా? మనకు కావలసిన కనీసపు వనరులు మిగులుతాయా? దొరుకుతూనే ఉంటాయా? ఎన్నో ప్రశ్నలు! వాటికి జవాబులు కూడా!



పసిఫిక్ సముద్రంలో హవాయికి దగ్గర్లో కొత్త చిన్న ద్వీపం

ఈ ప్రశ్నలన్నీ వెనకటి నుంచి అడుగుతున్నవే. సాహస యాత్రికులు ఈ రకం ప్రశ్నలు ప్రేరణతో ప్రపంచమంతా తిరిగి కొత్త ప్రాంతాలను కనుగొన్నారు. భూమి పొరలలోని ప్లేట్ల కదలిక, మరిన్ని మార్పుల కారణంగా కొత్త భూభాగాలు వెలుగులోకి వస్తాయి అంటున్నారు సైంటిస్టులు. హవాయి ప్రాంతంలో సముద్రంలోనే అగ్నిపర్వతాల పేలుళ్ల కారణంగా ఎన్నో దీవులు పుట్టాయి. అలాంటి దీవులు అక్కడక్కడ మరిన్ని పుట్టే వీలు కూడా ఉంది. అవి ప్రపంచమంతా సముద్రంలో ఎక్కడయినా పుట్టవచ్చు. హవాయి ప్రాంతంలో సముద్రంలో లోహియా అనే అగ్నిపర్వతం మునిగి ఉంది. సముద్రమట్టంలో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకుంటే అక్కడ ఒక కొత్త దీవి పుట్టడం తప్పదనిపిస్తుంది. అంటే బయటపడుతుంది. యూరప్, ఆఫ్రికా తీరాల వెంట కూడా కొత్త దీవులు పుడతాయి. ఈ రెండు ఖండాలు ఏటా రెండున్నర సెంటీమీటర్ల చొప్పున వాయవ్యం వైపు కదులుతున్నాయి. మరో కొన్ని మిలియన్ సంవత్సరాలలో జిబ్రాల్టర్ సంధి మూసుకుపోతుంది. అట్లాంటిక్ నీరు అందకుంటే మధ్యధరాసముద్రం ఎండిపోతుంది. ఆఫ్రికా ఖండం తోసుకువచ్చి కలిసే లోపల, దక్షిణ యూరప్ తీరాలలో కొత్త ప్రాంతాలు బయటపడతాయి. అవి జరగడానికి చాలా కాలం పడుతుంది. మానవ ఆవిర్భావం నుంచి జరిగిన మార్పులు మనకు ఫాస్ట్ ఫార్వర్డ్‌గా కనిపిస్తున్నాయి. రానున్న మార్పులను మనం స్లో మోషన్‌లో చూడాలి. అసలు మార్పుల గురించి మనకు ఆలోచన అంటూ ఉంటే, చూడడం వీలు కుదురుతుంది.

శుభకృతు, శోభకృతు అని రెండు సంవత్సరాలు గడిచాయి. వాటిలో ఎంత శుభం జరిగింది, ఎంతటి శోభ కుదిరింది అని అందరూ ఆలోచించుకోవాలి. ప్రమాది సంవత్సరంలో ప్రమాదాలు మాత్రమే జరుగుతాయి అను కుంటే అంతకంటే అమాయకత్వం లేదు. ఇక ఈ ఉగాది నుంచి మొదలయ్యే సంవత్సరం పేరు క్రోధి అంటున్నారు. క్రోధం అంటే కోపం అని అర్థం. సంవత్సరాల పేర్లను బట్టి ఏమీ జరగదు. ప్రపంచం మొదటి నుంచి ఒకే రకంగా ముందుకు సాగుతున్నది. ఇప్పుడు కూడా అదేరకంగా సాగుతుంది. క్రోధి అని పేరుగల సంవత్సరంలో కూడా ఎప్పటిలాగే మంచి చెడులు కలగలుపుగా ఉంటాయని అనుకుంటే ఇక సమస్య ఉండదు.

వ్యాసకర్త సైన్స్ అంశాల రచయిత

ఘనమైన రేయి

ఏడాదిలోని పన్నెండు నెలల్లో రమజాన్ ఆద్యంతమూ కారుణ్య భరితమైన నెల. ఈ నెల చివరి రాత్రుల్లో ఒక జగ్నేకీ రాత్ ఉంది. ఖురాన్ పరిభాషలో దీన్ని 'లైలతుల్ ఖద్ర్' అంటారు. అంటే ఘనతగల రాత్రి అని అర్థం. ఈ రాత్రిలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించింది. అల్లాహ్ ఇలా ప్రకటించాడు:'మేము దీన్ని (ఖురాన్ గ్రంథాన్ని) ఘనమైనరాత్రిన అవతరింపజేశాము. ఆ రాత్రి ఘనత ఏమిటో మీకు తెలుసా? ఆ మహా రాత్రి వెయ్యి నెలల కన్నా ఎంతో శ్రేష్ఠమైనది. ఆ



రాత్రి పరిశుద్ధాత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతి వ్యవహారానికి సంబంధించిన ఆజ్ఞలు తీసుకొని అవతరిస్తారు. అది ఉషోదయం వరకూ పూర్తిగా శుభవంతమైన రాత్రి.' (ఖురాన్ 97 – 1, 5).ఖురాన్‌లో మరొకచోట ఇలా ఉంది: 'ఖురాన్ అవతరించిన నెల రమజాన్. అది సమస్త మానవాళికీ మార్గదర్శక జ్యోతి. రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన సూచనలు అందులో ఉన్నాయి' (2–185). మానవులకు సన్మార్గం చూపి, వారి ఇహపర సాఫల్యానికి దిక్సూచిగా నిలిచే మహత్తర మార్గదర్శిని రమజాన్‌లో– ప్రత్యేకించి చివరిభాగంలోని 'లైలతుల్ ఖద్ర్'లో అవతరించింది కాబట్టి ఈ రాత్రికి ఇంతటి ప్రాముఖ్యం ఏర్పడింది. ఈ ఒక్క రాత్రి చేసే ఆరాధన వెయ్యి నెలల ఆరాధన కన్నా అధికం. అందుకే రమజాన్ చివరి పదిరోజుల్లోని బేసి రాత్రుల్లో ఆరాధనలు ఎక్కువగా చెయ్యాలని ప్రవక్త (స) ఉపదేశించారు. అంటే 21, 23, 25, 27, 29 రాత్రులన్నమాట. ఎవరైతే ఆత్మసంతోషంతో, పరలోక పుణ్యఫలాపేక్షతో 'ఖియాముల్లైల్' చేస్తారో వారు నిజంగానే ధన్యులు. వారి గత అపరాధాలన్నీ మన్నించబడతాయి.

అందుకని ఈ పవిత్ర నెలలో, ముఖ్యంగా చివరి రోజుల్లోనైనా చిత్తశుద్ధితో, ఆత్మసంతోషంతో ఆరాధనలు చేయాలి. సదాచారాలు అధికంగా చేసి దైవ ప్రసన్నత పొందడానికి ప్రయత్నించాలి. 'ఏతెకాఫ్', 'ఫిత్రా'లకు కూడా ఇదే అనువైన కాలం. చివరి పదిరోజులు ఏతెకాఫ్ పాటించాలి. రమజాన్ చివరి రోజుల్లో పండుగకు కొన్ని రోజుల ముందు ఫిత్రాలు కూడా చెల్లిస్తే, పేదసాదల పండుగ అవసరాలు తీరతాయి. వారు కూడా సంతోషంగా పండుగ జరుపుకోగలుగుతారు. కొందరి సంతోషం కాకుండా అందరి ఆనందమే ఈద్! అల్లాహ్ అందరికీ ఇతోధికంగా పుణ్యకార్యాలు ఆచరించి, ఇహపర సాఫల్యాలకు అర్హత సాధించే విధంగా ఆశీర్వదించాలని కోరుకుందాం.

– మదీహా అర్జుమంద్

క్లుప్తంగా...

నన్ను జైలుకు పంపేందుకు కుట్ర

- బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చేందుకు చర్చిస్తున్నాం: ఎర్రబెల్లి



పాలకుర్తి: ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించి జైలుకు పంపేందుకు కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. జైలుకైనా వెళ్తాగానీ, కాంగ్రెస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాను భయపడేది లేదన్నారు. శనివారం జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాసమస్యల పరిష్కారం కోసం, తెలంగాణ సాధన కోసం గతంలో జైలు జీవితం అనుభవించానని గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చేందుకు చర్చ జరుగుతోందని ఎర్రబెల్లి చెప్పారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేదని, వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ఖాతాలోకి తిరుమలగిరి, వనపర్తి

- రెండు మున్సిపాలిటీలు హస్తగతం



తిరుమలగిరి (తుంగతుర్తి)/ వనపర్తి: రాష్ట్రంలోని మున్సిపాలిటీలను వరుసగా కాంగ్రెస్ హస్తగతం చేసుకుంటోంది. తాజాగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ, వనపర్తి మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో చేరాయి. శనివారం తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో నూతన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నికకు సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీకి చెందిన చాగంటి అనసూయ చైర్‌పర్సన్‌గా, కేశిడి సరళ వైస్‌చైర్ పర్సన్‌గా ఎన్నికయ్యారు. అలాగే వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్‌గా కాంగ్రెస్‌కు చెందిన పుట్టపాగ మహేశ్, వైస్‌చైర్మన్‌గా పాకనాటి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 33 మంది కౌన్సిలర్లు ఉన్న పురపాలికలో బీఆర్ఎస్ నుంచి 25 మంది, కాంగ్రెస్ నుంచి ఐదుగురు, బీజేపీ నుంచి ఇద్దరు, టీడీపీ నుంచి ఒక సభ్యుడు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇటీవల కాంగ్రెస్‌లో చేరగా.. మరో ఆరుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు క్యాంప్ నుంచి నేరుగా సమావేశానికి హాజరై, కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు.

'అవిశ్వాసాల'పై సింగిల్ జడ్జి ఆదేశాలు సమర్థనీయమే

- ఎంపీపీ అధ్యక్షుడి అప్పీల్‌లో ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు

సాక్షి, హైదరాబాద్: మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల అవిశ్వాసాలపై సమావేశాలు నిర్వహించవచ్చని ఆర్డీవోలకు సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను ద్విసభ్య ధర్మాసనం సమర్థించింది. మార్చి 12 నాటి తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీల్‌ను కొట్టేసింది. తమపై అవిశ్వాసాలు నిర్వహించేలా ఆర్డీవోలు నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ పలువురు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఆర్డీవోల నుంచి ఫామ్-5 నోటీసులు అందాయని.. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 263 ప్రకారం ఆ నోటీసులు ఇచ్చే అధికారం ఆర్డీవోకు లేదని, వాటిని కొట్టేయాలని కోరారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. కొత్త చట్టంలో నిబంధనలు లేనప్పుడు పాత చట్టమే వర్తిస్తుందన్నారు. ఏప్రిల్ 2లోగా అవిశ్వాసాల సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తూ మార్చి 12న తీర్పిచ్చారు. ఈ ఆదేశాలను సవాల్‌చేస్తూ సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఎంపీపీ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ అప్పీల్‌ను కొట్టేసింది.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



మృతి చెందిన మహేందర్

కొల్చారం (నర్సాపూర్): అప్పుల బాధతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతంలో శనివారం ఈ ఘటన వెలుగు చూసింది. ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బాంచ మహేందర్ (35)కి రెండు ఎకరాల పొలం ఉండగా వరి సాగు చేస్తున్నాడు. ఉన్న బోరు నీరు పోయకపోవడంతో కొత్త బోరు వేసేందుకు, పంట సాగు కోసం రూ.3 లక్షల వరకు అప్పులు చేశాడు. అవి తీర్చేమార్గం లేక కొద్ది రోజులుగా తీవ్ర మనస్తాపానికి గురవుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆరు బయట పడుకున్న మహేందర్ శనివారం ఉదయం కుటుంబ సభ్యులు చూసేసరికి పక్కన రేకుల షెడ్డులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య సునీతతోపాటు కూతురు, కుమారుడు ఉన్నారు.

రైతులను ఆదుకునే దాకా ఉద్యమిస్తాం

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ రైతు దీక్షలు..

- వరికి బోనస్, పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్
- సిరిసిల్లలో కేటీఆర్, సంగారెడ్డిలో హరీశ్‌రావు, మిగతాచోట్ల ఇతర నేతల దీక్ష
- జనం కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయి.. గోసపడుతున్నరు: కేటీఆర్
- మిషన్ భగీరథను నిర్వహించలేక మంచినీటి కరువు తెచ్చారని మండిపాటు
- అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నేతలకు కళ్లు నెత్తికెక్కాయి: హరీశ్‌రావు



సిరిసిల్లలో జరిగిన రైతుదీక్షలో ప్రసంగిస్తున్న కేటీఆర్



జహీరాబాద్ రైతు దీక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

సాక్షి, హైదరాబాద్/ సిరిసిల్ల/ సాక్షిప్రతినిధి, సంగారెడ్డి/జహీరాబాద్: కరువు పరిస్థితులతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ శనివారం రాష్ట్రవ్యాప్తంగా 'రైతు దీక్షలు' చేపట్టింది. పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు అన్ని జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ దీక్షలు నిర్వహించారు. రైతుల ధాన్యంకు ప్రతీ క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలని.. అకాల వర్షాలు, వడగండ్లు, ఎండలతో దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.25వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేంత వరకు బీఆర్ఎస్ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సిరిసిల్లలో, మాజీ మంత్రి హరీశ్‌రావు సంగారెడ్డిలో, జగదీశ్‌రెడ్డి సూర్యాపేటలో, గంగుల కమలాకర్ కరీంనగర్ జిల్లా కేద్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి వేల్పూరు క్రాస్‌రోడ్డు, ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన దీక్షల్లో పాల్గొన్నారు. ఇక చెన్నూరులో మాజీ విప్ బాల్క సుమన్ ఆధ్వర్యంలో రైతు దీక్షకు ఏర్పాట్లు చేయగా.. అనుమతిలేదటూ పోలీసులు టెంట్‌ను తొలగించారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన దీక్షల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయారు: కేటీఆర్

వరికి రూ.500 బోనస్, నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు డిమాండ్ చేశారు. పరిహారం చెల్లించడానికి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాయాలని, తాము మద్దతు ఇస్తామని చెప్పారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతుదీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ హామీలను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారని, ఇప్పుడు గోస పడుతున్నారని వ్యాఖ్యానించారు. రైతుబంధు అందక, రుణమాఫీ కాక, పంటలు ఎండి రైతులు.. ప్రభుత్వ వస్త్రోత్పత్తి ఆర్డర్లు రాక నేతన్నలు, దళితబంధు అందక దళితులు, ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఇలా రాష్ట్రంలో అన్ని వర్గాలు ఆందోళనలో ఉన్నాయని పేర్కొన్నారు. సరిగా వర్షాలు పడక కరువు పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించారు. సాధారణం కంటే ఎక్కువ వర్షాలు పడ్డాయని వాతావరణ శాఖ నివేదిక స్పష్టం చేస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 300 పిల్లర్లు ఉంటే.. రెండు, మూడు పిల్లర్లలో సమస్య వస్తే మొత్తం ప్రాజెక్టునే విఫలమంటూ కాంగ్రెస్ యాగీ చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ కేసీఆర్‌ను బద్నాం చేసి, రాజకీయ లబ్ధి పొందేందుకే లక్షల ఎకరాల పంట పొలాలను ఎండబెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు రైతుభరోసా రూ.15వేలు, రూ.4వేల పెన్షన్, రూ.2లక్షల రుణమాఫీ పొందిన వాళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని.. లేకుంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు. సర్కారుకు మిషన్ భగీరథ నిర్వహించడం చేతగాక.. తాగునీటి కొరత వచ్చిందని ఆరోపించారు. తమ హయాంలో పరీక్షలు నిర్వహించిన ఉద్యోగాలను కాంగ్రెస్ సర్కారు ఇచ్చినట్టుగా చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇక బీజేపీ నేతలు రుణమాఫీ గురించి మాట్లాడటమంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని విమర్శించారు.

రైతులకు కన్నీళ్లే మిగిలాయి: హరీశ్‌రావు

వంద రోజుల కాంగ్రెస్ పాలనలో రెండు వందల మందికిపైగా రైతులు చనిపోయారని.. మంత్రులు కనీస పరామర్శకు రావడం లేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నేతలకు కళ్లు నెత్తికెక్కాయని వ్యాఖ్యానించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో, జహీరాబాద్‌లో జరిగిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కరెంటు, నీళ్ల లేక రైతులకు కన్నీళ్లే మిగిలాయన్నారు. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్న బీజేపీ కూడా మాట తప్పిందని, కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి.. తుక్కుగూడ సభలో మేనిఫెస్టోను ప్రకటించే నైతికత ఎక్కడిదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు బోనస్, కౌలురైతులకు రూ.15 వేల ఆర్థిక సాయం వంటి హామీల అమలు ఏదని నిలదీశారు. రైతుబంధు డబ్బు జమ కాలేదనే వారిని చెప్పుతో కొట్టాలని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారని.. చెప్పులతో కొట్టించుకునేందుకే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించుకున్నారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరెంట్, కాలువల్లో నీళ్లున్నాయని.. కాంగ్రెస్ రాగానే ఏమైపోయాయని హరీశ్‌రావు నిలదీశారు. మహిళలకు ప్రతి నెలా రూ.2,500 నగదు ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఓట్లు అడిగేందుకు వస్తే చీపురు మడతపెట్టి తరమాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నారని చెప్పుకునేందుకు మంత్రి ఉత్తమ్‌కు సిగ్గుండాలని వ్యాఖ్యానించారు. కష్టాల్లో ఉన్న రైతులను పరామర్శించేందుకు కేసీఆర్ జిల్లాల పర్యటన చేపడితేనే.. రాష్ట్ర బీజేపీ నేతలు కళ్లు తెరిచి, దీక్షలు చేపట్టారని విమర్శించారు. రాష్ట్ర బీజేపీ నేతలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. కరువుతో అల్లాడుతున్న రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.

నేతన్నలు చస్తున్నా చలించరా..

- తక్షణమే రూ.270కోట్ల బకాయిలు చెల్లించాలి
- వస్త్రపరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలి
- బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కుమార్ డిమాండ్
- నేత కార్మికుడు లక్ష్మీనారాయణ కుటుంబానికి రూ.లక్ష సాయం
- పాలకుల నిర్లక్ష్యంపై 10న సిరిసిల్లలో దీక్ష



లక్ష్మీనారాయణ మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న బండి సంజయ్

సిరిసిల్ల, కరీంనగర్‌టౌన్: వస్త్ర పరిశ్రమలు మూతబడి మూడు నెలలు గడుస్తున్నా పట్టించుకోరా? తినడానికి తిండిలేక నేతన్నలు చస్తున్నా చలించరా? ఆదుకోవాల్సిన పాలకులు నేత కార్మికుల జీవితాలతో రాజకీయాలు చేస్తారా..? అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల శివారులోని రాజీవ్‌నగర్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సిరిపురం లక్ష్మీనారాయణ కుటుంబాన్ని శనివారం రాత్రి పరామర్శించారు. లక్ష్మీనారాయణ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు. ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న లక్ష్మీనారాయణ కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించలేక లక్ష్మీనారాయణ ఆత్మహత్య చేసుకోవడం కలిచివేసిందన్నారు. సిరిసిల్లలో ఈ పరిస్థితి రావడం దౌర్భాగ్యమన్నారు. బతుకమ్మ చీరల బకాయిలు రూ.270 కోట్లను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

10న సిరిసిల్లలో నేతన్నల దీక్ష

ప్రభుత్వ వైఖరితోనే సిరిసిల్ల వస్త్రపరిశ్రమ సంక్షోభంలో పడిందని, దీనిపై ఇప్పటికే సీఎంకు లేఖ రాశానని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. నేతన్నలకు అండగా ఉండటంతోపాటు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు ఈనెల 10న సిరిసిల్లలో 'నేతన్నల దీక్ష' చేస్తానని ప్రకటించారు.

కాంగ్రెస్ అంటేనే మోసాలకు కేరాఫ్

కాంగ్రెస్ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్ అని, ఆ పార్టీది ఆపన్న హస్తం కాదు.. భస్మాసుర హస్తమని బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా 'పాంచ్ న్యాయ్' పేరుతో మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు.

టిఫిన్ పే చర్చ

- ఉల్లాసంగా... ఉత్సాహంగా బీజేపీ టిఫిన్ బైఠక్‌లు
- ఎక్కడికక్కడ పాల్గొన్న ముఖ్యనేతలు
- సీనియర్ నేతలు, కార్యకర్తలకు శాలువాలతో సన్మానం



'టిఫిన్ బైఠక్'కు హాజరయ్యే వారు ఎవరి అల్పాహారాన్ని వారే తెచ్చుకోవాలని బీజేపీ నాయకత్వం సూచించిన విషయం తెలిసిందే. అయితే యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో హోటల్ నుంచి తెచ్చిన అల్పాహారాన్ని వడ్డించారు

సాక్షి, హైదరాబాద్: పార్లమెంట్ నియోజకవర్గాల్లోని బీజేపీ నాయకులు, కార్యకర్తల టిఫిన్ బైఠక్‌లు శనివారం ఉత్సాహంగా సాగాయి. పార్టీ సంస్థాపక దినోత్సవం సందర్భంగా.. శనివారం ఉదయం పోలింగ్‌బూత్ స్థాయిల్లో నాయకులు, కార్యకర్తలు కలుసుకుని అల్పాహారం తింటూ పార్టీకి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించుకున్నారు. తమ పోలింగ్ స్టేషన్ల పరిధిలో ముఖ్యనేతలు, పోలింగ్‌బూత్ కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం, శక్తికేంద్రాల్లో (నాలుగైదు పోలింగ్ బూత్‌లు కలిపి ఒకటి) సమావేశాల నిర్వహణతో పాటు 44 ఏళ్లలో పార్టీ చరిత్ర, వికాసం, పరిణామక్రమంపై చర్చ చేపట్టారు. ఇక పార్టీ కోసం పనిచేసిన, చేస్తున్న సీనియర్లను సన్మానించారు. ఆయా పోలింగ్ బూత్‌లో పార్టీ బలాబలాలు, వచ్చే ఎన్నికలకు ఎలా సన్నద్ధం కావాలి, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా... ఫిర్ ఏక్‌బార్ నరేంద్ర మోదీ సర్కార్ అంటూ నినదించారు. దేశ వ్యాప్తంగా 370 సీట్ల సాధన, అందులో భాగంగా ప్రతి పోలింగ్ బూత్‌లో అదనంగా 370 ఓట్ల సాధన, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతీ బూత్‌లో 50 శాతం ఓట్లు పడేలా కృషి చేస్తామంటూ పార్టీనాయకులు, కార్యకర్తలు సంకల్పం తీసుకున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం కాచిగూడలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో సునీల్ బన్సల్ దిశానిర్దేశం

పార్టీ కార్యాలయంలో బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి సునీల్‌బన్సల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లోక్‌సభ ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. సమావేశంలో కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శులు చంద్రశేఖర్ తివారి (సంస్థాపక) తదితర నాయకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'రాష్ట్రంలో శనివారం ఐదువేల చోట్ల బీజేపీ టిఫిన్ బైఠక్‌లు జరిగాయి. ఈ నెల 15 నుంచి 18 వరకు అసెంబ్లీ స్థాయిలో జరిగే సమావేశాలు.. 18వ తేదీ నుంచి 25 వరకు నామినేషన్ల దాఖలుకు సంబంధించిన అంశాలపై ఆయా బైఠక్‌లలో చర్చించామని తెలిపారు.

లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్ సమన్వయకర్తలు

- చేవెళ్ల, మల్కాజిగిరిలో అసెంబ్లీ సెగ్మెంట్లవారీగా నియామకం

సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ నేతల మధ్య సమన్వయం కోసం బీఆర్ఎస్ అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పలువురు సమన్వయకర్తలను నియమించింది. ఇందులో భాగంగా తొలుత మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాల పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు సమన్వయ కర్తలను ప్రకటించింది. మిగతా లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ ప్రచార పర్యవేక్షణ, స్థానిక నేతలు.. కార్యకర్తల మధ్య సమన్వయం కోసం ఒకటి రెండు రోజుల్లో నాయకులకు బాధ్యతలు అప్పగిస్తామని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు (మేడ్చల్), నందికంటి శ్రీధర్ (మల్కాజిగిరి), గొట్టిముక్కల వెంగళరావు (కుత్బుల్లాపూర్), మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి (కూకట్‌పల్లి), జహంగీర్‌పాషా (ఉప్పల్), ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా (ఎల్బీనగర్) సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో శాసనమండలి మాజీ చైర్మన్ కె.స్వామిగౌడ్ (మహేశ్వరం), పుటం పురుషోత్తమరావు (రాజేంద్రనగర్), నాగేందర్‌గౌడ్ (చేవెళ్ల), ఎమ్మెల్సీ కె.నవీన్‌కుమార్ (శేరిలింగంపల్లి), గట్టు రామచందర్‌రావు (పరిగి), పట్లోళ్ల కార్తీక్ రెడ్డి (వికారాబాద్), బైండ్ల విజయ్ కుమార్ (తాండూరు) సమన్వయకర్తలుగా పనిచేస్తారు. ఇదిలా ఉంటే మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో ఎన్నికల ప్రచారం కోసం పది మంది స్థానిక నేతలతో కూడిన సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో రావులపాటి రాంప్రసాద్, తాండ్ర వెంకటరమణారావు, బాదెబోయిన బుచ్చయ్య, గుడవర్తి నర్సింహమూర్తి, సాగిని శ్రీనివాసరాజు, కోటేరు శ్రీనివాస్‌రెడ్డి, దొడ్డి తాతారావు, రమేశ్ గౌడ్, సాదనపల్లి చిట్టిబాబు సభ్యులుగా ఉన్నారు.

మాదిగలను కాంగ్రెస్ అవమానించింది: ప్రవీణ్‌కుమార్



బిజినేపల్లి: రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకుండా అవమానించిందని నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలో శనివారం ఆయన దళిత సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ సామాజిక వర్గం జనాభా దాదాపు 4 లక్షల వరకు ఉందని, 2015 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణకు ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రధాని మోదీకి పంపించారని గుర్తు చేశారు. కేంద్రప్రభుత్వం దాన్ని ఆమోదించకపోగా.. బీజేపీ తామే ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి మరోసారి సిద్ధమైందని ఆరోపించారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగలాగే తాను కూడా దళితులు అభివృద్ధి సాధించాలనే తపనతో ఇంకా ఏడేళ్లు ఉన్న ఐపీఎస్ సర్వీస్‌కు రాజీనామా చేశానన్నారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తున్నారో.. అలాగే తెలంగాణలో అమలు కావాలంటే ఎక్కువ మంది బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాలని కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో నేతన్న ఆత్మహత్య

అనారోగ్యంతో ఉన్న భార్యకు మందులు కూడా కొనివ్వలేని దుస్థితి

- మనోవేదనతో ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణం
- సిరిసిల్లలో సాంచాల బంద్‌తో ఇబ్బందులు
- ప్రభుత్వ వైఖరే కారణమని కేటీఆర్ ఆగ్రహం
- మృతుడి కుటుంబానికి పరామర్శ.. రూ.50 వేల ఆర్థిక సాయం



నేతన్న కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల: రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో శనివారం నేతకార్మికుడు సిరిపురం లక్ష్మీనారాయణ(66) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక వెంకంపేటలోని ఓ ఆసామి వద్ద పవర్‌లూమ్ కార్మికుడిగా సాంచాలు నడిపే లక్ష్మీనారాయణ మూడు నెలలుగా సాంచాలు బంద్ పడడంతో ఉపాధి కోల్పోయాడు. లక్ష్మీనారాయణ భార్య అరవై ఏళ్ల వజ్రవ్వ పక్షవాతంతో బాధపడుతున్నా.. మందులకు డబ్బులు లేకపోవడంతో మానసిక వేదనకు గురై ఇంట్లోనే ఉరివేసుకున్నాడు. ఆయనకు ఇద్దరు కొడుకులు నవీన్, వేణు. నవీన్ టెక్స్‌టైల్ పార్క్‌లో నేతకార్మికుడిగా పనిచేసేవాడు కాగా.. అక్కడ కూడా సాంచాలు బంద్ పడడంతో హోటల్ పెట్టుకుని బతుకుతున్నాడు. చిన్న కొడుకు వేణు ప్రైవేటు జాబ్ చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. అంత్యక్రియలకూ చేతిలో చిల్లిగవ్వ లేదని మృతుడి కుటుంబ సభ్యులు బోరున రోదించారు.

నోటికాడి బుక్కను గుంజుకోవద్దు: కేటీఆర్: ఆత్మహత్యకు పాల్పడిన లక్ష్మీనారాయణ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల జిల్లా ఆస్పత్రిలో పరామర్శించారు. కలెక్టర్ అనురాగ్ జయంతితో ఫోన్‌లోమాట్లాడారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వపరంగా రూ.5లక్షల సాయం అందించాలని, కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తక్షణంగా పార్టీ ద్వారా రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నేతన్నల నోటికాడి ముద్దను గుంజుకున్నట్లుగా ఒక్కసారిగా వస్త్రోత్పత్తి ఆర్డర్లు బంద్ చేయడం సరికాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భేషజాలకు పోకుండా సిరిసిల్ల నేతన్నలకు పనికల్పించాలని, వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇవ్వాలని కోరారు.

బీజేపీ అభ్యర్థి మాధవీలతకు సాయుధ భద్రత

సాక్షి, హైదరాబాద్: బీజేపీ నుంచి హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొంపల్లి మాధవీలతకు వై ప్లస్ రక్షణ కల్పిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సున్నితమైన ప్రాంతం నుంచి ఎన్నికల బరిలో ఉన్నందున ఈ మేరకు 11 మంది కేంద్ర సాయుధ సిబ్బందితో భద్రత కల్పించారు. శుక్రవారం నుంచి మొత్తం ఎనిమిది మంది సాయుధ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది మాధవీలత వ్యక్తిగత భద్రతను పర్యవేక్షిస్తుండగా, మరో ముగ్గురు సాయుధ సిబ్బంది ఆమె నివాసం వద్ద కాపలాగా ఉంటున్నారు.

ఆ మూడు పార్టీలతోనే వస్త్రపరిశ్రమలో సంక్షోభం

- నేతన్నలకు వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇవ్వాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య



సభలో మాట్లాడుతున్న వీరయ్య

సిరిసిల్ల: తెలంగాణలో వస్త్రపరిశ్రమ సంక్షోభానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలే కారణమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. వీరయ్య విమర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో శనివారం 'నేతన్నల మహాగర్జన'సభ జరిగింది. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధించిందని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చినా.. వాటికి సంబంధించిన రూ.270 కోట్ల బకాయిలు చెల్లించలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నేతన్నలను పట్టించుకోకుండా.. వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని వీరయ్య ఆరోపించారు. సిరిసిల్ల నేతన్నలకు గతంలో లాగే ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల నేత కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి లభించేలా ప్రణాళిక రూపొందించాలని గర్జన సభలో వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేశ్, సిరిసిల్ల వస్త్రోత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మండల సత్యం, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

కజిరంగాలో సీట్ల వేట!

అసోంలో పదేళ్లుగా కాషాయ రెపరెపలు
- లోక్‌సభ సీట్లతో పాటు అసెంబ్లీలోనూ పాగా
- పూర్వ వైభవం కోసం కాంగ్రెస్ కసరత్తు..
- మళ్లీ బీజేపీదే ఆధిపత్యం అంటున్న సర్వేలు

అసోం పేరు చెప్పగానే ఖడ్గమృగాలు, బెంగాల్ టైగర్స్, ఏనుగు సఫారీలతో యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా నేషనల్ పార్క్ కళ్లముందు కదలాడుతుంది. బ్రహ్మపుత్ర నది పరవళ్లతో పాటు తేయాకు తోటలకు కూడా ప్రసిద్ధి. ఈశాన్య భారత్‌కు గేట్‌వేగా నిలుస్తున్న ఈ రాష్ట్రంలో దశాబ్దకాలంగా సమూల రాజకీయ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్, అసోం గణ పరిషత్ (ఏజీపీ) కంచుకోటగా ఉన్న అతిపెద్ద ఈశాన్య రాష్ట్రంలో ఇప్పుడు కాషాయజెండా రెపరెపలాడుతోంది. భూటాన్, మయన్మార్, బంగ్లాదేశ్.. మూడు దేశాలతో సరిహద్దు పంచుకోవడం వల్ల కూడా అసోం దేశ రాజకీయాల్లో కీలకంగా నిలుస్తోంది. 'సెవెన్ సిస్టర్స్'లో పెద్ద తోబుట్టువుగా.. 14 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండటంతో సార్వత్రిక సమరంలో పార్టీలన్నీ సీట్ల వేటకు సై అంటున్నాయి.


హిమంత


సోనోవాల్


గౌరవ్ గొగోయ్

గతేడాది కేంద్ర ఎన్నికల సంఘం అసోంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను పూర్తిచేసిన నేపథ్యంలో 27 ఏళ్ల తర్వాత సీట్ల స్వరూపం స్వల్పంగా మారింది. కొలియాబార్ నియోజకవర్గానికి బదులు కొత్తగా కజిరంగా నియోజకవర్గం వచ్చి చేరింది. అలాగే, 126 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 19 స్థానాల పేర్లు మారాయి. 2009 నుంచి కమలనాథులు ఈశాన్యానికి విస్తరణ బాట పట్టారు. 2014లో అత్యధికంగా 7 సీట్లను దక్కించుకున్న బీజేపీ, 2019లో బలాన్ని మరింత పెంచుకుని 9 సీట్లు కొల్లగొట్టింది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన ఏజీపీ 3 చోట్ల, బోడోల్యాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) ఒక స్థానంలో పోటీ చేయగా, వాటికి ఒక్క సీటు కూడా రాలేదు. మరోపక్క, కాంగ్రెస్ ఒంటరి పోరు చేసి 3 చోట్ల విజయం సాధించింది. 2014లోనూ మూడే సీట్లు దక్కాయి. ఇక రాష్ట్రంలో మూడో అతిపెద్ద పార్టీగా నిలుస్తున్న ఆలిండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) 3 స్థానాల్లో పోటీ చేసి ఒక్క చోట విజేతగా నిలిచింది. 2014లో గెలిచిన 3 సీట్లలో రెండు కోల్పోయింది. మొత్తం 14 నియోజకవర్గాల్లో, 2 సీట్లను ఎస్టీలకు, 1 స్థానం ఎస్సీలకు కేటాయించారు.

బీజేపీ పాగా...

ఉత్తరాదిన గట్టి పట్టున్న కమలనాథులు ఈశాన్యంలో ఎలాగైనా పాగా వేయాలని 2009 నుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే అక్కడ బలమైన ప్రాంతీయ పార్టీగా ఉన్న ఏజీపీలోని కీలక నాయకుడు సర్బానంద సోనోవాల్‌ను 2011లో పార్టీలో చేర్చుకుని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. 2014లో సోనోవాల్ సారథ్యంలో అసోం లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొన్న కమలనాథులు బంపర్ ఫలితాలను సాధించారు. బీజేపీకి ఏకంగా 7 సీట్లు (2009లో 2 సీట్లే) లభించాయి. రాష్ట్రంలో అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ బలం 7 సీట్ల నుంచి 3 స్థానాలకు పడిపోయింది. మియా బెంగాలీ ముస్లింలకు దన్నుగా నిలుస్తున్న ఏఐయూడీఎఫ్ 2 స్థానాలను మెరుగుపరుచుకుని 3 చోట్ల విజేతగా నిలిచింది. ఇక, 2016 అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన ఏజీపీ, బీపీఎఫ్ దన్నుతో బరిలోకి దిగిన కాషాయ పార్టీ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. 126 అసెంబ్లీ సీట్లకు గాను 86 స్థానాలను ఖాతాలో వేసుకుంది. సోనోవాల్ ముఖ్యమంత్రిగా ఈశాన్య రాష్ట్రంలో మొదటి బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, అసోంలో పాగా వేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మరింత బలం పుంజుకుంది. ఎన్డీఏ 9 సీట్లను దక్కించుకుంది. ఇవన్నీ కూడా బీజేపీకే రావడం గమనార్హం. భాగస్వామ్య పక్షాలకు ఒక్క సీటూ రాలేదు. ఈ ఘన విజయం తర్వాత 2021 అసెంబ్లీ ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో బీజేపీ బరిలోకి దిగింది. కాంగ్రెస్ కూటమి భారీగా పుంజుకున్నప్పటికీ, మళ్లీ ఎన్డీఏ మెజారిటీ దక్కించుకుంది. అయితే, కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి జంప్ చేసిన హిమంత బిశ్వ శర్మకు కమలనాథులు సీఎం పగ్గాలు అప్పగించి, సోనోవాల్‌ను మళ్లీ కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కాగా, మోదీ ప్రభుత్వం రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. మౌలిక సదుపాయాలపై భారీగా వెచ్చించింది. దీన్నే ఇప్పుడు అక్కడ ప్రచారాస్త్రాలుగా చేసుకుంటోంది. మరోపక్క, ఇటీవల అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) కూడా ఎన్నికల్లో ప్రభావం చూపనుంది.

పట్టుకోసం కాంగ్రెస్ ప్రయత్నం...

స్టేట్ స్కాన్

రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ దశాబ్దకాలంగా తీవ్రంగా దెబ్బతింది. 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన దిగ్గజ నేత తరుణ్ గొగోయ్‌పై అసమ్మతి, హిమంత బిశ్వ శర్మ వంటి నేతలు పార్టీని వీడటంతో కష్టాలు చుట్టుముట్టాయి. దీంతో అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయాలను మూటగట్టుకుంది. అయితే, 2019లో ఎంపీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు లభించిన ఓట్లలో తేడా 0.61 శాతం మాత్రమే కావడం గమనార్హం. 2021 ఎన్నికల్లో తరుణ్ గొగోయ్ కుమారుడు గౌరవ్ గొగోయ్ సారథ్యంలో బరిలోకి దిగిన హస్తం పార్టీ భారీగా పుంజుకుంది. అంతక్రితం ఎన్నికలతో పోలిస్తే 24 సీట్లు మెరుగుపరుచుకుని 50 స్థానాల్లో విజయం సాధించింది. మళ్లీ బలమైన ప్రతిపక్షంగా ఆవిర్భవించింది. కాగా, అతిచిన్న వయస్సులో అసోం సీఎం పగ్గాలు చేపట్టిన ప్రఫుల్ల కుమార్ మహంతి (ఏజీపీ వ్యవస్థాపకుల్లో ఒకరు) వంటి నేతలు ఎన్డీఏతో జట్టుకట్టడం కూడా కాంగ్రెస్‌పై ప్రభావం చూపుతోంది. అయితే, ఈసారి ఇండియా కూటమితో బీజేపీని ఢీకొట్టడం ద్వారా మెజారిటీ స్థానాలను చేజిక్కించుకునే ప్రయత్నాల్లో ఉంది హస్తం పార్టీ. కాగా, సీఏఏ అంశంతో పాటు మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఇండియా కూటమి ప్రచారాస్త్రాలుగా మలచుకుంటోంది. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో అసోం ప్రభుత్వంపై, మోదీ సర్కారు హయాంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలను ఎక్కుపెట్టారు. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో మారణహోమానికి బీజేపీయే కారణమని కూడా ఇండియా కూటమి ప్రచారంలో హోరెత్తిస్తోంది.

కాంగ్రెస్ వల'సలసల'...

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ నేతల పార్టీ ఫిరాయింపులు, వలసలు కూడా జోరందుకుంటున్నాయి. తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ చంద్ర నారా రాజీనామా చేశారు. లఖీంపూర్ లోక్‌సభ సీటును తన భార్యకు ఇవ్వకపోవడమే దీనికి కారణం. రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రానా గోస్వామి కూడా బీజేపీలోకి జంప్ చేసిన సంగతి తెలిసిందే. శంకర్ ప్రసాద్ రాయ్, రతుల్ కుర్మి, కమలాఖ్య డే, బసంత దాస్ తదితర నాయకులు సైతం కాంగ్రెస్ నుంచి వలసబాట పట్టడం పార్టీని కలవరపెడుతోంది. కాగా, రాహుల్ గాంధీ అసోంలో ప్రచారానికి రావాలని కోరుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ స్టార్ క్యాంపెయినర్ హిమంత బిశ్వ శర్మ సిల్చార్ ఎన్నికల సభలో వ్యాఖ్యానించారు. అసలు రాహుల్‌ను ప్రధాని మోదీకి పోటీగా కూడా ఎద్దేవా చేశారు. రాహుల్ ప్రచారానికొస్తే బీజేపీకి లాభమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఖాళీ అవుతుందన్నారు. మరోపక్క, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా కూడా బీజేపీలో చేరబోతున్నారంటూ హిమంత బాంబు పేల్చారు. అయితే, దీన్ని బోరా ఖండించడమే కాకుండా, రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేయడం విశేషం.

– సాక్షి, నేషనల్ డెస్క్

గొగోయ్ వర్సెస్ గొగోయ్

జోర్హాట్ లోక్‌సభ నియోజకవర్గంలో ఇద్దరు గొగోయ్‌లు తలపడుతున్నారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం కోసం శ్రమిస్తున్న గౌరవ్ గొగోయ్... సిట్టింగ్ బీజేపీ ఎంపీ, తపన్ కుమార్ గొగోయ్ బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో గౌరవ్ కలియాబోర్ నుంచి ఎంపీగా గెలిచారు. కాగా, తాను 2 లక్షల ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్‌ను మట్టి కరిపిస్తానని తపన్ గొగోయ్ సవాలు విసిరారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని ఎన్నికల్లో బూచిగా చూపిస్తున్న ప్రతిపక్షాలను ఓటర్లు పట్టించుకోవడం లేదన్నారు. ప్రచారంలో దూసుకుపోతున్న గౌరవ్ గొగోయ్ కూడా గెలుపుపై ధీమాగా ఉన్నారు. తనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడుతున్న వారంతా ఓట్లేస్తే తపన్ ఖచ్చితంగా ఓడిపోతారని అంటున్నారు. గౌరవ్ తండ్రి, అసోం సీఎంగా సుదీర్ఘకాలం పని చేసిన తరుణ్ గొగోయ్‌కు జోర్హాట్ నియోజకవర్గం ఒకప్పుడు కంచుకోటగా ఉండేది. జోర్హాట్ ఓటర్లతో ఈ అనుబంధాన్ని గుర్తు చేయడంతో పాటు యువ ఓటర్లపై గౌరవ్ ఎక్కువగా దృష్టి పెడుతున్నారు.

సర్వేలు ఏమంటున్నాయి...

ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిగా పోటీ చేస్తున్న బీజేపీ 11 సీట్లలో అభ్యర్థులను ప్రకటించింది. ఇక ఏజీపీకి 2 సీట్లు, యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (యూపీపీఎల్)కు 1 సీటు ఇచ్చింది. ఇటీవల వెలువడిన పలు సర్వేలు ఎన్డీఏ 12 సీట్లను (బీజేపీ 10, ఏజీపీ 1, యూపీపీఎల్ 1) దక్కించుకుంటుందని అంచనా వేశాయి. కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్‌లకు చెరొక స్థానం రావచ్చని అంటున్నాయి.



ఎన్నికల తేదీలు
ఏప్రిల్ 19, 26; మే 7

న్యూ లుక్...



ఎన్నికల విచిత్రం

ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్‌లో శనివారం జరిగిన భారీ రోడ్‌షోలో ప్రధాని మోదీ ఇలా కొత్తగా కన్పించారు. తలమీద కాషాయ టోపీ, చేతిలో కమలం గుర్తు. రోడ్డుకు ఇరువైపులా బారులుతీరిన బీజేపీ శ్రేణులు 'మోదీ న్యూలుక్' చూసి రెట్టింపు ఉత్సాహంతో నీరాజనం పలికారు.

ఎలక్షన్ బీట్

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ భావజాలం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగ్రహం

షహరాన్‌పూర్/అజ్మీర్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో స్వాతంత్ర్య ఉద్యమం నాటి ముస్లిం లీగ్ భావజాలాన్ని, ఆలోచనా విధానాన్ని పోలి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. కాంగ్రెస్, ముస్లిం లీగ్ ఒక్కటేనని పరోక్షంగా తేల్చిచెప్పారు. స్వాతంత్ర్య పోరాటం నాటి కాంగ్రెస్ పార్టీ కొన్ని దశాబ్దాల క్రితమే అంతరించిపోయిందని చెప్పారు. మహాత్మా గాంధీతోపాటు ఎందరో మహామహులకు కాంగ్రెస్‌తో అనుబంధం ఉండేదని గుర్తుచేశారు. ఇప్పుడు మిగిలిపోయిన కాంగ్రెస్‌కు దేశ ప్రయోజనాల పట్ల ఒక విధానం, అభివృద్ధి పట్ల ఒక విజన్ లేవని ఆక్షేపించారు. ఆ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను పరిశీలిస్తే ప్రజల ఆశలు, ఆకాంక్షల నుంచి కాంగ్రెస్ పూర్తిగా దూరమైనట్లు తెలుస్తోందన్నారు. శనివారం ఉత్తరప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్‌లో 'ఇద్దరు బాలలు' అనే సినిమా గత ఎన్నికల్లో దారుణంగా పరాజయం పాలైందని, అయినా ఈ ఎన్నికల్లో రీరిలీజ్ చేస్తున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌పై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థులు గంటకొకరు మారిపోతున్నారని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ వారసత్వ, అవినీతి పార్టీ

కాంగ్రెస్ లూటీ దుకాణాన్ని తాను మూసివేశానని, అందుకే ఆ పార్టీ ఆందోళన చెందుతోందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నికల్లో నెగ్గడానికి కాకుండా అవినీతిపరులను కాపాడడానికి కాంగ్రెస్ ర్యాలీలు, సభలు నిర్వహిస్తోందని మండిపడ్డారు. శనివారం రాజస్తాన్‌లోని అజ్మీర్‌లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ముమ్మాటికీ వారసత్వ, అవినీతి పార్టీ అని ధ్వజమెత్తారు. ఆ పార్టీకి విలువలు, సిద్ధాంతాలు లేవన్నారు.

దేశ గౌరవం ధ్వంసం: సోనియా



జైపూర్: దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వంసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఆరోపించారు. కుట్రలు కుతంత్రాలు, బెదిరింపులతో ప్రతిపక్ష నాయకులను బీజేపీలో చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. శనివారం రాజస్తాన్‌లోని జైపూర్‌లో ఎన్నికల ప్రచార సభలో ఆమె ప్రసంగించారు. గత పదేళ్ల ఎన్డీయే పాలనలో ఒరిగిందేమీ లేదని అన్నారు. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం, అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయని చెప్పారు. నేడు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో చిక్కుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు విధ్వంసానికి గురవుతున్నాయని తెలిపారు. ఎన్డీయే పాలనలో రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంకుశ పాలనలను సహించే ప్రసక్తే లేదని, తగిన బుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ దేశం ఏ ఒక్కరి సొత్తు కాదని, ఇది ప్రజలందరికీ చెందుతుందని పేర్కొన్నారు.

'గ్యారంటీ'ని దొంగిలించిన మోదీ: ఖర్గే

అబద్ధాల నాయకుడు నరేంద్ర మోదీ అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. 'గ్యారంటీ' అనే పదాన్ని కాంగ్రెస్ నుంచి మోదీ దొంగిలించారని చెప్పారు. అవినీతిపరులు బీజేపీలో చేరగానే పరిశుద్ధులుగా మారిపోతున్నారని ప్రియాంకాగాంధీ వాద్రా ఎద్దేవా చేశారు.

అమేథీ నుంచి రాబర్ట్ వాద్రా..?


సాక్షి, న్యూఢిల్లీ: గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ నియోజకవర్గం నుంచి అగ్రనేత ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా రాజకీయ అరంగేట్రం చేసే అవకాశాలున్నాయని ఏఐసీసీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనికి తగ్గట్టుగా అమేథీ ప్రజలు తనను కోరుకుంటే ఎంపీగా ప్రాతినిధ్యం వహించేందుకు సిద్ధమని ఆయన ఇటీవల చేసిన ప్రకటన ఈ తరహా ప్రచారానికి బలాన్నిస్తోంది. దీనికి తోడు ప్రస్తుతం అమేథీ ఎంపీగా ఉన్న కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఉద్దేశించి, 'ఆమె వల్ల అమేథీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆమెను ఎన్నుకోవడం ద్వారా తప్పు చేశామని నమ్ముతున్నారు' అంటూ విమర్శలు సంధించడంతో వాద్రా పోటీ ఖాయమని ఏఐసీసీ వర్గాలంటున్నాయి.

ఉత్తమ ఫినిషర్ రాహుల్: రాజ్‌నాథ్

భోపాల్: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెణుకులు విసిరారు. క్రికెట్‌లో మహేంద్ర ధోనీ మాదిరిగానే దేశ రాజకీయాలకు ఉత్తమ ఫినిషర్ రాహుల్ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లోని సిద్ధిలో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ ప్రసంగించారు. ఒకప్పుడు దేశ రాజకీయాలను శాసించిన కాంగ్రెస్ పార్టీ అధికారం నేడు ఏవో రెండు మూడు చిన్న రాష్ట్రాలకు పరిమితం కావడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇందుకు కారణాలను ఆయన వివరిస్తూ..క్రికెట్‌లో బెస్ట్ ఫినిషర్ ఎవరని ప్రశ్నించగా జనం 'ధోనీ'అని సమాధానమిచ్చారు. భారత రాజకీయాల్లో బెస్ట్ ఫినిషర్ ఎవరని నన్ను ఎవరైనా అడిగితే రాహుల్ గాంధీ అనే బదులిస్తాను. ఎందుకంటే, ఆయన హయాంలోనే కీలక నేతలెందరో ఆ పార్టీని వీడారు'అంటూ రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు.

మ్యాచ్ ఫిక్సింగ్ అంటారని..

కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన భార్యను వదిలి వెళ్లిన బీఎస్పీ ఎంపీ అభ్యర్థి



బాలాఘాట్: అనుభా ముంజారే మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే. ఈమె భర్త కంకర్ ముంజారే గతంలో ఎమ్మెల్యే, ఎంపీగా ఎన్నికయ్యారు. తాజాగా బాలాఘాట్ లోక్‌సభ స్థానానికి బీఎస్పీ అభ్యర్థి. తామిద్దరి మధ్య సిద్ధాంత వైరుధ్యాలు ఉన్నందున ఒకే ఇంట్లో ఉండలేకపోతున్నానంటూ కంకర్ ముంజారే ఓ విచిత్ర నిర్ణయం తీసుకున్నారు. 'భిన్న సిద్ధాంతాలు కలిగిన పార్టీల్లో కొనసాగుతూ ఇద్దరం ఒకే చోట ఉంటే మ్యాచ్ ఫిక్సింగ్ అని అందరూ మమ్మల్ని అనుమానిస్తారు. అందుకే శుక్రవారం నుంచి వేరే చోట ఓ గుడిసెలో ఉంటున్నాను. ఎన్నికల పోలింగ్ రోజున ఏప్రిల్ 19వ తేదీన తిరిగి మా ఇంటికి వెళ్తా'అని ఆయన తెలిపారు. భర్త నిర్ణయం తనను బాధిస్తోందని అనుభ చెప్పారు. 'గతంలో ఆయన గోండ్వానా గణతంత్ర పార్టీ తరఫున పారస్‌వాడ స్థానానికి, నేను బాలాఘాట్‌లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసినప్పుడు కూడా ఒకే ఇంట్లో ఉన్నాం. పెళ్లైనప్పటి నుంచి 33 ఏళ్లుగా కుమారుడితోపాటు కలిసే సంతోషంగా ఉంటున్నాం'అని ఆమె అన్నారు. కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారంలో భర్త కంకర్‌పై విమర్శలు చేయబోనన్నారు. కాగా, 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బాలాఘాట్‌లో బీజేపీ సీనియర్ నేత గౌరీశంకర్ బిసెన్‌పై అనుభా ముంజారే ఘన విజయం సాధించారు.

మనీశ్ సిసోడియా కస్టడీ పొడిగింపు

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు సీబీఐ ప్రత్యేక కోర్టు జ్యుడీషియల్ కస్టడీకి పొడిగించింది. కస్టడీ గడువు ముగియడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)అధికారులు ఆయన్ను శనివారం ఢిల్లీలోని ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. ఈనెల 18వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరీ బవేజా తీర్పు ఇచ్చారు. గత ఏడాది ఫిబ్రవరి 26వ తేదీ నుంచి మనీశ్ సిసోడియా జైలులోనే ఉన్నారు.

సిరియాలో బాంబు పేలి.. ఏడుగురు చిన్నారులు మృతి

డెమాస్కస్: సిరియాలో కల్లోలిత దరా ప్రావిన్స్‌లో రోడ్డు పక్కన అమర్చిన బాంబు పేలిన ఘటనలో ఏడుగురు చిన్నారులు చనిపోగా మరో ఇద్దరు గాయపడ్డారు. బాంబు పేలుడుకు బాధ్యులెవరో తెలియాల్సి ఉంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు దరా ప్రావిన్స్‌లో జరిగిన వివిధ ఘటనల్లో 100 మందికి పైగా చనిపోయారు. ఇజ్రాయెల్ ఆక్రమిత గొలాన్ హైట్స్, జోర్డాన్‌కు మధ్యలో దరా ప్రావిన్స్ ప్రాంతముంది. సిరియాలో 2011లో అంతర్యుద్ధానికి బీజం పడిందిక్కడే.

రష్యా క్షిపణి దాడుల్లో 8 మంది మృతి

కీవ్: ఉక్రెయిన్‌లోని రెండో అతిపెద్ద నగరం ఖార్కివ్‌పైకి రష్యా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. శుక్రవారం రాత్రి నుంచి జరిపిన దాడుల్లో 8 మంది చనిపోగా మరో 12 మంది గాయపడ్డారు. రష్యా 32 ఇరాన్ తయారీ షహీద్ డ్రోన్లను, ఆరు క్షిపణులను ప్రయోగించగా 28 డ్రోన్లను, 3 క్రూయిజ్ మిస్సైళ్లను కూల్చివేశామని ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. తాజా దాడులపై రష్యా మిలటరీ ఎటువంటి ప్రకటనా చేయలేదు.

సార్వత్రిక ఎన్నికలపై చైనా గురి

ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఎత్తుగడ
- కృత్రిమ మేధతో తప్పుడు సమాచారం సృష్టి
- సైబర్ గ్రూప్‌లకు చైనా ప్రభుత్వం అండదండలు
- మైక్రోసాఫ్ట్ 'థ్రెట్ ఇంటెలిజెన్స్' అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ: భారత్‌లో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలపై చైనా సైబర్ గ్రూప్‌లు గురిపెట్టాయని అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం 'మైక్రోసాఫ్ట్' ఒక నివేదికలో వెల్లడించింది. సొంత ప్రయోజనాలు నెరవేర్చుకోవడమే లక్ష్యంగా తప్పుడు సమాచారంతో ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి చైనా ప్రభుత్వం ఇలాంటి గ్రూప్‌లకు అండగా నిలుస్తోందని స్పష్టం చేసింది. ఇతర దేశాల్లో ఎన్నికల విషయంలో చైనా అనుసరిస్తున్న ఎత్తుగడలపై మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'థ్రెట్ ఇంటెలిజెన్స్' అధ్యయనం నిర్వహించింది. తప్పుడు సమాచారాన్ని విస్తృతంగా వ్యాప్తిలోకి తీసుకురావడం ద్వారా ప్రజాభిప్రాయాన్ని మార్చడానికి కృత్రిమ మేధ(ఏఐ)తో యాంకర్లను, మీమ్స్, ఆడియోలు, వీడియోలను సృష్టించి, సోషల్ మీడియాలో పోస్టు చేసే అవకాశం ఉన్నట్లు మైక్రోసాఫ్ట్ తెలియజేసింది. కొన్ని నెలల క్రితం జరిగిన తైవాన్ పార్లమెంట్ ఎన్నికల్లో చైనా సైబర్ గ్రూప్‌లు క్రియాశీలకంగా పని చేశాయని వెల్లడించింది. వీటికి చైనా మిత్రదేశమైన ఉత్తర కొరియా కూడా మద్దతిస్తోందని పేర్కొంది. అయితే, కృత్రిమ మేధ సాయంతో సృష్టించిన సమాచారంతో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశాలు స్వల్పమేనని తేల్చిచెప్పింది.

- చైనాకు చెందిన ఫ్లాక్స్ టైఫూన్ అనే సైబర్ కంపెనీ ఇండియా ఎన్నికలపై దృష్టి పెట్టిందని మైక్రోసాఫ్ట్ నివేదిక స్పష్టం చేసింది. ఈ కంపెనీ ప్రధానంగా టెలికమ్యూనికేషన్ల వ్యవస్థపై దాడులు చేస్తూ ఉంటుంది.
- భారత ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంఓ)తోపాటు కేంద్ర హోంశాఖ కార్యాలయం, రిలయన్స్, ఎయిర్ ఇండియా వంటి కార్పొరేట్ సంస్థల ఆఫీసులను టార్గెట్ చేశామని చైనా ప్రభుత్వంతో సంబంధాలున్న ఓ హ్యాకింగ్ గ్రూప్ ఫిబ్రవరిలో బహిరంగంగా ప్రకటించింది.
- భారత ప్రభుత్వానికి చెందిన 95.2 గిగాబైట్ల ఇమ్మిగ్రేషన్ డేటాలోకి హ్యాకర్లు చొరబడినట్లు 'వాషింగ్టన్ పోస్టు' పత్రిక అధ్యయనంలో వెల్లడయ్యింది. లీక్ చేసిన ఫైళ్లను హ్యాకర్లు గిట్‌హబ్ అనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు.
- మయన్మార్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న అశాంతికి, సంక్షోభానికి భారత్, అమెరికా బాధ్యత వహించాలంటూ చైనా కమ్యూనిస్టు పార్టీ మద్దతున్న స్టార్మ్–1376 అనే సైబర్ కంపెనీ మాండరిన్, ఇంగ్లిష్ భాషల్లో ఏఐతో ఇటీవల వీడియోలు సృష్టించింది.
- మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత నెలలో సమావేశమయ్యారు. కృత్రిమ మేధతో తలెత్తుతున్న ముప్పు, ఏఐతో సృష్టిస్తున్న డీప్‌ఫేక్ కంటెంట్‌పై చర్చించారు.
- కేవలం ఇండియా మాత్రమే కాదు, త్వరలో జరుగనున్న అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికలపైనా చైనా సైబర్ సంస్థలు దృష్టి పెట్టాయని మైక్రోసాఫ్ట్ గుర్తించింది.


పేరు జాన్ ఆల్ఫ్రెడ్ టిన్నిస్‌వుడ్. ఇంగ్లండ్‌కు చెందిన ఈయన వయస్సు 111 ఏళ్లు. వెనెజులాకు చెందిన జువాన్ విసెంట్ పెరెడ్ 114 ఏళ్ల వయస్సులో ఇటీవల చనిపోవడంతో ప్రపంచంలోనే అత్యంత వృద్ధుడిగా గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో తాజాగా టిన్నిస్‌వుడ్ చోటు సంపాదించారు.

బెంగాల్‌లో ఎన్‌ఐఏ అధికారులపై దాడి

న్యూఢిల్లీ/బలూర్‌ఘాట్(పశ్చిమబెంగాల్): 2022 పేలుడు ఘటనలో ఇద్దరు కీలక కుట్రధారులను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఏ) శనివారం అదుపులోకి తీసుకుంది. ఈ సందర్భంగా స్థానికులు జరిపిన దాడిలో ఒక అధికారి గాయపడ్డారు. ఎన్‌ఐఏ ప్రతినిధి ఒకరు ఢిల్లీలో మీడియాకు ఈ విషయం వెల్లడించారు. 'బెంగాల్‌లోని భూపతినగర్ 2022 డిసెంబర్‌లో చోటుచేసుకున్న పేలుడు కేసులో కీలక పురోగతి సాధించాం. ముగ్గురి మృతికి కారణమైన అప్పటి ఘటనకు కీలక కుట్రదారులైన బలాయి చరణ మైతీ, మనోబ్రత జనాల కోసం తూర్పు మిడ్నాపూర్ జిల్లాలో ఐదు ప్రాంతాల్లో సోదాలు జరిపాం. స్థానికుల తీవ్ర ప్రతిఘటన నడుమ వారిద్దరినీ అరెస్ట్ చేశాం. స్థానికుల దాడిలో ఒక అధికారి గాయపడ్డారు. ఎన్‌ఐఏకి చెందిన ఒక వాహనం ధ్వంసమైంది. ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం'అని ఆయన వివరించారు. మైతీ, జనా అనే వారు స్థానికంగా భయోత్పాతం సృష్టించేందుకు నాటుబాంబులు తయారు చేసి, పేల్చారని ఆయన తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి రాష్ట్ర పోలీసులు అప్పట్లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కానీ, పేలుడు పదార్థాల చట్టాన్ని అందులో చేర్చలేదు. దీనిపై దాఖలైన రిట్ పిటిషన్ మేరకు కలకత్తా హైకోర్టు కేసును ఎన్‌ఐఏకి అప్పగించింది.

సీరియస్‌గానే తీసుకుంటాం: గవర్నర్

ఎన్‌ఐఏ అధికారులపై దాడి అత్యంత తీవ్రమైన అంశమని బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ పేర్కొన్నారు. దీనిని అంతే తీవ్రంగా ఎదుర్కొంటామన్నారు. 'దర్యాప్తు విభాగాల అధికారులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలు ఎవరికీ మంచిది కాదు. ఇటువంటి గూండాయిజాన్ని అనుమతించబోం. కఠినంగా వ్యవహరిస్తాం'అని మీడియాతో అన్నారు.

మరోదారి లేకే గ్రామస్తుల దాడి: సీఎం మమతా బెనర్జీ

భూపతిపూర్‌లో ఎన్‌ఐఏ అధికారులపై స్థానికుల దాడిని సీఎం మమత సమర్థించారు. శనివారం వేకువజామున ఒక్కసారిగా ఇళ్లలోకి దూరి దాడి చేయడంతోనే స్థానిక మహిళలు ఆత్మరక్షణ కోసం ప్రతిదాడికి దిగారని ఆమె అన్నారు. 2022నాటి ఘటనను ఆమె బాణసంచా పేలుడుగా అభివర్ణించారు.

ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి

మృతుల్లో ఒకరు భూపాలపల్లి జిల్లా వాసి

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధి పూజారి కాంకేర్– నంబి సమీపాన కర్రెగుట్టల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ, గ్రేహౌండ్స్ పోలీసు బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా శనివారం తెల్లవారుజామున కర్రెగుట్ట అడవుల్లో బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల నడుమ గంటసేపు ఎదురుకాల్పులు కొనసాగాయి. అనంతరం ఆ ప్రాంతంలో గాలించగా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఒక ఏకే–47, ఒక మెషీన్‌గన్, ఒక 12 బోర్ తుపాకీతో పాటు పెద్ద మొత్తంలో మందుగుండు సామగ్రి, ఔషధాలు, నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఒకరిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంకుష్‌పూర్ గ్రామానికి చెందిన అన్నె సంతోష్ అలియాస్ శ్రీధర్ అలియాస్ సాగర్‌గా గుర్తించారు. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడైన(ఎస్‌సీఎం) సాగర్.. సెంట్రల్ రీజియన్ కమాండ్(సీఈసీ)కు డిప్యూటీగా వ్యవహరిస్తున్నాడు. ఇతనిపై రూ.25 లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. మిగతా ఇద్దరినీ గుర్తించాల్సి ఉంది.

బీజేపీపైనా చర్యలు తీసుకోండి

ఈసీని డిమాండ్ చేసిన ఢిల్లీ మంత్రి అతిశి



న్యూఢిల్లీ: మనీ లాండరింగ్ ఆరోపణలపై బీజేపీ నేతలపైనా చర్యలు తీసుకోవాలని ఢిల్లీ మంత్రి అతిశి శనివారం ఎన్నికల కమిషన్(ఈసీ)ని డిమాండ్ చేశారు. బీజేపీ కనుసన్నల్లో ఈసీ పనిచేస్తోందని శనివారం ఆమె మీడియా సమావేశంలో ఆరోపించారు. బీజేపీలో చేరడమో, ఈడీ అరెస్టును ఎదుర్కోవడమో తేల్చుకోవాలంటూ ఆ పార్టీ నేత ఒకరు తనను బెదిరించారంటూ అతిశి చేసిన ఆరోపణలపై ఈసీ ఆమెకు శుక్రవారం నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. 'మద్యం కుంభకోణంలో డబ్బు చేతులు మారిందనేందుకు ఎలాంటి ఆధారాలు దొరకనప్పటికీ కేవలం అనుమానంతోనే ఆప్ నేతలు సంజయ్ సింగ్, మనీశ్ సిసోడియా, సీఎం కేజ్రీవాల్‌లను ఈడీ అరెస్ట్ చేసింది. ఈ కుంభకోణంలో నిందితుడొకరు బీజేపీకి కోట్లాది రూపాయలను ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అందజేసినట్లు ఆధారాలున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదు'అని ఆమె ప్రశ్నించారు.

సాక్షి కరీంనగర్

ఆదివారం । 7 ఏప్రిల్ । 2024



ఎవరికోసం బతకాలె బిడ్డా..

హుజూరాబాద్‌లో మొరం టిప్పర్ బోల్తాపడి ముగ్గురు మృతిచెందిన ఘటనలో ఆయా కుటుంబాల్లో విషాదం అలుముకుంది. పిల్లల మృతితో కన్నీరుమున్నీరయ్యారు. 8లో▸

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ ఆది(సా॥)	సహర్ సోమ(ఉ॥)
కరీంనగర్	6.28	4.35
పెద్దపల్లి	6.35	4.42
రాజన్న సిరిసిల్ల	6.35	4.43
జగిత్యాల	6.35	4.42

గరిష్ఠం/కనిష్ఠం
41.0/27.0

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. పగలు ఎండగా ఉంటుంది. వడగాడ్పులు వీచే అవకాశం ఉంది. రాత్రి చల్లగా ఉంటుంది.

నాడు జలకళ.. నేడు వెలవెల



నాడు: గతేడాది ఏప్రిల్‌లో గంగమ్మ ఆలయానికి సమీపంలో మా'నీరు'



నేడు: ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆలయానికి దూరంగా మా'నీరు'

గతేడాది ఏప్రిల్‌లో నగర శివారులోని లోయర్ మానేరు డ్యాంలో పుష్కలంగా నీరు ఉండేది. పది టీఎంసీలకు పైగా నీరు ఉండడంతో డ్యాం సమీపంలో ఉన్న గంగమ్మ ఆలయాన్ని మానీటి అలలు తాకుతూ ఉండేవి. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో మానేరు డ్యాంలో నీటిమట్టం తగ్గుతోంది. నాలుగు టీఎంసీల నీరు ఉండగా.. డ్యాం నీరు ఆలయానికి ఆమడదూరం వెళ్లిపోయింది. నీరులేక వెలవెలబోతోంది. - సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్



నాడు: గతేడాది ఏప్రిల్‌లో ఎత్తిపోస్తున్న రెండు బాహుబలి మోటార్లు



నేడు: ఈ ఏడాది ఏప్రిల్‌లో మోటార్ల పరిస్థితి ఇదీ..

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రామడుగు మండలం లక్ష్మీపూర్ వద్ద నిర్మించిన గాయత్రీ పంప్‌హౌస్ నుంచి గతేడాది ఏప్రిల్‌లో నీటిని ఎత్తిపోశారు. ప్రాజెక్టు పరిధిలో రెండు బాహుబలి మోటార్ల ద్వారా నీటిని మిడ్‌మానేరుకు తరలించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో మోటార్లు నడవకపోగా.. నీటిని ఎత్తిపోయడం లేదు. ఫలితంగా ప్రస్తుతం వరదకాలువ వట్టిపోయి, మిడ్‌మానేరు వెలవెలబోతోంది. - సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్

లాభం లేని సాగు

- పెట్టుబడికి సరిపోని దిగుబడి
- కర్షకులకు సాగునీటి కొరత ఎఫెక్ట్
- మరోవైపు ఉష్ణోగ్రతల ప్రభావం
- అన్నదాత శ్రమకు విలువేదీ..?
- వచ్చే పంట రాబడిలో మిగులెంత?

కరీంనగర్ అర్బన్:

రైతన్నకు ఏటా నిర్వేదమే. పంట పండించే కర్షకునికి కన్నీళ్లు మిగిలితే ధరలు నిర్ణయించే వ్యాపారులు ఏటా ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. చి'వరి' తడికి సాగునీరు లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. ఉష్ణోగ్రతలు గరిష్టస్థాయికి చేరుతుండగా.. అత్యవసర పరిస్థితుల్లో భూగర్భజలాలు అడుగంటడం దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. లాభాలు దేవుడెరుగు పెట్టిన పెట్టుబడి వస్తే అదే మేలన్నది కర్షకుల నోట వినిపిస్తున్న మాట. ధాన్యం చేతికందే వేళ సాగునీరు లేక తాలుగా మారగా.. పత్తి పంటకు అకాల వర్షాలు, ఆందోళనకర ఉష్ణోగ్రతలతో మక్కగింజ గట్టిదనం లేకపోగా పంట వట్టిపోయింది. వెరసి ఏ పంట చూసినా ఏమున్నది గర్వకారణమన్నట్లుగా ప్రస్తుత దుస్థితికి అద్దం పడుతోంది.

అయ్యో.. అన్నదాత

జిల్లాకు వ్యవసాయమే జీవనాధారం. ప్రస్తుత యాసంగిలో ఒక్కోరైతు ఎకరం నుంచి 10ఎకరాల వరకు సాగుచేయగా అసలు సమయంలో సాగునీరు అందక పంట ఎండిపోయింది. కాలువల ద్వారా సాగుచేసే రైతులకు చి'వరి'కి తడందక పంట చేతికందే దశలో వట్టిపోయింది. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, రామడుగు, గంగాధర, మానకొండూరు, శంకరపట్నం, జమ్మికుంట, మానకొండూరు, గన్నేరువరం, ఇల్లందకుంట తదితర మండలాల్లో దాదాపు అంతటా ఇదే పరిస్థితి. ఇక పత్తిది విరుద్ధ పరిస్థితి. ఎడతెరిపిలేని వర్షాలు, డ్రైస్పెల్స్‌తో తెగుళ్ల సోకగా దిగుబడి గణనీయంగా తగ్గింది. జిల్లాలో ఎర్రనేలలే అధికం కాగా మొక్కజొన్నకు నాలుగు రోజులకోసారి నీరందించాలి. అటు వరిని ఇటు మక్కను కాపాడుకోలేకపోవడంతో దిగుబడి తగ్గింది. దీనికి తోడు ఎండవేడికి గింజ గట్టిదనం కోల్పోగా 35క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా 25–28క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది.



కరీంనగర్ రూరల్ మండలంలో ఎండిపోయిన వరిపొలంలో దిగాలుగా కూర్చున్న రైతు

వరే ఎందుకేస్తున్నారంటే

జిల్లాలో వరి పంటనే ప్రధానవనరుగా ఎందుకు మారిందనేది పాలకులు, అధికార యంత్రాంగం ఆలోచించాల్సిన అవసరం అత్యవసరం. ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుండగా మద్దతు ధర కచ్చితంగా అందుతోంది. ఇతర పంటలకు అలాంటి పరిస్థితి ఉందా..? పేరుకే మద్దతు ధరలు మార్కెట్‌కు వెళితే తూకంలో కోత.. నగదులో కోత.. మద్దతు ధరకు తక్కువగా ఖరీదు. ఇలాంటప్పుడు వేరే పంటలు ఎలా వేస్తామని అన్నదాతల వాదన.

జిల్లాలో సాగు విస్తీర్ణం:	3.38లక్షల ఎకరాలు
సాగైన వరి:	2,66,293 ఎకరాలు
మొక్కజొన్న:	25,164 ఎకరాలు
పత్తి:	73,034 ఎకరాలు

మద్దతు ధర

వరి:	2,203
మొక్కజొన్న:	2,090
పత్తి:	7,020

పెట్టుబడులు.. రాబడి ఇలా

(ఎకరాకు రూ.లల్లో)

పని	మొక్కజొన్న	వరి	పత్తి
విత్తనాలు	3,000	3,200	3,800
దుక్కికి	3,000	5,000	4,000
అడుగుమందు	8,000	7,000	1,0000
పురుగుమందులు	2,000	5,000	5,000
కలుపు	3,000	3,000	3,000
పంట వేయడానికి	2,400	4,000	2,200
పంట కోయడానికి	3,400	4,000	10,000
పంటగా మారడానికి	15,000	00	00
ఇతరత్రా ఖర్చులు	1,000	1,000	2,000
మొత్తంగా పెట్టుబడి	40,800	32,200	40,000
దిగుబడి	25క్వింటాళ్లు	28క్వింటాళ్లు	8క్వింటాళ్లు
క్వింటాల్ ధర(ఓపెన్)	2,090	2,203	7,000
మొత్తం	52,250	61,684	56,000
మిగులు	11,450	29,484	16,000

(రైతు శ్రమకు మిగులు లెక్కిస్తే నెలకు జీతంలా రూ.3వేలు– 5వేలు మాత్రమే)

దిగుబడి బాగా తగ్గింది



గతంలో 40క్వింటాళ్ల వరకు ధాన్యం పండించాను. ఎన్నడూ లేని విధంగా ఈ యాసంగి దెబ్బతీసింది. రెండెకరాల్లో వరి నాట్లు వేసిన నుంచి ఇబ్బందులే. మొలకను కాపాడుకోవడం నుంచి తెగుళ్ల నివారణకు గతానికి మించి ఖర్చు చేశాం. సాగునీరు కరవవడంతో పావు వంతు ఎండిపోయింది. ఎకరాన 20క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. – మల్లేశం, రైతు, కొత్తపల్లి

ఇలాగైతే కష్టం



మక్క పంట వేస్తే ఏం మిగలలే. మా రెక్కల కష్టానికి కూడా ఫలితం లేదు. మూడెకరాల్లో మక్క వేస్తే 61క్వింటాళ్లు వచ్చింది. గతంలో 35క్వింటాళ్లకు పైగా రాగా ఈ సారి 20క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. పెట్టుబడి మాత్రమే వచ్చింది. – మల్లవ్వ, బొమ్మకల్, కరీంనగర్ రూరల్

ప్రభుత్వమే ఆదుకోవాలి



పత్తి పంట వేస్తే ఇతర పంట పండించలేం. ఏడాదిలో ఇదొకటే పంట. రెండున్నర ఎకరాల్లో పత్తి వేస్తే ఎర్రబొమ్మిడి రోగంతో ఎకరాన 6క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. పెట్టిన పెట్టుబడి వరకే దిగుబడి రాగా మా శ్రమ ఉత్తదే. – కొమురయ్య, రైతు, మానకొండూరు



చేనేతమగ్గంపై చిత్రాలు నేస్తున్న కూరపాటి శ్రీనివాస్

చేనేతపై అపు'రూపాలు'

సిరిసిల్ల: కుంచెతో పేపర్‌పై చిత్రాలు వేయడం ఓ కళ.. వృత్తిలోనే నూతనత్వం తీసుకొచ్చేందుకు చేనేత మగ్గాన్నే కాన్వాస్‌గా చేసుకోవడం మరో కళ. ఈ చేనేత కళారంగంలో సిరిసిల్లకు చెందిన కూరపాటి శ్రీనివాస్ తన ప్రతిభతో అద్భుత చిత్రాలు వేస్తున్నారు. జీవకళ ఉట్టిపడేలా దారంపోగులతో చిత్రాలు వేస్తూ అబ్బురపరుస్తున్నారు. గత ముప్పై ఏళ్లుగా తన కళతో పలువురి ప్రముఖుల చిత్రాలను వేస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. చేనేతకళాకారుడు కూరపాటి శ్రీనివాస్‌పై ఈవారం ప్రత్యేక కథనం. 8లో▸

న్యూస్‌రీల్

నేడు హైకోర్టు జడ్జి రాక



కరీంనగర్‌క్రైం: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈవీ.వేణుగోపాల్ ఆదివారం కరీంనగర్‌కు రానున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.30 గంటలకు మంకమ్మతోటలోని ఆయన నివాసానికి చేరుకుంటారు. అనంతరం విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు తల్లి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత తిరిగి హైదరాబాద్ వెళ్లిపోతారు.

'కేసీఆర్ అసమర్థ పనులతోనే ఈ దుస్థితి'



కరీంనగర్ కార్పొరేషన్: రాష్ట్రంలో ప్రస్తుత దుస్థితికి కేసీఆర్ అసమర్థ పనులే కారణమని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం నగరంలోని సిటీకాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ.. కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టును ముంచిందే కేసీఆర్ అని ఆరోపించారు. కేసీఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన...బండెడు ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఆరునెలలక్రితం జిల్లాలో వడగళ్ల వానలకు పంటలు దెబ్బతింటే ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ఎకరానికి పది వేలు నష్టపరిహారం ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రైతుదీక్షను ఈ పరిస్థితికి కారణమైన కేసీఆర్ నివాసం ముందు చేయాలన్నారు. అంత పెద్ద ప్రాజెక్టు కుంగి పోతే ఇసుక బస్తాలు వేస్తే ఆగుతుందనడం కేసీఆర్ ఆలోచన ధోరణిని తెలియజేస్తుందన్నారు. నాయకులు చెర్ల పద్మ, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, వాడె వెంకటరెడ్డి, రాజేశ్వరరెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సలీముద్దీన్, దన్ను సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ పార్లమెంట్ సమావేశం

కరీంనగర్: చింతకుంటలోని దాసరి విజయ గార్డెన్స్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ.రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, వొడితల సతీశ్‌కుమార్, సుంకె రవిశంకర్ తదితరులు హాజరవుతారన్నారు.

రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్



రైతుదీక్షలో మాట్లాడుతున్న కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పాల్గొన్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

- రూ.500 బోనస్, రూ.25,000 పంట నష్ట పరిహారం ఇవ్వాల్సిందే
- ఎమ్మెల్యే గంగుల, ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్: అధికారంలోకి రామనుకొని, పీసీసీ అధ్యక్షుడి హోదాలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డగోలు అబద్ధాలు చెప్పాడని,అధికారంలోకి వచ్చాక రైతుల నోట్లో మట్టికొడుతున్నారని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కరీంనగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు శనివారం ఎమ్మెల్యే గంగుల నివాసంలో కరీంనగర్ నియోజకవర్గస్థాయి రైతు నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వారి బతుకులు ఆగమయ్యాయన్నారు. సాగునీరు లేక ఎండిన పంటలకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ25,000 పరిహారం, యాసంగి వరికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన రెండ్రోజుల్లోనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదన్నారు. కాంగ్రెస్ అసమర్థత కారణంగానే ప్రాజెక్టుల్లో నీళ్ల అడుగంటి, పంటలు ఎండిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుబాట తప్పదని, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా విడిచిపెట్టేది లేదన్నారు. మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, రవీందర్‌సింగ్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ.రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, పొన్నం అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు రైతులిప్పుడు గుర్తుకొచ్చారా..?

- కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాల్సిందే
- నేతన్నలకు మద్దతుగా 10న సిరిసిల్లలో 'దీక్ష'
- బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎంపీ సంజయ్‌కుమార్

కరీంనగర్‌టౌన్: 'కేసీఆర్ మళ్లీ తన భాషను మొదలు పెట్టారు. తెలంగాణ ఈరోజు అధోగతి పాలుకావడానికి ఆ భాషే కారణం. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించి లబ్ధి పొందాలని చూస్తున్నాడు' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఎంపీ కార్యాలయంలో మాట్లాడుతూ.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులెందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో 11వేల మందికి పైగా రైతులు చనిపోతే ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని పేర్కొన్నారు. లక్ష రుణమాఫీ అమలు చేయలేదన్నారు. కౌలు రైతులకు నయా పైసా సాయం చేయలేదన్నారు. వ్యవసాయ కూలీల ఊసే ఎత్తలేదని, ప్రజలు ఛీకొట్టాక ఇప్పుడు ప్రజల్లోకి వచ్చి మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. శుక్రవారం మొగ్దుంపూర్ వచ్చిన కేసీఆర్ పంట తీవ్రంగా నష్టపోయిన చర్లబూత్కూర్, ఎలబోతారం, ఇరుకుల్ల, చామనపల్లి గ్రామాల్లో, ఇల్లంతకుంట, వీణవంక సహా అనేక మండలాల్లోని రైతులను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గతేడాది వడగండ్ల వానలతో పంటనష్టం జరిగిన రామడుగు మండలం లక్ష్మీపూర్‌కు వచ్చి ఎకరాకు రూ.10 వేలు విడుదల చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పిన కేసీఆర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆరే సిరిసిల్ల నేతన్నల ప్రస్తుత దుస్థితికి కారణమన్నారు. బతుకమ్మ చీరలు ఉత్పత్తి చేసినందుకు రూ.270 కోట్లు ప్రభుత్వం బకాయిపడితే, కేసీఆర్ నయా పైసా విడుదల చేయకుండా వారి ఆకలి చావులకు కారణమయ్యాడని మండిపడ్డారు. సిరిసిల్లలో నేత కార్మికుడు సిరిపురం లక్ష్మీనారాయణ ఉపాధి లేక శనివారం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని నేతన్నల దుస్థితికి నిరసనగా, వారిని ఆదుకోవాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 10న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిరిసిల్లో దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, డి.శంకర్, గుగ్గిళ్లపు రమేశ్ పాల్గొన్నారు.

8 నుంచి చైత్ర మాస వసంతోత్సవాలు



అమ్మవారు

విద్యానగర్: కరీంనగర్ మండలం నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో ఈ నెల 8 నుండి 17 వరకు వసంతోత్సవాలు జరుగుతాయని ఆలయ ధర్మాధికారి, వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ తెలిపారు. 8న దుర్గాభవానీ అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం,ధ్వజారోహణం,9న ఉగాది సందర్భంగా విశేష అలంకరణ. పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. నవరాత్రుల్లో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం విశేష హారతి, పూజలు జరుగుతాయని తెలిపారు. 17న చండీహోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు.

'అంబులెన్స్ డ్రైవర్ల కమీషన్లపై దృష్టిపెట్టాలి'

కరీంనగర్‌టౌన్: ప్రైవేటు ఆసుపత్రులు అంబులెన్స్ డ్రైవర్లతో కలిసి జరిపేపుతున్న కమీషన్ల దందాపై దృష్టి సారించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి మహేందర్, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్ డిమాండ్ చేశారు. ఓ అంబులెన్స్ డ్రైవర్ కమీషన్ల కోసం చేసిన నిర్లక్ష్యం వల్ల మంచిర్యాలకు చెందిన మ్యాదరి సింధుజ మరణించిందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల యజమానులు అంబులెన్స్ డ్రైవర్లకు 25 నుంచి 30 శాతం వరకు కమీషన్లు ముట్టజెబుతుండడంతో పేషెంట్లను సంతలో వస్తువుల్లాగా ఆసుపత్రులకు తీసుకువస్తున్నారని వెల్లడించారు. ఈక్రమంలోనే కరీంనగర్ కోర్టు చౌరస్తాలో ఉన్న ఆస్పత్రికి సింధుజాను తీసుకురాగా సరైన వైద్యం అందక మృతిచెందిందని వెల్లడించారు. ఇప్పటికైనా ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు వాడాల్సిన అంబులెన్స్‌లను కమీషన్ల కోసం వాడకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

అమ్మ ఆదర్శ కమిటీలతో అభివృద్ధి



కరీంనగర్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు చిత్తశుద్ధితో పనిచేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శనివారం కరీంనగర్ మండల పరిషత్తు సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ కమిటీల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు స్వశక్తి మహిళా సంఘాల సభ్యులతో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు, వీవో సంయుక్త బ్యాంకుఖాతాను తీసుకోవాలని సూచించారు. కనీస సౌకర్యాలకు అవసరమైన పనులను రెండు రోజుల్లో ఏఈ గుర్తించి అంచనాలను రూపొందించాలని సూచించారు. ఎంపీడీవో సంజీవ్‌రావు, ఎంఈవో మధుసూదనచారి, ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా తనిఖీ

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలో ఇబ్బంది లేకుండా తాగునీరు సరఫరా చేసేందుకు తీసుకుంటున్న చర్యలను శనివారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తనిఖీ చేశారు. ఎల్ ఎండీ, ఫిల్టర్‌బెడ్‌లను సందర్శించి బూస్టర్ పంప్‌లను పరిశీలించారు. అదనంగా బూస్టర్ పంప్‌ను వినియోగించేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తుండడంతో, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. నగరపాలకసంస్థ కమిషనర్ బి.శ్రీనివాస్, ఈఈ మహేందర్, డీఈ లచ్చిరెడ్డి ఉన్నారు.

నేడు ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష

సప్తగిరికాలనీ(కరీంనగర్): జిల్లాలోని పదకొండు ఆదర్శ పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరంలో ఆరోతరగతి ప్రవేశాలకు ఆదివారం పరీక్ష జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్.జనార్దన్‌రావు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. ఇందుకోసం జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, 2,234 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరగనుందని, 13 కేంద్రాల్లో మొత్తం 1,399 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. హాల్ టికెట్‌లో ఏవైనా తప్పులుంటే, తగు ఆధారాలతో పరీక్ష కేంద్రంలో తెలియజేస్తే సరిచేస్తారని అన్నారు. హాల్ టికెట్లో ఫొటో ప్రింట్ రానట్లయితే పాస్‌పోర్ట్ సైజు ఫొటో జతచేస్తూ, వారి గుర్తింపు ఆధారాలతో కేంద్రంలో ఇస్తే పరీక్షకు అనుమతిస్తామని డీఈవో పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సప్తగిరికాలనీ(కరీంనగర్): తెలంగాణ ప్రభుత్వం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణసంస్థలో మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు 2024–2025 ఏడాదికి అర్హత గల వారినుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలు బాలికలు, తల్లి లేదా తండ్రి కోల్పోయినవారు, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు, దివ్యాంగ బాలికలు అర్హులని పేర్కొన్నారు. ప్రతీకోర్సులో 60 సీట్లకు గాను మొత్తం 240 సీట్లలో 70శాతం సీట్లు అనాథ బాలికలు, తల్లి లేదా తండ్రి కోల్పోయిన నిరుపేద బాలికలు, అక్రమ రవాణా బాధిత బాలికలకు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. వీరు పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ఎంపికైన వారికి ఉచిత విద్య,వసతి కల్పించబడుతుందని పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు దరఖాస్తు ఫారం కోసం బాల రక్షా భవన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కరీంనగర్ కార్యాలయంలో సంప్రదించాలని, ఈ నెల 15లోపు దరఖాస్తులు అందజేయాలని, వివరాలకు 83329 87862 నంబరును సంప్రదించాలన్నారు.

చేనేతపై అపు'రూపాలు'


- సిరిసిల్ల నేత కార్మికుడి కళాసృష్టి
- దారం పోగులతో అద్భుత చిత్రాలు
- మగ్గంపైనే అనేక రూపాలు
- ఆకట్టుకుంటున్న కూరపాటి శ్రీనివాస్ ఆవిష్కరణలు

సండే స్పెషల్



వైఎస్సార్‌కు ఆయన చిత్రపటాన్ని అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు (ఫైల్)







వై.ఎస్.విజయమ్మ, చాగంటి కోటేశ్వర్‌రావు తదితరుల చిత్రాలు

సిరిసిల్ల: అగ్గిపెట్టెలో ఇమిడే చీరలు నేసి చేనేత కళా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన సిరిసిల్ల చేనేత కారులు మగ్గంపై అద్భుతచిత్రాలను నేస్తూ అబ్బుర పరుస్తున్నారు. కుంచెతో రంగులద్దుతూ చిత్రాలు వేయడం సహజం. మగ్గంపైనే దారం పోగులతో జీవం ఉట్టిపడేలా చిత్రాలను ఆవిష్కరిస్తున్నారు సిరిసిల్లకు చెందిన నేతకళాకారుడు కూరపాటి శ్రీనివాస్(64). మగ్గంపై శ్రీనివాస్ నేసిన చిత్రాలు అంతర్జాతీయంగా గుర్తింపు సాధించాయి. వందలాది చిత్రాలకు ప్రాణం పోస్తున్న కళాకారుడు కూరపాటి శ్రీనివాస్ చిత్రరాజసాలపై ప్రత్యేక కథనం..

వలస కథ.. ఆయన వ్యథ

సిరిసిల్లకు చెందిన శ్రీనివాస్ కులవృత్తి చేనేతను నమ్ముకొని జీవిస్తున్నారు. ఆ వృత్తిలో డిజైన్ మాస్టర్‌గా ఉంటూ.. మగ్గంపై అద్భుత చిత్రాలకు ప్రాణం పోస్తున్నారు. పొట్టచేత పట్టుకొని అందరి కార్మికుల్లాగే సిరిసిల్ల నుంచి మహారాష్ట్రలోని భీవండికి ముప్పై ఏళ్ల కిందటే వలస వెళ్లాడు. అక్కడే డిజైన్ మాస్టర్‌గా మగ్గంపై చేనేత కళారూపాలను ఆవిష్కరించాడు. ఈక్రమంలోనే షోలాపూర్ వెళ్లి పాతికేళ్లుగా అనేక మంది ప్రముఖుల చిత్రాలను మగ్గంపై నేసి గుర్తింపు సాధించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు జగన్‌మోహన్ రెడ్డి, రాజారెడ్డి, విజయమ్మ చిత్రపటాలతోపాటు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, సోనియాగాంధీ, జార్జిబుష్, బిల్‌క్లింటన్, జేఆర్డీ టాటా, షీలాదీక్షిత్, వాజ్‌పేయి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, నిజామాబాద్ మాజీ ఎంపీ కవిత, సంగీత దర్శకుడు ఘంటశాల వంటి వారి వందలాది చిత్రాలను వేశారు. హైదరాబాద్ అసెంబ్లీ ముందు ఉన్న మహాత్ముడి చిత్రపటాన్ని అచ్చం జీవకళ ఉట్టిపడేలా మగ్గంపై నేశారు. ఒక్కో చిత్రపటం తయారీకి పక్షం రోజుల వరకు మగ్గంపై శ్రమిస్తారు. ఒక్క పోగు మారిపోయినా ముఖ కవళికలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటి అరుదైన రంగంలో జీవకళ ఉండే చిత్రాలను నేస్తున్నారు శ్రీనివాస్. ఆయన సృష్టించిన చిత్రాలు ఒక్కొక్కటి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు ఉంటాయి. ఆర్థికంగా ఆటుపోట్లను ఎదుర్కొంటున్న శ్రీనివాస్ ఈ రంగాన్ని నమ్ముకొని ముందుకుసాగుతున్నారు.

లండన్‌లోనూ మన చిత్రం

లండన్‌లోని చర్చిలో శ్రీనివాస్ చిత్రపటానికి చోటు దక్కింది. గోవాలోని ఓ మిత్రుడి ద్వారా లండన్ చర్చి ఫాదర్ జాన్సన్ ప్రత్యేక ఆసక్తితో క్రీస్తుతో సహా పదమూడు మంది చిత్రాలతో మగ్గంపై నేసిన చివరివిందు చిత్రాన్ని నేయించారు. తొంభై అంగుళాల పొడవు, యాభై అంగుళాల వెడల్పుతో ఈ కళాఖండాన్ని శ్రీనివాస్ రూపొందించారు. ఈ చిత్రం లండన్ చర్చిలో ప్రదర్శనకు ఉంచారు. సామాజికాంశాలపైన శ్రీనివాస్ చిత్రాలు వేస్తున్నారు. ఇంట్లో పెద్దలు చనిపోయినప్పుడు వారి జ్ఞాపకార్థం చేనేత మగ్గంపై శ్రీనివాస్‌తో చిత్రాలు నేయించుకుంటున్నారు. సిరిసిల్లతోపాటు వివిధ ప్రాంతాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. రిలయన్స్ అధినేత ధీరూభాయ్ అంబాని చిత్రాన్ని ఆయన తనయుడు ముఖేశ్ అంబానికి అందించారు.

కొత్త తరం రావడం లేదు



చేనేత మగ్గంపై అనేక చిత్రాలను నేశాను. చేనేత కళ అంతరించి పోతుంది. ఈ రంగంలోకి కొత్తతరం రావడం లేదు. సిరిసిల్ల చేనేత వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు మగ్గంపై చిత్రాలు నేసే కళను శిక్షణ ఇవ్వాలని ఉంది. ఇందు కోసం సిరిసిల్లలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలనుకుంటున్నాను. ప్రభుత్వపరంగా సహకారం లభిస్తే ఔత్సాహిక యువకులకు శిక్షణ ఇస్తాను. ఇప్పటి వరకు నేను నేసిన చిత్రాలతో ఓ ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఉంది. **– కూరపాటి శ్రీనివాస్, చిత్రకారుడు**

ఎవరి కోసం బతకాలె బిడ్డా..

- మొరం టిప్పర్ బోల్తాపడి అన్నాచెల్లెలు, పెద్దనాన్న కూతురు మృతి
- ఆనందంగా గడిపి.. అంతలోనే మృత్యుఒడికి
- మృతులు ఒకే కుటుంబానికి చెందినవారు
- మిన్నంటిన రోదనలు.. రెండు గ్రామాల్లో విషాదం



రోదిస్తున్న విజయ్, వర్ష తల్లి రేణుక, బంధువులు



విజయ్ (ఫైల్)



వర్ష (ఫైల్)



సింధూజ (ఫైల్)

హుజూరాబాద్: 'అవ్వ మేము బాగా చదువుకుంటాం. మీకు కష్టాలు రాకుండా చూసుకుంటాం. మా కోసం మీరు ఎంతో కష్టపడుతున్నారు. కూలీ పనులు చేసి చదివిస్తున్నారు. మంచి ఉద్యోగాలు సాధించి కంటికి రెప్పలా చూసుకుంటాం'.. అని విజయ్, వర్ష చెప్పిన మాటలు తలుచుకుంటూ తల్లి రేణుక, తండ్రి వీరస్వామి విలపించిన తీరు కంటతడిపెట్టించాయి. 'ఇంకెవరి కోసం బతకాలె బిడ్డా' అంటూ గుండెలవిసేలా రోదించారు. వీరస్వామి రైస్ మిల్లు హమాలీ కార్మికునిగా, రేణుక కూలీ పనులు చేస్తూ బిడ్డ, కొడుకును చదివిస్తున్నారు. కాగా సింధూజ వీరస్వామి అన్న కూతురు. చేతికి అందివచ్చిన కన్న బిడ్డలు బోనాల పండుగ రోజు ఒకేసారి మృతిచెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

ఆనందం.. అంతలోనే విషాదం

బోనాల పండుగ కావడంతో అన్నాచెల్లెలు, వారి అక్క కుటుంబ సభ్యులు, బంధువులతో సందడి చేశారు. కులదేవత పండుగ సందర్భంగా పెద్దలు చేసే ఆచార వ్యవహారాలను అర్ధరాత్రి వరకు తిలకించారు. కొద్ది నిమిషాలైతే ఇల్లు చేరుకునే వారు. కానీ మృత్యువు టిప్పర్ రూపంలో వచ్చి ముగ్గురి ప్రాణాలను బలిగొంది. అప్పటివరకు ఆనందంగా ఉన్న వారి కుటుంబంలో ఒక్కసారిగా విషాదం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు.. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధి బోర్నపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి బోనాల జాతర జరుగుతోంది. శుక్రవారం అర్ధరాత్రి అదే గ్రామానికి చెందిన గంట విజయ్(17), వర్ష(15), సింధూజ(18) జాతర నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా సైదాపూర్ మండలం గొడిశాల నుంచి హుజూరాబాద్ వస్తున్న మట్టి టిప్పర్‌ను చూసి భయంతో మూలమలుపు వద్ద ఆగారు. టిప్పర్ వేగంగా వచ్చి వారు ఆగిన చోట ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో టిప్పర్‌లో ఉన్న మట్టి వర్ష, విజయ్, సింధూజపై పడింది. గమనించిన గ్రామస్తులు వెంటనే మట్టిని తొలగించి వర్షను బయటకు తీసి 108లో హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మట్టిలో కూరుకుపోయిన విజయ్, సింధూజను జేసీబీ సాయంతో బయటకు తీయగా అప్పటికే మృతిచెందారు.

మృతులు సొంత అన్నదమ్ముల పిల్లలు

బోర్నపల్లికి చెందిన గంట రేణుక– వీరస్వామి దంపతులకు విజయ్, వర్ష సంతానం. విజయ్ ఇంటర్ మొదటి సంవత్సరం, వర్ష పదో తరగతి చదువుతున్నారు. అలాగే సింధూజ వీరస్వామి అన్న గంట శ్రీకాంత్ కూతురు. ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది. కాగా శ్రీకాంత్ ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సింధూజ అమ్మమ్మ గ్రామం హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్‌లో తల్లితో కలిసి ఉంటోంది. బోనాల పండుగకు రావాలని సింధూజకు తాత ఫోన్ చేసి చెప్పడంతో ఇక్కడికి వచ్చింది. ఆమెకు తమ్ముడు హర్షిత్, తల్లి ఉన్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పసి బాలుడిని చిదిమేసిన ఆటో



సుదన్వా మృతదేహం

కోరుట్ల: ఇంట్లో అమ్మ బట్టలు ఉతుకుతుంటే.. నీళ్ల పడతానంటూ అప్పటివరకు ఆడుకున్న ఆ 16 నెలల పసిబిడ్డ రోడ్డుపైకి వెళ్లి ఆటో కింద పడి మృతి చెందడం కోరుట్లలోని అంబేద్కర్‌నగర్‌లో విషాదం నింపింది. అంబేద్కర్‌నగర్‌లో నివాసముండే పొట్ట రిషేందర్, అపూర్వ దంపతులకు కుమారుడు సుధన్వా (16నెలలు) ఉన్నాడు. శనివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో అపూర్వ ఇంట్లో బట్టలు ఉతుకుండగా..ఆమెతోపాటు నీటిలో ఆడుకున్న సధన్వా చుట్టుపక్కల పిల్లలు కనిపించేసరికి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అదే సమయంలో వాటర్ క్యాన్లు సరాఫరా చేసే ఆటో రోడ్డుపైకి వచ్చింది. వాటర్ క్యాన్లు అక్కడే ఉన్న ఓ ఇంట్లో వేసి ఆటోను రివర్స్ చేస్తున్న క్రమంలో సుధన్వా వెనక టైర్ల కింద పడటంతో అక్కడిక్కడే మృతిచెందాడు. కొడుకు మృతితో తల్లిదండ్రులు బోరున విలపించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కిరణ్ తెలిపారు.

అభిలాష్ మృతిపై విచారణ జరపండి

- సీపీకి జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ సాగర్‌రావు ఫిర్యాదు

తిమ్మాపూర్(మానకొండూర్): తిమ్మాపూర్ పరిధిలోని జ్యోతిష్మతి కళాశాల డిప్లొమా విద్యార్థి అభిలాష్ మృతిపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఆ విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు కోరారు. ఈ ఘటన వెనక ఎవరున్నా కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీ అభిషేక్ మహంతికి శనివారం ఫిర్యాదు చేశారు. కుమారుడి మృతితో తల్లడిల్లుతున్న ఆ తల్లిదండ్రులను తప్పుడు కథనాలతో కొందరు మరింత క్షోభ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి మృతిని రా జకీయం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని లోకల్ పత్రికలు, యూట్యూబ్ చానళ్లు తమ కళాశాలలను బద్నాం చేసేందుకు తమ వివరణ తీసుకోకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా వార్తలు రాస్తున్నాయని, పలువురు సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. తాము కూడా వారికి లీగల్ నోటీసులు పంపిస్తామన్నారు. అభిషేక్ ఫోన్ కాల్ డేటా ఆధారంగా విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు.

క్లుప్తంగా

11 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం



రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న సీఎస్ అధికారులు

రామగుండం: అంతర్గాం మండలం టీటీఎస్ అంతర్గాంలో శనివారం సివిల్ సప్లయ్ అధికారులు సోదాలు చేశార. పెద్దపల్లి సివిల్ సప్లయ్ ఇన్‌స్పెక్టర్ పెంచాల మల్లికార్జున్‌రావు, మంథని సివిల్ సప్లయ్ ఇన్‌స్పెక్టర్ ఐత శ్రీనివాస్ సంయుక్తంగా జరిపిన ఈ సోదాల్లో 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వలు గుర్తించారు. ఈమేరకు బాధ్యుడైన బూజ్య స్వామినాథన్ నుంచి బియ్యం స్వాధీనం చేసుకొని 6ఏ కేసు నమోదు చేశారు. బియ్యం నిల్వలను పెద్దపల్లికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

బాలిక కిడ్నాప్ కేసులో నలుగురి అరెస్ట్

జగిత్యాలక్రైం: బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నలుగురిని శనివారం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాలు.. హైదరాబాద్‌కు చెందిన ఓ బాలికకు జగిత్యాల, మెట్‌పల్లికి చెందిన ఇద్దరు మహిళలతో పాటు, ఇద్దరు వ్యక్తులు మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేశారు. పోలీసులు కిడ్నాప్‌ను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వాగులో పడి వలస కూలీ మృతి

మెట్‌పల్లిరూరల్(కోరుట్ల): మెట్‌పల్లి మండలం చౌలమద్ది పెద్దవాగులో పడి వలసకూలీ మృతిచెందాడు. ఎస్సై చిరంజీవి వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా భీమారం మండలం బురుగుపల్లి గ్రామానికి చెందిన మామిడి పోచయ్య(49) చౌలమద్ది పెద్దవాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులకు వచ్చాడు. శుక్రవారం వాగువద్దకు స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడు. శనివారం మృతదేహాన్ని వాగు నుంచి బయటికీ తీసి మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఏసికోనిగుట్ట కాలనీలో హమాలీ..

కోరుట్ల: కోరుట్ల పట్టణం ఏసికొనిగుట్ట కాలనీలో నివాసముండే హమాలీ మేరూర్వార్ రాంచందర్ (30) శుక్రవారం రాత్రి పడుకుని తెల్లారేసరికి చనిపోయి ఉండటంతో తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ తెలిపారు. వివరాలు.. రాంచందర్, అతడి భార్య అనురాధ, కుమారుడితో కలిసి ఏసికొనిగుట్ట కాలనీలో ఉంటున్నారు. శుక్రవారం రాత్రి ఎప్పటిలాగే పడుకున్న అతడు తెల్లారేసరికి మృతిచెంది ఉండడంతో అతడి భార్య అనురాధ ఉదయం అత్త పార్వతికి విషయం చెప్పింది. పోలీసులకు సమాచారం అందడంతో విచారణ జరిపారు. రాంచందర్ మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని, నిద్రలో గుండెపోటుతో మృతి చెంది ఉండొచ్చని తల్లి పార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఓసీపీ–3లో బ్లాస్టింగ్.. ఆపరేటర్‌కు తీవ్రగాయాలు



కార్మికుడిని పరామర్శిస్తున్న రాజరత్నం

గోదావరిఖని: ఓసీపీ–3 ఫేజ్–1లో శేషుకుమార్ అనే ఆపరేటర్ గాయాలపాలయ్యాడు. శుక్రవారం రాత్రి షిఫ్టులో షావల్ ద్వారా పెద్దబండ(బోల్డర్)ను డంపర్‌లో వేయడంతో డంపర్ క్యాబిన్ ప్రాంతం భారీ కుదుపునకు లోనైంది. డంపర్‌లో ఉన్న ఆపరేటర్ శేషుకుమార్ గాయపడ్డాడు. అతడిని సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ తీసుకెళ్లాలని వైద్యులు రెఫర్ చేశారు. బ్లాస్టింగ్ సరిగా నిర్వహించకపోవడంతోనే ఈపరిస్థితి ఏర్పడిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. మరో రెండు డంపర్లలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. ఈవిషయంలో సరైన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

తరచూ ప్రమాదాలు..

రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3లోలో బ్లాసింగ్ సరిగా నిర్వహించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఉత్పత్తి, ఉత్పాదకత కోసం ఉరుకులు పరుగులు పెట్టిస్తున్న అధికారులు.. బ్లాస్టింగ్ నిర్వహణలో కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదని, ఫలితంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు అంటున్నారు.

కార్మికుడికి అస్వస్థత

సింగరేణి రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3 ఫేజ్–2లో జనరల్ మజ్దూర్ కార్మికుడు యు.రవి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పనిస్థిలంలో పడిపోయిన రవిని.. తొలుత డిస్పెన్సరీకి తరలించి చికిత్స చేయించారు. అనంతరం ఉన్నత వైద్యం కోసం సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కార్మికుడిని ఏఐటీయూసీ నాయకుడు రాజరత్నం పరామర్శించారు.

అధికారుల నిర్లక్ష్యమే..

అధికారుల నిర్లక్ష్యంతోనే ఓబీలో బోల్డర్‌లు వస్తున్నాయి. గతంలో అనేకసార్లు వారికి చెప్పినా.. పట్టించుకోవడం లేదు. డంపర్లు పాడై సుమారు రూ.20లక్షల వరకు నష్టం వాటిల్లింది. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. **– కొత్త సత్యనారాయణరెడ్డి, ఐఎన్‌టీయూసీ ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు**

బస్టాండ్‌లో చోరీపై విచారణ

జగిత్యాలక్రైం: జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్‌లో చోరీ ఘటనపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మెట్‌పల్లికి చెందిన మంగారాణి బ్యాగులోంచి 15 తులాల బంగారు ఆభరణాలను దొంగలు చోరీ చేయగా, నిందితులను గుర్తించేందుకు పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. బస్సు ఎక్కుతున్న సమయంలో ఒకరిద్దరు అనుమానితులను సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించి వారి కోసం గాలిస్తున్నారు. దీంతో పాటు, టవర్‌సర్కిల్ ప్రాంతంలో పోలీసుల పేరుతో గుగ్గిళ్ల చంద్రమౌళి అనే వృద్ధుని వద్ద 20 గ్రాముల బంగారం చోరీ చేసిన ఆగంతకుల కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు.

వివాహిత అదృశ్యం



మనీషా

కొత్తపల్లి(కరీంనగర్): కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి రేకుర్తి గ్రామానికి చెందిన వివాహిత బిజిలి మనీషా (25) ఈ నెల 4 నుంచి అదృశ్యమైనట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. మనీషాకు రేకుర్తికి చెందిన బిజిలి సదానందంతో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. ఈ నెల 3న భర్తతో గొడవపడి బంధువుల ఇంటికి వెళ్లి ఆ రాత్రి అక్కడే ఉండి మరుసటి రోజు అత్తగారింటికి వెళ్తానని చెప్పి కనిపించకుండా పోయింది. వివాహిత తండ్రి నరేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

హార్వెస్టర్ దగ్ధం



కథలాపూర్(వేములవాడ): మండలంలోని భూషణరావుపేట శివారులో వరి పంట కోస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి హార్వెస్టర్ దగ్ధమైంది. గ్రామానికి చెందిన బైరి రవి తన హార్వెస్టర్‌తో ఓ రైతు పొలాన్ని కోస్తున్నాడు. పొలంలో కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లను గమనించలేదు. వైర్లు హార్వెస్టర్‌కు తగిలి మంటలు అంటుకున్నాయి. ఆర్పేందుకు రైతులు ప్రయత్నించినా ఫలితం లేదు. వెంటనే మెట్‌పల్లిలోని అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు మంటలను ఆర్పారు. ప్రమాదంలో రూ.4లక్షలు నష్టం వాటిల్లినట్లు ఫైర్ అధికారి మల్లికార్జున్ యాదవ్ పేర్కొన్నారు. ఎస్సై నవీన్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ జమీల్‌పాషా సంఘటనస్థలాన్ని పరిశీలించారు. వేలాడుతున్న వైర్లను సరిచేయాలని, బాధితుడిని ఆదుకోవాలని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి కోరారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి



గంగాధర్(ఫైల్)

సుల్తానాబాద్‌రూరల్(పెద్దపల్లి): సుల్తానాబాద్ మండలం మియ్యాపూర్ గ్రామానికి చెందిన దొడ్ల గంగాధర్(30) విద్యుదాఘాతంతో మృతిచెందాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్, కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. దొడ్ల రాజయ్య–లక్ష్మి దంపతులకు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు గంగాధర్ అదే గ్రామానికి చెందిన పెద్దపల్లి రాజేశం వద్ద పాలేరుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రాజయ్యకు చెందిన పొలం వద్ద ఇంటి నిర్మాణం చేపట్టారు. అక్కడికి శనివారం ఇటుకల లోడ్‌తో వ్యాన్ వచ్చింది. వ్యాన్‌ను రివర్స్ తీస్తుండగా డ్రైవర్‌కు గంగాధర్ సూచనలు ఇస్తున్న క్రమంలో వాహనానికి పైన ఉన్న 11కేవీ వైర్లు తగిలి విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌తో గంగాధర్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఘటన స్థలాన్ని సీఐ సుబ్బారెడ్డి సందర్శించారు.

శివపల్లిలో బాలింత..



కీర్తి మృతదేహం

ఎలిగేడు(పెద్దపల్లి): బాత్రూమ్‌లోకి వెళ్లిన బాలింత విద్యుదాఘాతంతో దుర్మరణం చెందింది. ఈ ఘటన తన తల్లిగారు ఇల్లు ఎలిగేడు మండలం శివపల్లిలో జరిగింది. జూలపల్లి ఎస్సై శ్రీధర్ కథనం ప్రకారం.. శివపల్లి గ్రామానికి చెందిన ఊట్ల పరమేశ్వరి–వెంకటేశం దంపతుల చిన్న కుమార్తె గద్దె కీర్తి(31)కి రామగుండంకు చెందిన స్వాగత్‌తో 2021లో వివాహమైంది. వృత్తిరీత్యా కీర్తి, ఆమె భర్త హైదరాబాద్‌లో ఉంటున్నారు. కీర్తికి 15రోజుల క్రితం పాప పుట్టగా, పుట్టినిల్లు శివపల్లికి వచ్చింది. శుక్రవారం రాత్రి కీర్తి ఇంటి పక్కనే ఉన్న బాత్రూమ్‌లోకి వెళ్లింది. కాసేపటికే పెద్ద శబ్దం రావడంతో తల్లిదండ్రులు వెంటనే అటుగా వెళ్తున్న నాంపల్లి ప్రశాంత్ సాయంతో బాత్రూమ్ తలుపు పగులగొట్టి లోనికి వెళ్లి చూడగా కీర్తికి కరెంట్‌షాక్ తగిలి కిందపడి ఉంది. తలకు బలమైన గాయమై రక్తం కారుతుండడంతో వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతురాలికి 15రోజుల పాప ఉంది. పాపను చూసి గ్రామస్తులు, బంధువులు కంటతడి పెట్టారు.

చులకనగా మాట్లాడుతున్నాడని చంపేశాడు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నాగేంద్రచారి, పక్కన సీఐ శ్రీనివాస్, ఎస్సై అంజయ్య

వేములవాడ: నలుగురిలో చులకనగా మాట్లాడిన సిర్రం మహేశ్‌ను దర్ర తిరుపతి సిమెంట్‌రాయితో దాడి చేసి హతమార్చినట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. శనివారం హత్య వివరాలు వెల్లడించారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్‌కు చెందిన సిర్రం మహేశ్‌కు 12 ఏళ్ల క్రితం పద్మతో వివాహమైంది. వీరికి ఇద్దరు కూతుళ్లు. మూడేళ్ల క్రితం భార్యాభర్తల మధ్య గొడవలతో విడిపోయారు. ఏడాది క్రితం నుంచి వేములవాడలోని భగవంతరావునగర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ బిల్డింగ్ మేస్త్రీల దగ్గర కూలీ పని చేస్తూ జీవిస్తున్నాడు. ఈక్రమంలో అతడికి భార్యతో గొడవపడి ఒంటరి జీవితం గడుపుతున్న దర్ర తిరుపతి పరిచయమయ్యాడు. ఇద్దరూ కలిసి మేస్త్రీల వద్ద పని చేసుకుంటూ ఒకే రూమ్‌లో ఉన్నారు. కాగా నాలుగు నెలల నుంచి తిరుపతి కిరాయి డబ్బులు ఇవ్వడం లేదని, ఫ్రీగా ఉంటున్నాడని తరచూ సూటిపోటి మాటలతో వేధించాడు. అంతేకాకుండా రూమ్ శుభ్రంగా ఉంచడని, తాగుడు ఎక్కువ అవుతుందని, రూమ్ లోనుంచి గెంటేస్తే ఫుట్‌పాత్‌పై బతకాల్సి వస్తుందని నిత్యం మానసికంగా వేధించసాగాడు. ఇవన్నీ తిరుపతి మనసులో పెట్టుకొని మహేశ్‌ను చంపాలని ప్లాన్ వేశాడు. ఈనెల 1న రాత్రి తిరుపతి రూమ్‌కి వెళ్లి మహేశ్‌కు బాగా మద్యం తాగించి మత్తులోకి జారుకోగానే సిమెంట్ బండరాయితో తలపై బాది హతమార్చాడు. నిందితుడిని చెక్కపల్లిరోడ్డులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వివరించారు. సమావేశంలో టౌన్ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, ఎస్సై అంజయ్య ఉన్నారు.

క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు శ్రావణి

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం ఎలబోతారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు లంక శ్రావణి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఏ రజిత, సీసీ కనుకయ్యలతో పాటు రైతు, హమాలీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కరాటే బెల్టులు ప్రదానం



కరాటే బెల్టులు సాధించిన విద్యార్థులు

కొత్తపల్లి: ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్‌లోని వికాస్ హైస్కూల్ విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ పోటీలు నిర్వహించి శనివారం బెల్టులు ప్రదానం చేశారు. సుమారు 60 మంది విద్యార్థులకు వివిధ గ్రేడ్‌ల బెల్టులను ఏఎస్పై రాంమూర్తి, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, అడ్వకేట్స్ సుంకె దేవకిషన్, జంగ శ్రీనివాస్ యాదవ్, కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వసంత్ కుమార్‌లు అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాచమల్ల శారద శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ బుర్ర ప్రవీణ్‌కుమార్, శరత్, వైష్ణవి, అనూష, సందీప్, వైష్ణవి, నిఖిల్, శ్రీనిత, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు

కరీంనగర్‌క్రైం: నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురికి కరీంనగర్ కోర్టు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ కరీం ఉల్లా ఖాన్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 21 మందిని శనివారం కోర్టులో హాజరుపర్చగా ఒకరికి ఏడు రోజులు, ఇద్దరికి ఐదు రోజుల జైలు, రూ.6,500 జరిమానా విధించారన్నారు. మిగిలిన 18 మందికి రూ.31,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు సీఐ తెలిపారు.

పవర్‌కట్ ప్రాంతాలు

కొత్తపల్లి: కరీంనగర్‌లో విద్యుత్ మరమ్మతు పనులు చేపడుతున్నందున ఆదివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు 11కేవీ భగత్‌నగర్ ఫీడర్ పరిధిలోని భగత్‌నగర్, శివాలయం, పెద్దమ్మగుడి, వెంకటేశ్వరకాలనీ, విఘ్నేశ్వరకాలనీ, ఫకీరువాడ, ఎర్రగుట్ట, వాసుదేవ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్–1 ఏడీఈ ఎస్.నరేందర్ తెలిపారు. అదేవిధంగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు కొనసాగుతున్నందున ఉదయం 8 నుంచి 10 గంటల వరకు 11 కేవీ ఏపీహెచ్‌బీ ఫీడర్ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, విట్స్ కళాశాల, వారాహ స్వామి ఆలయంతో పాటు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు 11కేవీ అల్కాపురి ఫీడర్ పరిధిలోని హనుమాన్‌నగర్, గణేశ్‌నగర్ బైపాస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ పేర్కొన్నారు.

హరిత కాలనీలు

- మండు వేసవిలో ఉపశమనం
- చిరునామా చిక్కులు తొలగేలా బోర్డులు
- ఇంటి నంబర్ల వారీగా వివరాల ప్రదర్శన
- నగరంలో ఆదర్శంగా నిలుస్తున్న కాలనీలు



కరీంనగర్ అర్బన్: మండు వేసవిలో ఒకింత ఉపశమనం ఈ కాలనీల సొంతం. కాంక్రీట్‌గా మారిన నగరంలో పచ్చదనానికి కేరాఫ్‌గా నిలుస్తున్నాయి. హరితహారం కార్యక్రమానికి ముందే కాలనీల అభివృద్ధి పేరిట కమిటీలు ఏర్పాటు చేసి పిచ్చిమొక్కలను తొలగించారు. కాలనీల వెంట మొక్కలు నాటగా ప్రస్తుతం వృక్షాలుగా ఎంతోమందికి నీడనిస్తున్నాయి. సాయంత్రం వేళలో చిన్నారులు, వృద్ధులకు ఆహ్లాదాన్నిస్తుండగా చూపరులకు కనులవిందు చేస్తున్నాయి. తెలంగాణ హరితహారంలో భాగంగా మొక్కలను పెంచడం వీరి సంఘటిత కృషికి తార్కాణం. ఇప్పటివరకు సుమారు వేయి మొక్కలను నాటి రక్షిస్తున్నారు. అంతే కాకుండా ఇళ్ల చిరునామాకు చక్కని పరిష్కారం సూచించారు ఈ కాలనీవాసులు.

సమష్టి కృషితో..

నగరంలోని తిరుమల్‌నగర్, మారుతినగర్, రాంచంద్రపూర్‌కాలనీ, శ్రీహరినగర్, సప్తగిరికాలనీ, విద్యానగర్, అంజనీనగర్, ఆర్టీసీ వర్క్‌షాపు ఏరియా, వావిలాలపల్లిలోని ఒక్కో కాలనీల్లో సుమారు 600ల వరకు నివాసాలున్నాయి. దాదాపు 16వేల కుటుంబాలు జీవనం సాగిస్తుండగా.. గతంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నా ప్రస్తుతం ప్రగతికి చేరువలో ఉంది. ఒక్కో కాలనీ ఒక్కో సంవత్సరంలో ఏర్పడగా అవి ఏర్పడినప్పుడు మినీ కుంటలు, మోకాల్లోతు గుంతలతో అసౌకర్యంగా ఉండేవి. ఎవరింటికైనా వెళ్లాలంటే చిరునామా కనుక్కోవడం కష్టంగా ఉండేది. పలు కాలనీల వాసులు సమష్టి కృషితో కాలక్రమేణా సుందరంగా మలిచారు. కుగ్రామంలో ఉన్నవారైనా ఇక్కడికి వస్తే ఎవరిని చిరునామా గురించి ఆరా తీయాల్సిన అవసరం లేదు. దారుల వెంట వెళ్తుంటే.. ఇంటినంబర్లతో సహా ఉన్న వీధి నంబరు అనివార్యంగా గమ్యాన్ని చేర్చుతాయి. వీధి నంబర్ 1 నుంచి 8వరకు ఉండగా ప్రతీ బోర్డుపై ఆ వీధిలో ఉన్న ఇళ్ల వివరాలను పేర్కొన్నారు. వరుసగా ఇంటినంబర్లను పేర్కొనగా బంధువులైనా, ప్రభుత్వ సిబ్బందైనా క్షణాల్లో చేరుకునే వెసులుబాటు కల్పించారు.



రోడ్డు నంబర్లను సూచిస్తూ బోర్డులు

నగరమంతా ఇలా ఉంటే బాగుండు



కొన్ని కాలనీల్లో స్ఫూర్తిదాయకంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఇలా ఏర్పాటు చేస్తే అందరికి సౌకర్యం. చిరునామాలకు చేరుకోవడం మరింత సులువవుతుంది. తదనుగుణంగా ఆయా కాలనీలు ఆలోచించాలి.

– మామిడి కృష్ణ, అంజనీనగర్

సేవా కార్యక్రమాలు



కాలనీల అభివృద్ధి కమిటీల పేరుతో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. పండుగల సమయంలో సౌకర్యాలు కల్పించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తున్నారు. నిరుపేదలకు ఆర్థిక చేయూతనిస్తున్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని అనుకోకుండా స్వచ్ఛందంగా కమిటీలు ముందుకు రావడం హర్షణీయం.

– సర్దార్ హర్మిందర్‌సింగ్, సిక్‌వాడీ

అభివృద్ధికి పాటుపడుతున్నాం



తిరుమలనగర్‌లో గృహ యజమానులంతా స్వచ్ఛందంగా అభివృద్ధికి పాటుపడుతున్నాం. ప్రభుత్వ సహకారం ఆశించిన స్థాయిలో లేదు. రహదారులకు ఇరువైపుల పచ్చదనం కోసం మొక్కలు నాటాం. అవి ఇప్పుడు చెట్లుగా ఎదిగాయి. పచ్చదనంతో పాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

– శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్‌నగర్

చాలా బాగుంది



మా ఫ్రెండ్ రాంనగర్‌లో నివాసం. కళాశాలలో రోజూ కలుస్తున్నప్పటికీ ఓ సారి అత్యవసర పని నిమిత్తం వాళ్లింటికి వెళ్తే ఇల్లు ఎక్కడో గుర్తించేందుకు ఫోన్లు చేస్తూ ఇబ్బందులు పడ్డా. ఇంటి నంబర్ చెప్పినా ఏ గల్లీ నుంచి ఎటు వెళ్లాలో తెలీదు. కానీ ఇక్కడ మాత్రం ప్రతీ వీధి, ఇంటి నంబర్ సహా పొందుపర్చారు.

– రవీందర్, ఆర్టీసీ వర్క్‌షాప్ ఏరియా

ఎవరికైనా సమాచారం సులువు



కాలనీల్లో ప్రతీ వీధికి బోర్డులు ఏర్పాటు చేయడం అభినందనీయం. ఎవరొచ్చినా నిస్సందేహంగా ఇల్లు చేరుకోవచ్చు. విద్యార్థులు, సర్వీస్ సెంటర్లకు మరింత సౌకర్యంగా ఉంది. ఆలోచన బాగుంది.

– వాసరి సుజాత, విద్యానగర్

'పారమిత'లో ఆకట్టుకున్న ప్రాజెక్ట్ బేస్డ్ లర్నింగ్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న ప్రసాదరావు

కొత్తపల్లి(కరీంనగర్): పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీబీఎల్‌లో భాగంగా ఒక సంవత్సరం పొడవునా విద్యార్థులు ప్రాజెక్ట్‌ను ఎంచుకొని సేకరణ, విచారణ, సర్వే పద్ధతులలో విషయాన్ని అన్వేషిస్తారన్నారు. 250 మంది విద్యార్థులు 40 గ్రూపులుగా వివిధ అంశాలను ప్రదర్శించినట్లు వివరించారు. పూణెకు చెందిన జ్ఞానప్రబోధిని ప్రశాంత్‌దివేకర్, నచికేత్, శ్రద్ధ ప్రత్యేక న్యాయనిర్ణేతలుగా, మహిళా కళాశాల అధ్యాపకుల బృందం ప్రవీణ్, శ్రీనివాస్, శ్వేత, లావణ్య ప్రాజెక్టులను మూల్యాంకనం చేపట్టారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు రశ్మిత, అనూకర్‌రావు, ప్రసూన, వినోదరావు, వీయూఎం ప్రసాద్, హనుమంతరావు, హెచ్‌ఎంలు రితేశ్‌మెహతా, బాలాజి, శ్రీకర్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తోటి ఉద్యోగిపై దాడి కేసు

కరీంనగర్‌క్రైం: ఒక ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న తోటి ఉద్యోగిపై దాడి చేసిన విషయంలో కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ జాన్‌రెడ్డి తెలిపారు. నగరంలోని ఒక ప్రైవేట్ సంస్థలో పోతర్ల లక్ష్మణ్, ఈద శ్రీకాంత్‌లు పనిచేస్తుండగా శనివారం వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. తర్వాత లక్ష్మణ్ తన ఇంటికి వెళ్లిపోయాడు. శ్రీకాంత్ లక్ష్మణ్ ఇంటికి వెళ్లి దాడి చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్‌టౌన్: ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని, ప్రధాని మోదీ సారథ్యంలో నవభారత నిర్మాణం జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని పతాకాన్ని ఎగురవేసి, పార్టీ సిద్ధాంతకర్త, వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్‌ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయలకు నివాళి అర్పించారు. రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ 303 సీట్లు సాధించి వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిందని, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్, 400 సీట్లు సాధించడమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, మాడ వెంకట్‌రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, గుగ్గిళ్లపు రమేశ్, కటకం లోకేష్, కొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న కృష్ణారెడ్డి

డివిజన్లలో..

కరీంనగర్‌లోని రేకుర్తి 18వ డివిజన్‌లో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జాడి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నరహరి లక్ష్మారెడ్డి, కాల్వ పూర్ణచందర్‌రెడ్డి, గోదారి నరేశ్, కడారి మహేశ్వర్ రెడ్డి, పింగిలి ప్రతాప రెడ్డి, విష్ణుప్రసాద్ రావు, లక్ష్మీరాజం, నరసింహారెడ్డి, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు. 7వ డివిజన్ హౌసింగ్‌బోర్డు కాలనీలో జరిగిన బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో తోట సాగర్, అనిల్ కుమార్, అనిల్, తోట సతీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనజాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న నరేందర్‌రెడ్డి



కరీంనగర్ మండలం నుంచి..

కరీంనగర్ కార్పొరేషన్: హైదరాబాద్ తక్కుగూడలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర బహిరంగసభకు కరీంనగర్ నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. సిటీ కాంగ్రెస్ కార్యాలయం వద్ద తక్కుగూడకు బయలుదేరిన వాహనాలను కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నగరం నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్‌కుమార్, శ్రవణ్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున శైలజ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌రూరల్: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర బహిరంగసభకు కరీంనగర్ మండలంలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.తిరుపతి, నాయకులు బి.మల్లేశం యాదవ్, ఎం.వెంకటేశం, సంపత్, సాయిలు, నారాయణగౌడ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

కవి సాయంత్రం గ్రూపు ప్రచార కార్యదర్శిగా జ్యోతిరాణి



జ్యోతిరాణి

కరీంనగర్‌కల్చరల్: ప్రముఖ సోషల్ మీడియా గ్రూప్ 'కవి సాయంత్రం' ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీలో ప్రముఖ కవయిత్రి 'బ్రహ్మకలం' జ్యోతి రాణిని జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు ముక్కెర సంపత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'కవి సాయంత్రం' గ్రూపు అనేది ప్రముఖ సాహిత్య, స్వచ్ఛంద సేవా సంస్థ జనజాగృతి కళా సమితిలో అంతర్భాగమన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో విడివిడిగా కమిటీలను నియమించామని తెలిపారు. తెలుగు భాషా వికాసం కోసం, ఔత్సాహికుల్లో సాహిత్యాన్ని పెంపొందించడానికి ఈ సమూహం పనిచేస్తుందని తెలిపారు. కాగా తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు జ్యోతిరాణి కృతజ్ఞతలు తెలుపుతూ తన శక్తిమేరకు పని చేస్తానని అన్నారు.

ఓటుపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



కొత్తపల్లి: నేను తప్పక ఓటు వేస్తాను.. మీరు కూడ ఓటు వేయండి..! కాని (డబ్బుకు ప్రలోబపడి కాదు).. నా ఓటే నా ఆయుధం.. అనే నినాదంతో అవగాహన కల్పిస్తూ హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ధనపురి సాగర్ ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్‌ను శనివారం కరీంనగర్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్, కవి, రచయిత గంగ్ర లక్ష్మణ్ రావు ఆవిష్కరించారు. మీ ఓటే ప్రశ్నించే గొంతుగా కావాలని.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రలోభాలకు లొంగకుండా ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఈనెల 15వ తేదీ వరకు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు కొండకింది వేణుగోపాల్ శర్మ, నక్క రాఘవేందర్, రమణ, శ్రీనివాస్, రాజేందర్, ఆర్యన్ మహేందర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ



కరీంనగర్‌రూరల్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని కరీంనగర్ మండలం గుంటూరుపల్లిలో శనివారం చల్మెడ ఆనందరావు ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యవిద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ అసీంఅలీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించగా వైద్యులు, విద్యార్థులు గ్రామంలోని ప్రధాన వీధుల్లో ప్లకార్డులతో నినాదాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు స్కిట్లు, డ్యాన్సుల ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎం.సత్యనారాయణ, వైద్యులు రాజమౌళి, సచిన్, పీజీ విద్యార్థులు ఫయాజ్, వాజీద, ప్రత్యూష, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన వార్షికోత్సవం



విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ పాఠశాలలో శనివారం నిర్వహించిన సెయింట్‌పాల్స్, స్టార్ కిడ్స్, ప్రీ ప్రైమరీ స్కూళ్ల వార్షికోత్సవ వేడుకలు అలరించాయి. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. వేడుకల్లో భాగంగా యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమాల్లో విద్యాసంస్థల చైర్మన్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనాప్రియదర్శిని, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కిమ్స్'లో సిగ్నేచర్స్ డే



సప్తగిరికాలనీ(కరీంనగర్): స్థానిక కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సిగ్నేచర్స్ డే కార్యక్రమం అలరించింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకే రంగు దుస్తులతో హాజరై వాటిపై సంతకాలు చేసుకున్నారు. కళాశాల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు, ప్రిన్సిపాల్ అర్జున్‌రావు, చంద్రమౌళి, సంపత్‌కుమార్, రమేశ్, రాజ్‌కుమార్, తిరుపతి, రాము, నరేశ్, స్వప్న, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

కూలీలందరికీ 'ఉపాధి' లక్ష్యం

- 2023–24 ఆర్థిక సంవత్సరంలో 99శాతం వినియోగం
- 409 కుటుంబాలకు వందరోజులు పని



చెరువులో కందకాలు తవ్వుతున్న కూలీలు

కరీంనగర్‌రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి స్థానికంగా పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలు చేస్తోంది. ఉపాధిహామీ పథకంలో కూలీలందరికీ పనులు లభిస్తున్నాయి. ఎక్కువ కుటుంబాలకు వంద రోజుల పని కల్పించే లక్ష్యంతో అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

99శాతం పనుల కల్పన

కరీంనగర్ మండలంలోని 17గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 6వేల మంది ఉపాధి హామీ కూలీలున్నారు. వీరిలో 4,353 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 1.51లక్షల పని దినాలను కూలీలకు కల్పించాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు మార్చి 31వరకు కూలీలకు మొత్తం 1,49,170 పనిదినాలు కల్పించి 99 శాతం లక్ష్యం చేరుకున్నారు. అత్యధికంగా మొగ్దుంపూర్‌లో 15,816, గోపాల్‌పూర్‌లో 15,517, చేగుర్తిలో 14,647, బొమ్మకల్‌లో 14,105, చామనపల్లిలో 13,900, ఎలబోతారంలో 10,606, జూబ్లీనగర్‌లో 9,745 పనిదినాలను కల్పించారు. మొత్తం 409 కుటుంబాలు వంద రోజుల పనిని పూర్తి చేసుకున్నాయి. అత్యధికంగా చామనపల్లిలో 73, చేగుర్తిలో 64, జూబ్లీనగర్‌లో 48, ఎలబోతారంలో 36, గోపాల్‌పూర్‌లో 33, ఇరుకుల్లలో 31, దుర్శేడ్‌లో 27, నగునూరులో 23 కుటుంబాలున్నాయి.

ఈ ఏడాది లక్ష్యం చేరేనా?


2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.3.40కోట్ల విలువైన పనులను చేపట్టేందుకు అధికారులు గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించారు. మొత్తం 130 పనుల ద్వారా కూలీలకు మొత్తం 1.25 లక్షల పనిదినాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రధానంగా వ్యవసాయఅనుబంధ పనులు, నీటి నిల్వ, భూగర్భ జలాలు పెంపొందించే పనులకు ప్రాధాన్యతనిచ్చారు. నీటికుంటలు, పంటకాలువలు, కందకాల తవ్వకం, చెరువులు, కుంటలు, ఎస్సారెస్పీ కాలువల్లో పూడికతీత పనులున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. వేసవికాలంలో మండల వ్యాప్తంగా ప్రతిరోజూ 150మంది కూలీలకు పని కల్పించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. రోజుకు సుమారుగా 1500 మంది కూలీలకు పనులు కల్పిస్తున్నారు.

లక్ష్యానికి అనుగుణంగా పనుల కల్పన

లక్ష్యానికి అనుగుణంగా కూలీలకు పనులు కల్పించడం జరుగుతోంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1.51 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా మార్చినెలాఖరు వరకు 1,49,170 రోజులు కూలీలకు కల్పించి 99శాతం లక్ష్యాన్ని చేరుకున్నాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లక్ష్యం మేరకు కూలీలకు పని కల్పిస్తున్నాం.

– శోభారాణి, ఏపీవో, ఉపాధిహామీ పథకం

బార్ అసోసియేషన్ కార్యవర్గానికి సన్మానం



సప్తగిరికాలనీ(కరీంనగర్): నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శనివారం తెలంగాణ అంబేడ్కర్ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి అమర్‌నాథ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపాల భూషణ్‌రావు, జిల్లాల విజయ్‌కుమార్, దాన కిశోర్, లంక దాసరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గొలుసు అప్పగింత



లతకు గొలుసు అప్పగిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

విద్యానగర్(కరీంనగర్): మానకొండూర్ మండలం లింగాపూర్‌కు చెందిన బైరగోని లత కవర్లో పెట్టుకున్న రెండు తులాల బంగారు గొలుసును శనివారం కరీంనగర్ బస్‌స్టేషన్‌లో పోగొట్టుకుంది. ఈక్రమంలో డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ ప్రభాకర్‌కు గొలుసు దొరకడంతో సెక్యూరిటీ ఎస్ఐకి అందజేశాడు. విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి బాపురావు, ఆర్ఐ రజనీకృష్ణ, సెక్యూరిటీ సబ్ ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాథ్ బాధితురాలిని గుర్తించి వివరాలు నిర్ధారణ చేసుకుని గొలుసు అందజేశారు.

మోసానికి మారుపేరు

అబద్ధాలు, వెన్నుపోటు, మోసం, కుట్రలు కలిపితే చంద్రబాబు

కావలి బహిరంగ సభలో ఏపీ సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: 'మోసం, అబద్ధాలు, వెన్నుపోట్లు, కుట్రలు.. ఈ పాత్రలన్నీ కలిపితే చంద్రబాబు. సినిమాల్లో విలన్ క్యారెక్టర్లలో మనకు నచ్చనివన్నీ కలిపితే పుట్టే కొత్త క్యారెక్టర్ అన్నమాట. ఈ క్యారెక్టర్.. చంద్రబాబును నాలుగు నెలలుగా నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా. 14 ఏళ్లు సీఎంగా చేశావు.. 3 సార్లు సీఎంగా చేశానని చెప్పుకుంటావు. మరి నీ పేరు చెబితే పేదలకు గుర్తుకొచ్చే పథకం కనీసం ఒక్కటంటే ఒక్కటైనా ఉందా? నువ్వు చేసిన మంచి పని ఏదైనా ఉందా? మీ ముందే, మీ సమక్షంలో.. ఇలా సిద్ధం సభల్లో లక్షలాది మంది ముందు ఇప్పటికే ఎన్నోసార్లు అడిగాను. నాకైతే సమాధానం చెప్పలేదు.మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా శనివారం ఆయన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి బహిరంగ సభలో మాట్లాడారు. ఐదు వారాల్లో జరగనున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును, మన పేదల ఇంటింటి భవిష్యత్తును నిర్ణయించేవని, కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కాదని గుర్తుంచుకోవాలని చెప్పారు. మీ ఓటు ఐదేళ్ల కాలంలో మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు.

బాబు చేతిలో కీలుబొమ్మ సునీత

- 2019లో కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాశ్‌ను ఖరారు చేసిన వైఎస్ జగన్
- అవినాశ్ గెలుపు కోసం చివరి వరకూ కృషి చేసిన వివేకా
- అయినా కొన్నేళ్లుగా సునీత దుష్ప్రచారం
- తాజాగా పులివెందుల ఉప ఎన్నికల అభ్యర్థిత్వంపై అవాస్తవాలు
- హేతుబద్ధ ప్రశ్నలు సంధిస్తే సమాధానం కరువు
- వివేకా రెండో వివాహంతోనే ఆ కుటుంబంలో విభేదాలు

ఏపీ వార్తలు, వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

అన్నదాత భగీరథ ప్రయత్నం!



సాగర్ బ్యాక్ వాటర్ వెనక్కి వెళ్లిపోవడంతో నీటిని పంటలకు తరలించేందుకు పెద్దవూర మండలం పొట్టితండా రైతులు తవ్విన బావి



మోటార్లతో నీటిని తరలించేందుకు కిలోమీటర్ల పొడవున రైతులు వేసుకున్న పైప్‌లైన్లు

- నల్లగొండ జిల్లాలో పంటలను కాపాడుకోవడానికి రైతుల తంటాలు
- సాగర్ జలాశయం అడుగంటడంతో బ్యాక్ వాటర్‌లో తేలిన భూములు
- వాటిల్లో బావులు తవ్వి, 8 కి.మీ. దాకా పైపులు వేసి నీటి తరలింపు

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: ఆరుగాలం శ్రమించి వేసుకున్న పంటలను కాపాడుకొనేందుకు రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. కళ్ల ముందే ఎండిపోతున్న పంటలను బతికించుకొనేందుకు రూ.లక్షలు వెచ్చిస్తున్నారు. కరువు కారణంగా భూగర్భ జలాలు అడుగంటి బోర్లు వట్టిపోవడంతో పంటలను ఎలాగైనా కాపాడుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టులో ఇప్పటికే వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు నష్టపోగా సాగర్ బ్యాక్ వాటర్ కింద సాగు చేసుకుంటున్న రైతులు పంటలను కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా బత్తాయి, మామిడి వంటి పండ్ల తోటలతోపాటు వేరుశనగ, వరి పంటలను బతికించుకొనేందుకు పడరానిపాట్లు పడుతున్నారు. ముఖ్యంగా సాగర్ జలాశయం డెడ్ స్టోరేజీకి చేరడంతో బ్యాక్ వాటర్ కిలోమీటర్ల మేర తగ్గిపోయింది. దీంతో నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండలంలోని నంభాపురం, పెద్దగట్టు, పుట్టంగండి తదితర ప్రాంతాల్లో గిరిజన రైతులు పంటకు నీరందించేందుకు కిలోమీటర్ల పొడవునా పైపులైన్లు వేసుకొని మోటార్లు పెట్టి నీటిని తరలిస్తున్నారు. పెద్దవూర మండలం పొత్తితండా, పర్వేదుల తదితర గ్రామాల రైతులు పదుల సంఖ్యలో సాగర్ వెనుక జలాశయంలోని లోతట్టు ప్రాంతాల్లో కొద్దిపాటి నీళ్లు ఉన్న ప్రదేశాలకు దూరంగా బావులు తవ్వి అక్కడి నుంచి 7–8 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేసుకుంటున్నారు.

పంటల కోసం తంటాలు పడుతున్నాం



పంటలు ఎండిపోకుండా నానా తంటాలు పడుతున్నాం. అప్పులు చేసి మరీ పంటలను కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నాం. నాగార్జునసాగర్ జలాశయం డెడ్ స్టోరేజీకి చేరడంతో బ్యాక్ వాటర్ నుంచి పంటలకు నీటిని అందించేందుకు కిలోమీటర్ల పొడవునా పైప్‌లైన్లు వేస్తున్నాం. – రమావత్ పత్తి, నంభాపురం

శరీరాలపై నుంచి లారీ వెళ్లడంతో

- దేహాలు ఛిద్రమై.. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం
- బైక్ అదుపుతప్పి రోడ్డుపై చెరో వైపు పడిన భర్త, భార్యాపిల్లలు
- భార్య, ఇద్దరు బాలికలపై దూసుకెళ్లిన లారీ.. అక్కడికక్కడే మృతి
- మృతులు ఏపీ వాసులు.. మందలపల్లి శివారులో ఘటన



లక్ష్మి (ఫైల్)



చరణశ్రీ, షణ్మితశ్రీ (ఫైల్)

దమ్మపేట: లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన చీపు బాలకృష్ణ తన భార్య లక్ష్మి(23), కుమార్తెలు చరణశ్రీ(8), షణ్మితశ్రీ(6)తో కలసి బైక్‌పై ఖమ్మం జిల్లా వీఎం బంజర నుంచి అశ్వారావుపేట వైపునకు కోళ్లఫారంలో పనికి కుదిరే నిమిత్తం వెళ్తున్నాడు. ఈక్రమంలో మందలపల్లిలోని ప్రభు నర్సరీ సమీపాన లారీని ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఎదురుగా మరో వాహనం అడ్డొచ్చింది. ఆ వాహనం సైడ్ మిర్రర్ బైక్‌కు తగలడంతో అదుపు తప్పింది. బాలకృష్ణ ఓ వైపు పడిపోగా మిగిలిన ముగ్గురు కుటుంబ సభ్యులు మరోవైపు పడిపోయారు. ముగ్గురు కుటుంబ సభ్యుల మీదుగా వెనుక నుంచి వస్తోన్న లారీ దూసుకెళ్లడంతో ఘటనాస్థలిలోనే మృతి చెందారు. లారీ శరీరాల పైనుంచి వెళ్లడంతో ముగ్గురి దేహాలు ఛిద్రం కాగా.. శరీర భాగాలు తెగిపోయి రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఇంకో వైపు పడిపోయిన బాలకృష్ణ కాళ్లకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. బాలకృష్ణను దమ్మపేట ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. భార్య, ఇద్దరు పిల్లల మృతదేహాలను అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. బాలకృష్ణతో స్థానికులు మాట్లాడి వివరాలు ఆరా తీసే క్రమంలో... తాను ప్రేమ వివాహం చేసుకుని, తల్లిదండ్రులకు దూరంగా జీవిస్తున్నామని చెప్పుకొచ్చిన ఆయన తన భార్యాపిల్లలకు ఏమైందో చెప్పాలని అడగడం స్థానికులకు కలచివేసింది.

ట్యాపింగ్‌పై నివేదిక అడగండి

- సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడండి
- గవర్నర్ రాధాకృష్ణన్‌కు బీజేపీ ప్రతినిధి బృందం వినతి



గవర్నర్‌ను కలిసి బయటకు వస్తున్న కె. లక్ష్మణ్, ఎన్.రాంచందర్‌రావు తదితరులు

సాక్షి, హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక కోరాలని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు బీజేపీ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. దీనికి సంబంధించిన సమాచారాన్ని కేంద్ర హోంశాఖకు తెలియజేయడంతో పాటు ఈ అంశం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది కావ డంతో సీబీఐ ద్వారా సమగ్ర విచారణ జరిపించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. 2014–2023 మధ్య బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో రాజకీయ ప్రత్యర్థులు, ప్రైవేట్‌వ్యక్తుల ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేసిన వ్య వహారంపై ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో సాగుతున్న దర్యాప్తునకు సంబంధించిన వివిధ అంశాలను బీజేపీ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకొచ్చింది. ఈ వ్యవహారంలో వచ్చిన ఆరోపణల తీవ్రత, చోటు చేసుకున్న పరిణామాలను బట్టి చూస్తే దేశభద్రత, పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ కు భంగం కలుగుతున్నందున గవర్నర్ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌కు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఏవీఎస్ రెడ్డి, ఎన్.రామచంద్రరావు, చింతల రామచంద్రా రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎన్వీసుభాష్, కొల్లి మాధవి వినతిపత్రం సమర్పించారు. రాజ్‌భవన్ వద్ద డా.లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎక్కడా లేని విధంగా గతప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. ట్యాపింగ్ కేసు లో ఇప్పుడు కేవలం పాత్రధారులు మాత్రమే అరెస్ట్ అవుతున్నారని, సూ త్రధారుల సంగతి బయటి రావడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ ఎంతటి వారైనా విడిచిపెట్టమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారనీ..కానీ బీఆర్ఎస్ సుప్రీమో పేరు వినిపిస్తున్నా.. ఎవరనేది బయట పెట్టడం లేదన్నారు.

మత్తడివాగు మట్టికట్ట తవ్విన రైతులు



ప్రాజెక్టులో సాగునీటి కోసం కాలువ వైపు తవ్వుతున్న రైతులు

తాంసి: రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రతతో ఇప్పటికే వాగులు, చెరువులు నీరు లేక అడుగంటిపోయాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం మత్తడివాగు ప్రాజెక్టు సైతం డెడ్ స్టోరేజీకి చేరుకుంది. ప్రాజెక్టును నమ్ముకొని కుడికాలువ కింద పంటలు సాగు చేసిన రైతులు ప్రస్తుతం నీరందక ఇబ్బంది పడుతున్నారు. ప్రాజెక్టు నీళ్లలోనే వీరు మోటార్లు ఏర్పాటు చేసుకొని పైపులైన్ ద్వారా పంటలకు నీరు అందించేవారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు తగ్గడంతో మోటార్లకు నీరందడం లేదు. కానీ కాలువ వైపు నీరు రాకుండా కాంట్రాక్టర్ గతంలో తాత్కాలికంగా మట్టికట్ట నిర్మించి.. పనులు ముగిసిన అనంతరం తొలగించకుండా వదిలేశాడు. ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి కట్ట నీరు రావడానికి అడ్డంకిగా ఉండటంతో.. రైతులు దానిని తొలగించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. దీంతో పలువురు రైతులు శనివారం తమ మోటార్ల వైపు నీరు వచ్చేలా కట్టను తవ్వేసి నీటిని మళ్లించుకున్నారు. ప్రస్తుతం నీరు అందకపోతే సాగు చేసిన వేరుశనగ, జొన్న పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు పేర్కొన్నారు.



కన్నాపూర్‌లోని బావి వద్ద నీళ్ల కోసం స్థానికుల పాట్లు

అడుగంటుతున్న ఆశలు



బావిలో అడుగంటుతున్న నీరు.. డబ్బాలతో తోడుతున్న తీరు



గ్రామానికి నీరివ్వని వాటర్ ట్యాంక్

ఉట్నూర్‌రూరల్: మండలంలోని కన్నాపూర్ గ్రామం తాగునీటి కోసం తల్లడిల్లుతోంది. ఉన్న ఒక్క బావిలో నీరు రోజు రోజుకు అడుగంటుతుండడంతో గ్రామ గిరిజనుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఉట్నూర్‌కు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో 70 ఇళు, 380మంది జనాభా ఉన్నారు. ఉన్న ఒక్క మంచినీళ్ల ట్యాంకు లీకేజీల కారణంగా నిరుపయోగంగా మారింది. రెండు చేతిపంపులు ఉండగా ఒక దాంట్లో నీళ్ల ఎర్రగా రావడం, దుర్వాసన, మరోదాంట్లో ఫ్లోరైడ్ నీరు వస్తోంది. దీంతో గ్రామమంతా ఉన్న ఒక్క బావిపైనే ఆధారపడుతోంది. దీంతో వేకువజామున 4గంటల నుంచే గ్రామస్తులు చిన్న, పెద్ద, మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా నీటి కోసం బావి చుట్టూ చేరుతున్నారు. డబ్బాలకు తాళ్లు కట్టి నీటిని తోడుకుంటున్నారు. ఇప్పుడే నీరు అడుగంటుతుండగా.. మిగతా రెండు నెలల కాలం ఎలా ఉంటుందోనని ఆదివాసీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బావి ఇంకిపోతే ఊరిపొలిమేరలోని వాగుకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.

ఎక్కడి సమస్యలు అక్కడే



మా గ్రామానికి వచ్చే వారు ఎవరూ అభివృద్ధి చేయలే. గ్రామంలో నీళ్ల, రోడ్లు, త్రీఫేస్ విద్యుత్ సమస్యలు ఎక్కడికక్కడే అలాగే ఉన్నాయి. ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా మా తలరాతలు మారడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా గ్రామ సమస్యలు పరిష్కరించాలి.

– అగ్ని దేవి

నీటి కొరత తీర్చాలి



దశాబ్దాలు గడుస్తున్నా నీటి కష్టాలు ఎవరూ తీర్చడం లేదు. మంచి నీళ్ల కోసం ప్రతీ సంవత్సరం ఇబ్బందులు పడుతున్నాం. ఉన్న ఒక్క బావిపై ఊరంతా ఆధారపడింది. ఎండకాలం బావిలో నీళ్ల ఇంకితే గ్రామ పొలిమేరల్లో ఉన్న వాగు, చెలిమెల నుంచే నీటిని తెచ్చుకుంటాం. ఆ నీరు మురికి అయినా దిక్కులేక సేవించాల్సిన పరిస్థితి.

– కనక జంగుబాయి

మూగజీవాలకూ నీరందదు



ప్రతీయేటా వేసవి కాలం వచ్చిందంటే మనుషులకే కాకుండా మూగజీవాలకు కూడా నీటి కొరత ఏర్పడుతుంది. వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి ఇక్కడ జీవిస్తున్నాం. మాకు కనీసం నీరు దొరకని పరిస్థితి. ఇక మూగజీవాల పరిస్థితి ఇంకా దయనీయం. గ్రామంలో శుభకార్యం ఉంటే నీళ్లు కూడా సరిపోవు.

– పూసం నాగోరావు

కొండగట్టులో భక్తుల రద్దీ





కొండగట్టు(చొప్పదండి): కొండగట్టు అంజన్న ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. సుమారు 10వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. నిత్యాన్నదానం సత్రానికి భక్తులు విరాళాలు అందించేలా ఆలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా సుమారు రూ.9వేలు వచ్చినట్లు ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డి తెలిపారు. భక్తుల ఏర్పాట్లను ఈవో చంద్రశేఖర్, ఏఈవో అంజయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాసశర్మ, అధికారులు పర్యవేక్షించారు.

సంఘ్ పరివార్ కనుసన్నల్లో బీజేపీ పాలన



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

కరీంనగర్‌కల్చరల్: దేశాన్ని మనువాద సిద్ధాంతం ప్రకారం బీజేపీ పాలిస్తుందని, మతోన్మాద బీజేపీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించేందుకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గణేశ్‌నగర్‌లోని ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగంపై చర్చ జరుగుతుందని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పదేళ్ల కాలంలో అనేకమంది దళిత, మైనార్టీ, బడుగుబలహీన వర్గాలు, మేధావులను ఇబ్బందులకు గురిచేసినట్లు అనేక ఆరోపణలను బీజేపీ ఎదుర్కొందన్నారు. రైతులు, కార్మికులకు మోదీ అన్యాయం చేశారని ఆరోపించారు. రైతులు, కార్మికులకు నష్టం కలిగించే చట్టాలు చేసి, కార్పొరేట్ సంస్థలకు రూ.12 లక్షల కోట్లు మాఫీ చేసి దిగజారిన ప్రభుత్వమని విమర్శించారు. అలాగే గతంలో గజ్వేల్‌లో రైతులు చనిపోతే కనీసం పరామర్శించడానికి వెళ్లని కేసీఆర్‌కు ఇప్పుడు రైతులపై ఇంత ప్రేమ ఎక్కడ నుంచి వచ్చిందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం వైఫల్యాలపై ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. దేశ వ్యాప్తంగా ఇండియా కూటమి బలపడాలంటే అన్ని స్థానాల్లో సీపీఐని కలుపుకొని కొన్ని పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని, ఆ దిశగా కూటమి ప్రధాన భాగస్వామి కాంగ్రెస్ అడుగులు వేయాలని సూచించారు. ఎన్నికల్లో జాతీయ పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్రంలో కలిసి పనిచేయడానికి పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, కర్రె భిక్షపతి, గుంటి వేణు, వెన్న సురేశ్, నాయకులు పొనగంటి కేదారి, గడిపె మల్లేశ్, ఆదరి శ్రీనివాస్, కిన్నెర మల్లవ్వ, గూడ పద్మ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా పడిపోతున్న నీటి నిల్వలు



ఎల్లంపల్లి ప్రాజెక్టులో తగ్గిన నీటి మట్టం

రామగుండం: గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వలు గణనీయంగా పడిపోతున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.52 టీఎంసీలకు పడిపోయింది. గతేడాది ఇదేరోజు ప్రాజెక్టులో 12 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం ఎన్టీపీసీకి పారిశ్రామిక అవసరాల కోసం 164 క్యూసెక్కులు, హైదరాబాద్ ప్రజలకు 309 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

వడ్డీ వ్యాపారులపై పోలీసుల కొరడా

- ఏకకాలంలో దాడులు.. రూ.16.13 లక్షల నగదు సీజ్

సిరిసిల్లక్రైం/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్: అక్రమ వడ్డీ వ్యాపారులపై శనివారం పోలీసులు కొరడా ఝుళిపించారు. ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశానుసారం జిల్లాలోని పలుచోట్ల ఏకకాలంలో దాడులు నిర్వహించారు. రూ.16.13 లక్షల నగదు పట్టుపడగా, 359 డాక్యుమెంట్లు లభించాయని, 14 కేసులు నమోదు చేసినట్లు సమాచారం. వివరాలు.. ఎల్లారెడ్డిపేట మండలంలో వడ్డీ వ్యాపారుల ఇండ్లపై టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో రాచర్లబొప్పాపూర్, మండల కేంద్రంలోని ఆరు ఇళ్లపై దాడులు చేశారు. నగదు, అప్పు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి నలుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అలాగే ముస్తాబాద్ మండల కేంద్రంలో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న పుట్నాల శ్రీనివాస్, శంకరయ్య, మల్లేశం ఇండ్లలో రికార్డులు, చెక్కులు, ప్రామిసరీ నోట్లతోపాటు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. అధిక వడ్డీలపై వ్యాపారం, ఇతర లావాదేవీలపై విచారణ జరుగుతుందని పేర్కొన్నారు.

సాక్షి ఫ్యామిలీ
కరీంనగర్
ఆదివారం ॥ 7-4-2024

వైరల్



జీవితం అనే గురువు పాఠాలు, గుణపాఠాలు నేర్పుతుంది

సంజయ్ లీలా భన్సాలి 'హీరామండి- ది డైమండ్ బజార్' వచ్చే నెల నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. 'హీరామండి'లో మనిషా కోయిరాల నటించింది. 'హీరామండి' విడుదలకు ముందు ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో తన జీవితంలోని ప్రధాన సంఘటనల గురించి సుదీర్ఘమైన నోట్ రాసింది మనిషా. క్యాన్సర్‌తో తాను పోరాడిన రోజులను గుర్తు తెచ్చుకుంది.

'ఎన్నో మంచి పాత్రలలో నటించాను. ఎంతో మంది ఉత్తమ దర్శకులతో కలిసి పనిచేశాను. ఎంతోమంది స్నేహాన్ని పొందాను. దేవుడి దయతో క్యాన్సర్‌తో పోరాడి గెలిచాను. జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయి. నా జీవితంలో ఎన్నో లోతులను చూశాను. జీవితాన్ని మించిన గురువు లేదు. ఎన్నో పాఠాలు, గుణపాఠాలు నేర్పుతుంది. కాలం విలువను తెలుసుకున్నాను' అంటూ రాసింది. మనిషా కోయిరాల రాసిన ఈ నోట్ నెట్‌జనులను బాగా కదిలించింది.

స్కేట్‌బోర్డ్‌పై మనాలి టు కన్యాకుమారి

'మనాలి నుంచి కన్యాకుమారికి ఎలా వెళతాం?' అనే ప్రశ్నకు 'స్కేట్‌బోర్డ్ మీద' అని ఎవరూ చెప్పరు. 'మీరు చెప్పక పోతేనేం... నేనైతే స్కేట్‌బోర్డ్ మీదే వెళ్లాను' అంటున్నాడు రితిక్. ప్రొఫెషనల్ స్కేట్ బోర్డర్ అయిన రితిక్ క్రాడ్జెల్ మనాలి నుంచి కన్యాకుమారికి స్కేట్‌బోర్డ్ మీద వెళ్లాడు.



ఈ ప్రయాణానికి సంబంధించిన వీడియోలు నెట్‌లోకాన్ని అబ్బురపరుస్తున్నాయి.

చిన్న బ్యాక్‌ప్యాక్‌తో బయలుదేరిన రితిక్ 100 రోజుల్లో తన ప్రయాణాన్ని పూర్తి చేశాడు. రీల్స్, వీడియోలలో తనకు ఎదురైన అనుభవాలను నెటిజనులతో పంచుకున్నాడు. గూగుల్ మ్యాప్స్ పనిచేయకపోవడం నుంచి దట్టమైన పొగమంచుతో హైవేల జీరో విజిబిలిటీ వరకు రితిక్‌కు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి.

ఎన్ని సవాళ్లు ఎదురైనా ముందుకే వెళ్లాడు. రితిక్ సాహసం, ఓపికకు నెటిజనులు ప్రశంసల వర్షం కురిపించారు.



మా నాయినే! కొబ్బరికాయను తలకేసి కొట్టుకున్నాడు

కొబ్బరికాయను రాయిపై కొడితే పగులుతుంది. నుదుటిపై కొడితే? వైరల్ అవుతుంది! విషయంలోకి వస్తే... తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి కొబ్బరికాయ పట్టుకొని పూజాపీఠం దగ్గర శ్లోకాన్ని జపించాడు. ఆ తరువాత తల పైకి లేపి కొబ్బరికాయను నుదుటి మీద కొట్టుకున్నాడు. 'యాక్షన్‌కు రియాక్షన్' అనేది ప్రకృతి ధర్మం కదా! సదరు వ్యక్తి వెంటనే కుప్పకూలిపోయాడు. ఈ వీడియో వైరల్ కావడం మాట ఎలా ఉన్నా వ్యక్తి చర్యను నెటిజనులు ఖండించారు. 'ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డెడ్', 'గాయపడింది నువ్వు కాదు... కొబ్బరికాయ'లాంటి సరదా కామెంట్స్ ఎన్నో కనిపించాయి.






మన తెలుగువాడి బయోపిక్

చూపు లేకపోయినా అంట్రప్రెన్యూర్‌గా విజయం సాధించిన మన తెలుగువాడు శ్రీకాంత్ బొల్లా బయోపిక్ ఫస్ట్‌లుక్ వైరల్ అయ్యింది.
రాజ్ కుమార్ రావు శ్రీకాంత్ పాత్ర పోషిస్తున్నాడు.

శ్రీకాంత్ బొల్లా



శ్రీకాంత్ బొల్లా పాత్రలో రాజ్ కుమార్ రావు

పుట్టుకతో అంధత్వం వెంటాడినా విజయాలు అందుకోవడానికి అది అడ్డుకాదని నిరూపించిన తెలుగు పారిశ్రామికవేత్త శ్రీకాంత్ బొల్లా బయోపిక్ 'శ్రీకాంత్' ఫస్ట్‌లుక్ విడుదలైంది. మంచి నటుడిగా పేరు గడించిన రాజ్‌కుమార్ రావు శ్రీకాంత్ పాత్రను పోషిస్తుండటం విశేషం. మచిలీపట్నంలో జన్మించిన శ్రీకాంత్ బొల్లా ఇంజినీరింగ్ చదువు విషయంలో చాలా సవాళ్లు ఎదుర్కొన్నాడు. అంధుడైన కారణాన ఐఐటీలో సీటు పొందలేకపోయాడు. అయితే పట్టుదలతో మసాచూసెట్స్ యూనివర్సిటీలో తొలి అంతర్జాతీయ అంధ విద్యార్థిగా దఖలయ్యి చదువుకున్నాడు. భారత్‌కు తిరిగి వచ్చి పారిశ్రామిక రంగంలో కీర్తి గడించాడు. బొల్లా జీవితం ఇప్పటికే ఎందరికో ఆదర్శం అయ్యింది. వెండితెర మీద ఆయన జీవితం చూసి మరెందరో స్ఫూర్తి పొందుతారు. తుషార్ హీరానందాని ఈ సినిమా దర్శకుడు.

ది గ్రేట్ వడా పావ్ వార్

దిల్లీ 'వైరల్ వడా పావ్ గర్ల్'గా పాపులర్ అయిన చంద్రికా గెరా దీక్షిత్ తాజాగా తన ఫుడ్ కార్ట్ సార్టప్‌తో రాత్రికి రాత్రి సెన్సేషన్‌గా మారింది. దీక్షిత్ పాపులారిటీ మాట ఎలా ఉన్నా ఆమెకు పోటీదారులు పెరిగారు. దీక్షిత్ ఫుడ్ కార్ట్ చుట్టుపక్కల పోటీదారులు వడా పావ్ బండ్లను ఏర్పాటు చేస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయి. 'పాపులారిటీనే కొంపముంచిందా!' లాంటి హెడ్‌లైన్స్ నెటిజనుల నుంచి లైన్ కట్టాయి.

'నిన్న నేను రానందున తన బండిని ఉంచానని ఆంటీ చెప్పింది. ఈరోజు కూడా ఇక్కడే పెట్టింది. ఒకరి వ్యాపారాన్ని దెబ్బతీయాలనుకోవడం సమంజసమా!' అని తన ఆవేదనను వెళ్లగక్కింది దీక్షిత్.

ఫుడ్ వ్లాగర్ ఫూడీ మానేహా ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది.

ఈ వీడియో వైరల్ కావడంతో పోటీదారు ఆంటీ 'ఒకరి వ్యాపారాన్ని దెబ్బతీసే ఉద్దేశం నాకు లేదు. నా పని నేను చేసుకుపోతున్నాను' అని ఎర్రటి ఎండల్లో కూల్‌గా బదులిచ్చింది. 'బండి ఎవరు పెట్టారనేది కాదు... రుచి ముఖ్యం' అని కూడా సెలవిచ్చింది.

చిప్స్ ఉండగా పూల చింత ఏల!

'పెళ్లి ఊరేగింపు కారును దేనితో అలంకరిస్తారు?' అనే ప్రశ్నకు టక్కున వినిపించే జవాబు... పువ్వులు.

పూల కొరతో, ఖర్చు అనుకున్నారో.. వైవిధ్యం కోసమో ఏమో తెలియదుగానీ ఈ పెళ్లి కారును పొటాటో చిప్స్ ప్యాకెట్స్‌తో అలంకరించారు. సత్పాల్ యాదవ్ అనే ఇన్‌స్టాగ్రామ్ యూజర్ పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్ అయింది. చిప్స్‌తో ముస్తాబైన ఈ పెళ్లి కారు గురించి నెటిజనులు సరదాగా స్పందించారు.

'పొటాటో చిప్స్ బ్రాండ్‌ను ప్రమోట్ చేసే పబ్లిసిటీ ఇది'

'చిప్స్ అంటే ఎంత ఇష్టముంటే మాత్రం ఇలానా!'

'చిప్స్‌కు బదులుగా ఫైవ్‌స్టార్ చాక్లెట్స్‌తో ముస్తాబు చేసి ఉంటే కారు వెంట జనాలు పరుగులు తీసేవారు'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో కనిపించాయి.



నగదు మాత్రమే ఇవ్వండి



జేబులో డబ్బులు పెట్టుకోవడం జనం మానేశారు. ఖర్మగాలి ఫోన్ పే పని చేయకపోతే తెల్లముఖాలు వేస్తున్నారు. నగదు లావాదేవీల వల్ల ఎంత ఖర్చవుతున్నదో ఎంత మిగిలి ఉన్నదో తెలిసేది. కాని ఆన్‌లైన్ పేమెంట్లకు హద్దు లేదు. ఈ నేపథ్యంలో చెన్నైలో ఆటో నడిపే ఒక పెద్దాయన తన ఆటోలో పెట్టిన నోటీస్ ఇంటర్‌నెట్‌లో వైరల్ అయ్యింది.
నగదు అవసరాన్ని గుర్తు చేసే పోస్ట్ ఇది.

'జీ పే చేయొద్దు. డబ్బు డ్రా చేయడానికి ఏటీఎం దగ్గర ఆపమని అడగొద్దు' అని చెన్నైలో ఒక ఆటోబాబాయ్ పెట్టిన బోర్డు ఇంటర్‌నెట్‌లో వైరల్ అయ్యింది. గతంలో అందరి దగ్గర డబ్బులుండేవి. ఆటో ఎక్కినా దిగినా డబ్బు ఇచ్చి బేరం ముగించేవారు. ఇప్పుడు అందరూ జీపే, ఫోన్‌పే చేస్తున్నారు. అయితే కొన్ని దుకాణాల్లో ఇప్పటికీ 'నగదు మాత్రమే' అనే బోర్డులు ఉన్నాయి. దానికి కారణం డిజిటల్ లావాదేవీల్లో ఏదైనా మోసం జరుగుతుందేమోనని. ఈ ఆటోబాబాయ్‌కి కూడా అలాంటి అనుభవాలు ఎదురై ఉండొచ్చు. లేదా ఎక్కిన వారు జీపే పని చేయకపోతే ఏటీఎం దగ్గరకు వెళదామని టైమ్ వేస్ట్ చేస్తూ ఉండొచ్చు. అందుకనే స్పష్టంగా 'ఏటీఎం దగ్గర ఆటో ఆపమని అడగొద్దు' అంటూ బోర్డ్ పెట్టాడు. చెన్నైలో ఇతని ఆటో ఎక్కిన మహిళ ఈ బోర్డును ఫొటో తీసి 'ఎక్స్'లో పెడితే ఇంటర్‌నెట్‌లో మంచి డిబేట్ నడిచింది. 'ఇలాగైతే ఎలా' అని కొందరంటే 'బ్యాంకు ట్రాన్సాక్షన్స్ అన్నీ డిజిటల్ పేమెంట్ల వల్ల ప్రభుత్వానికి ఎందుకు తెలియాలి?' అని కొందరు ప్రశ్నించారు. చివరకు ఆటో ఎక్కిన మహిళ తన అపార్ట్‌మెంట్ దగ్గర దిగి, సెక్యూరిటీ దగ్గర అప్పు తీసుకుని ఆటో బాబాయ్‌కి చెల్లించి బతుకు జీవుడా అనుకుంది.

హెల్త్





నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ఏయే వయసుల్లో ఏయే వ్యాక్సిన్‌లు! ఏయే వైద్య పరీక్షలు..?



ఆరోగ్య సమస్య ఏమైనా వస్తే చికిత్స తప్ప ప్రత్యామ్నాయం లేదు. కానీ సమస్య రాకుండా ముందే నివారించుకుంటే ఆరోగ్యానికి ధోకా ఉండదు. చికిత్స కంటే నివారణే మేలు అనే సూక్తి మేరకు వ్యాధుల నివారణకు ఉపయోగపడే అంశాల్లో మొట్టమొదటి అంశం టీకాలు (వ్యాక్సిన్లు). రెండో అంశం... లక్షణాలు కనిపించగానే చేయించాల్సిన వైద్యపరీక్షలు. నేడు 'వరల్డ్ హెల్త్ డే'. ఈ సందర్భంగా ఏ వయసులో వారు ఏయే వ్యాక్సిన్లు తీసుకోవాలన్న అంశంపై అవగాహన కోసం ఈ కథనం.

టీకాలు



చిన్నారి పుట్టిన వెంటనే... ఓపీవీ, బీసీజీలతో పాటు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇస్తారు. ఆ తర్వాత 6, 10, 14 వారాల్లో ఇస్తారు).

ఆరు వారాలప్పుడు : • డీ-ట్యాప్ (డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్) / డీపీటీ టీకా ఫస్ట్ డోస్ • హెచ్ఐబీ (హిబ్) (హీమోఫీలస్ ఇన్‌ఫ్లుయెంజా టైప్ బి) టీకా ఫస్ట్ డోస్ • ఐపీవీ (ఇనాక్టివేటెడ్ పోలియో వైరస్)/ఓపీవీ (ఓరల్ పోలియో వ్యాక్సిన్) టీకా ఫస్ట్ డోస్ • పీసీవీ 13 (న్యూమోకోకల్ కాంజుగేట్ టీకా) ఫస్ట్ డోస్ • రొటావైరస్ టీకా మొదటి డోస్ (ఇది నోటిద్వారా ఇస్తారు) • హెపటైటిస్-బి వ్యాక్సిన్ రెండో డోస్.

పది వారాలప్పుడు: • డీ-ట్యాప్ (డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్) / డీపీటీ టీకా రెండో మోతాదు • హెచ్ఐబీ (హిబ్) (హీమోఫీలస్ ఇన్‌ఫ్లుయెంజా టైప్ బి) టీకా రెండో మోతాదు • ఐపీవీ / ఓపీవీ (ఓరల్ పోలియో వ్యాక్సిన్) టీకా రెండోడోస్ • పీసీవీ 13 రెండో మోతాదు • నోటిద్వారా ఇచ్చే రొటావైరస్ టీకా రెండో డోస్ • హెపటైటిస్-బి మూడో డోస్.

పద్నాలుగు వారాలప్పుడు: • డీ-ట్యాప్ (డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్) / డీపీటీ టీకా మూడో మోతాదు • హెచ్ఐబీ (హిబ్) (హీమోఫీలస్ ఇన్‌ఫ్లుయెంజా టైప్ బి) టీకా మూడోమోతాదు • ఐపీవీ (ఇనాక్టివేటెడ్ పోలియో వైరస్)/ ఓపీవీ (ఓరల్ పోలియో వ్యాక్సిన్) టీకా మూడో మోతాదు • పీసీవీ 13 (న్యూమోకోకల్ కాంజుగేట్ టీకా) మూడో మోతాదు • రొటావైరస్ టీకా మూడో డోస్ (ఇది నోటిద్వారా ఇచ్చే డోస్) • హెపటైటిస్-బి వ్యాక్సిన్ నాలుగో మోతాదు.



ఆరు నెలల వయసప్పుడు : • ఇన్‌ఫ్లుయెంజా టీకా మొదటి మోతాదు • ఓపీవీ (ఓరల్ పోలియో వ్యాక్సిన్) మొదటి మోతాదు

ఏడు నెలల వయసప్పుడు : • ఇన్‌ఫ్లుయెంజా టీకా రెండో మోతాదు

తొమ్మిది నెలల వయసప్పుడు : • ఓపీవీ (ఓరల్ పోలియో వ్యాక్సిన్) రెండో మోతాదు • ఎమ్ఎమ్ఆర్ (తట్టు, గవదబిళ్లలు, రుబెల్లా) టీకా ఫస్ట్ డోస్ • టైఫాయిడ్ కాంజుగేట్ వ్యాక్సిన్ ఇస్తారు.

పన్నెండు నుంచి 15 నెలల వయసప్పుడు: • ఎమ్ఎమ్ఆర్ (తట్టు, గవదబిళ్లలు, రుబెల్లా) టీకా రెండో మోతాదు • వారిసెల్లా (చికెన్‌పాక్స్) టీకా మొదటి మోతాదు • హెపటైటిస్-ఏ టీకా మొదటి మోతాదు (దీని రెండో డోస్ సాధారణంగా 18 నెలలప్పుడు ఇస్తారు) • పీసీవీ (ప్యాక్‌డ్ సెల్ వాల్యూమ్) బూస్టర్.

పద్దెనిమిది నెలల వయసప్పుడు : • డీట్యాప్ టీకా మొదటి బూస్టర్ డోస్ • హెచ్ఐబీ (హిబ్) టీకా మొదటి బూస్టర్ డోస్ • ఐపీవీ లేదా ఓపీవీ టీకా • హెపటైటిస్-ఏ రెండో డోస్.

మూడేళ్ల వయసప్పుడు: • వారిసెల్లా వ్యాక్సిన్ రెండో డోస్ టీకా.

ఐదేళ్లప్పుడు: • డీ-ట్యాప్ టీకా రెండో బూస్టర్ • ఐపీవీ టీకా • ఎమ్ఎమ్ఆర్ టీకా మూడో డోస్.



పది నుంచి పన్నెండేళ్ల వయసప్పుడు: • హెచ్‌పీవీ టీకా మొదటి డోస్ (దీని రెండు, మూడు డోసులు 9 నుంచి 18 ఏళ్ల వయసప్పుడు) • టీడ్యాప్ టీకా బూస్టర్ డోస్ • మెనింగోకోకల్ కాంజుగేట్ టీకా మొదటి డోస్ (దీని బూస్టర్ 16 ఏళ్ల వయసప్పుడు ఇవ్వాల్సి ఉంటుంది).

పదిహేను నుంచి 16 ఏళ్ల వయసప్పుడు: • మెనింగోకోకల్ కాంజుగేట్ టీకా బూస్టర్ డోస్ • టీడీ / డీటీ టీకా.

18 నుంచి 65 ఏళ్ల వరకు: ఈ వయసులో ఎవరికైనా మంచి వ్యాధి నిరోధకత ఉంటుంది. గతం లో ఏదైనా వ్యాక్సిన్ తీసుకోకపోతే... డాక్టర్ సలహా మేరకు తీసుకోవచ్చు. వ్యాక్సిన్ తీసుకున్నదీ లేనిదీ గుర్తులేనప్పుడు డాక్టర్‌కు ఆ విషయం చెబితే... వారు కొన్ని పరీక్షల ద్వారా వ్యాక్సిన్ తీసుకున్నదీ లేనిదీ నిర్ధారించి అవసరమైతే ఇస్తారు.



65 ఏళ్లు పైబడిన వారికి: ఈ వయసు దాటాక కొన్ని వ్యాక్సిన్లు తప్పనిసరిగాను, మరికొన్ని అవసరాన్ని బట్టి తీసుకోవాల్సి ఉంటుంది. ఉదాహరణకు... • పీసీవీ-13 అండ్ పీపీఎస్‌వీ 23 అనే వ్యాక్సిన్లను సాధారణంగా 65 ఏళ్లు దాటినవారికి ఇస్తుంటారు. ఇవి నిమోనియాను నివారించే నిమోకోకల్ వ్యాక్సిన్స్‌లు. ఇందులో తొలుత పీసీవీ-13 ఇస్తారు. ఆ తర్వాత రెండు నెలలకు పీపీఎస్‌వీ-23 ఇస్తారు • టీ-డ్యాప్ వ్యాక్సిన్ : చిన్నప్పుడు తీసుకున్న టెటనస్, డిఫ్తీరియా, పెర్టుసిస్ వ్యాధులను నివారించే వ్యాక్సిన్ తాలూకు బూస్టర్ డోసులను 65 ఏళ్లు పైబడ్డ తర్వాత ప్రతి పదేళ్లకోమారు తీసుకుంటూ ఉండాలి.



డాక్టర్ బీవీఎస్ అపూర్వ
కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్



ముందుగానే కొన్ని వైద్య పరీక్షలు చేయించడం వల్ల కొన్ని వ్యాధుల్ని కనుగొని సంపూర్ణంగా నయం చేసుకోవచ్చు. ఉదాహరణకు సర్వైకల్ క్యాన్సర్ అనే వ్యాధికి సుదీర్ఘమైన ముందస్తు వ్యవధి ఉంటుంది. అంటే అసలు వ్యాధి రావడానికి పదేళ్ల ముందునుంచే 'ప్రీ-సర్వైకల్ పీరియడ్' ఉంటుంది. పాప్ స్మియర్ అనే పరీక్ష ద్వారా వ్యాధి రాబోయే దశాబ్దకాలం ముందుగానే దాన్ని కనుగొనవచ్చు. క్యాన్సర్ ను ఎంత త్వరగా కనుగొంటే అంత తేలికగా నయమవుతుంది. ఆరోగ్యంగా ఉండటం కోసం ముందస్తుగా ఏయే వయసుల్లో ఏయే వైద్యపరీక్షలు ఉపకరిస్తాయో తెలుసుకుందాం.

పరీక్షలు



0 - 10 ఏళ్ల వయసులో: ఈ వయసులో అవసరం అయితే తప్ప పెద్దగా వైద్యపరీక్షలు అవసరం లేదు.

11 - 20 ఏళ్లు : ఇది యుక్త వయసులోకి మారే దశ. నిర్దిష్టంగా ఏవైనా వైద్యసమస్యలు ఉండటం లేదా లక్షణాలు కనిపించడం వంటి సమయాల్లో తప్ప... ఈ వయసులోనూ పెద్దగా వైద్యపరీక్షలు అవసరం పడవు.

20 - 30 ఏళ్లు : ఈ వయసులో కొన్ని లైంగిక సాంక్రమిక వ్యాధులు (ఎస్‌టీఐ'స్) కోసం మరీ ముఖ్యంగా హెపటైటిస్-బీ నిర్ధారణ పరీక్షలు చేయించి హెచ్‌బీఐజీ వ్యాక్సిన్ తీసుకోవాలి. అలాగే అమ్మాయిలైతే పాప్‌స్మియర్ వంటి గైనిక్ పరీక్షలు చేయించుకుని, 12 ఏళ్ల నుంచి 26 ఏళ్ల మధ్యకాలంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ప్రయోజనకరం.

30 నుంచి 40 ఏళ్లు : ఈ వయసు నుంచి డయాబెటిస్ కోసం హెచ్‌బీఏ1సీ అనే రక్తపరీక్షలు, రక్తపోటు పరీక్షలు చేయించుకోవాలి. ఏవైనా తేడాలుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి ఈసీజీ, టూ డీ ఎకో, అవసరాన్ని బట్టి ట్రెడ్‌మిల్ వంటి పరీక్షలు చేయించాలి. అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలూ మంచిదే. మహిళలైతే డాక్టర్ సలహా మేరకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం మామోగ్రామ్ పరీక్ష చేయించాలి.

40 - 50 ఏళ్లు : ఈ వయసు నుంచి దేహంలో కొన్ని మార్పులు మొదలవుతాయి. అందుకే ఈ వయసులో పరీక్షలు తరచూ చేయిస్తుండటం మేలు. రక్తపోటును తెలుసుకోవడం కోసం సిస్టోల్, డయాస్టోల్ ప్రెషర్స్, రక్తంలో చక్కెర మోతాదుల కోసం హెచ్‌బీఏ1సీతో పాటు అవసరమైతే గ్లూకోస్ టాలరెన్స్ టెస్ట్ (జీటీటీ), పొద్దున్నే పరగడుపున, ఏదైనా తిన్న తర్వాత చేసే ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్ట్ ప్రాండియల్ వైద్య పరీక్షలతోపాటు అవసరాన్ని బట్టి కొన్నిరకాల క్యాన్సర్ పరీక్షలు చేయించడం మంచిది.

అలాగే మహిళలైతే ఆస్టియోపోరోసిస్ నిర్ధారణ కోసం బోన్ డెన్సిటీ పరీక్ష చేయించాలి. దాంతోపాటు మామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలను డాక్టర్ చెప్పిన వ్యవధుల్లో చేయించాలి.

ఇక పురుషులైతే ఈ వయసు నుంచి ప్రోస్టేట్ స్పెసిఫిక్ ఏంటిజెన్... సంక్షిప్తంగా పీఎస్ఏ అనే పరీక్షను డాక్టర్లు చెప్పిన వ్యవధుల్లో చేయించుకుంటూ ఉండాలి.

50 - 60 ఏళ్లు : చాలామంది 50 ఏళ్ల వరకు ఎలాంటి పరీక్షలు చేయించకపోవచ్చు. అయితే అలాంటివాళ్లంతా ఈ 50 - 60 ఏళ్ల మధ్యవయసులో తప్పక వైద్యపరీక్షలు చేయించాల్సిన అవసరం తప్పక వస్తుంది. ముందు నుంచి పరీక్షలు చేయించని వాళ్లతోపాటు ఈ వయసులోని అందరూ ఆస్టియోపోరోసిస్ నిర్ధారణ కోసం బోన్ స్కాన్, కోలన్ క్యాన్సర్ నిర్ధారణ కోసం కొలనోస్కోపీ, గుండె జబ్బుల కోసం తరచూ ఈసీజీ, టూ డీ ఎకో, ట్రెడ్‌మిల్ పరీక్షలతో పాటు లక్షణాలను బట్టి ఇతర వైద్యపరీక్షలు చేయిస్తుండాలి.

మహిళలకు 50 ఏళ్ల వయసు తర్వాత మెనోపాజ్ రావడంతో గుండెకు ఉండే ఒక సహజ రక్షణ తొలగిపోతుంది. అందువల్ల గతంలో చేయించినా, చేయించక పోయినా ఈ వయసు నుంచి మహిళలు గుండెకు సంబంధించిన అన్ని స్క్రీనింగ్ పరీక్షలు అంటే ఈసీజీ, టూడీ ఎకో, ట్రెడ్‌మిల్ వంటి పరీక్షలు చేయించాలి.

60 నుంచి 70 ఏళ్లు : ఈ వయసులో వాళ్లనే సీనియర్ సిటిజెన్‌గా పరిగణిస్తుంటారు. పురుషులూ మహిళలు అన్న తేడా లేకుండా... ఈ వయసు నుంచి అందరూ... ఆస్టియోపోరోసిస్ నిర్ధారణ కోసం బోన్ స్కాన్, కోలన్ క్యాన్సర్ నిర్ధారణ కోసం కొలనోస్కోపీ, గుండెజబ్బుల కోసం తరచూ ఈసీజీ, టూ డీ ఎకో, ట్రెడ్‌మిల్ పరీక్షలతోపాటు లక్షణాలను బట్టి మరికొన్ని ప్రత్యేకమైన పరీక్షలు అవసరమవుతాయి.

70+ పైబడ్డాక... ఆపైన కూడా...

ఈ వయసు నుంచి లక్షణాలను బట్టి ఓ వ్యక్తి సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండేందుకు పైన పేర్కొన్న వైద్యపరీక్షలతో పాటు కొన్ని వ్యాక్సిన్లు, మరికొన్ని మందులు తీసుకోవాలి. ఒకవేళ పోషకాహార లోపం ఉంటే, తగిన ఆహారం తీసుకోవాలి. దాంతోపాటు అవసరం అయితే మరికొన్ని హెల్త్ సప్లిమెంట్స్ వంటివి తీసుకోవాల్సి ఉంటుంది.



డాక్టర్ హరికిషన్
సీనియర్ కన్సల్టెంట్
జనరల్ ఫిజీషియన్

విజేత తరుణ్ మన్నేపల్లి

కజకిస్తాన్ ఇంటర్నేషనల్ చాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన తరుణ్ మన్నేపల్లి విజేతగా నిలిచాడు. అస్తానాలో శనివారం జరిగిన ఫైనల్లో తరుణ్ 21-10, 21-19 స్కోరుతో ఎనిమిదో సీడ్, మలేసియాకు చెందిన సూంగ్ జూ విన్‌పై విజయం సాధించాడు. గత ఏడాది జాతీయ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచిన తరుణ్‌కు ఇదే తొలి అంతర్జాతీయ టైటిల్ కావడం విశేషం. మహిళల సింగిల్స్‌లో భారత షట్లర్ అనుపమ ఉపాధ్యాయ టైటిల్ సాధించింది. ఫైనల్లో భారత్‌కే చెందిన ఇషారాణి బారువాపై 21-15, 21-16తో అనుపమ గెలుపొందింది. మరో వైపు మిక్స్‌డ్ డబుల్స్‌లో హైదరాబాద్ అమ్మాయి కె.మనీషా రన్నరప్‌గా నిలిచింది. మనీషా - సంజయ్ శ్రీవత్స జోడి ఫైనల్లో 21-9, 7-21, 12-21తో వాంగ్ టిన్ సి - లిమ్ చూ సిన్ (మలేసియా) చేతిలో పరాజయంపాలైంది. టైటిల్ సాధించే క్రమంలో తరుణ్ సహచరుడు గగన్ బల్యాన్, 2022 వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్ రన్నరప్ శంకర్ ముత్తుసామి, దిమిత్రీ పనరియన్ (కజకిస్తాన్), ఏడో సీడ్ లీ డ్యూక్ (వియత్నాం)లను ఓడించాడు.



రాజస్తాన్ 4/4



కోహ్లి

- 6 వికెట్లతో బెంగళూరుపై రాయల్స్ ఘనవిజయం
- బట్లర్ మెరుపు శతకం
- కోహ్లి సెంచరీ వృథా



బట్లర్

జైపూర్: ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ అజేయంగా దూసుకెళ్తోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ ఆ జట్టు జయభేరి మోగించింది. శనివారం జరిగిన పోరులో రాజస్తాన్ 6 వికెట్ల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. ముందుగా బెంగళూరు 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (72 బంతుల్లో 113 నాటౌట్; 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఐపీఎల్‌లో 8వ శతకం సాధించగా, కెప్టెన్ డుప్లెసిస్ (33 బంతుల్లో 44; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. అనంతరం రాజస్తాన్ 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 189 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జోస్ బట్లర్ (58 బంతుల్లో 100 నాటౌట్; 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపు శతకం సాధించగా, కెప్టెన్ సంజూ సామ్సన్ (42 బంతుల్లో 69; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. ఫ్రాంచైజీకి చెందిన 'రాయల్ రాజస్తాన్ ఫౌండేషన్' చేపట్టిన 'పింక్ ప్రామిస్'లో భాగంగా మహిళా సాధికారత ప్రచార కార్యక్రమం కోసం రాజస్తాన్ జట్టు నిలువెల్లా గులాబీ రంగు జెర్సీతో బరిలోకి దిగింది.

కోహ్లి శతక్కొట్టాడు కానీ...

బెంగళూరుకు ఓపెనర్లు విరాట్ కోహ్లి, డుప్లెసిస్ శుభారంభం ఇచ్చారు. దీంతో పవర్‌ప్లేలో జట్టు 53/0 స్కోరు చేసింది. ఓవర్లు గడుస్తున్న కొద్దీ బ్యాటర్లు పాతుకుపోయినా... పరుగుల వేగం మాత్రం అంతంతమాత్రంగానే సాగింది. కోహ్లి 39 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 12వ ఓవర్లో బెంగళూరు స్కోరు వందకు చేరింది. అప్పటికీ ఓపెనింగ్ జోడీనే అజేయంగా ఉంది. సింహభాగం ఓవర్లు (14) ఇద్దరే ఆడారు. కానీ బ్యాటింగ్‌కు బాగా అనుకూలించిన పిచ్‌పై ధాటిని ప్రదర్శించలేకపోయారు. 14వ ఓవర్లో డుప్లెసిస్ నిష్క్రమించడంతో 125 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. హిట్టర్ మ్యాక్స్‌వెల్ (1), సౌరవ్ చౌహాన్ (9) నిరాశపరిచారు. గ్రీన్ (5 నాటౌట్) వచ్చినా... కోహ్లి 67 బంతుల్లోనే సెంచరీతో అజేయంగా నిలిచినా... డెత్ ఓవర్లలో బెంగళూరు పెద్దగా మెరిపించలేదు. 19వ ఓవర్లో 4 పరుగులు, 20వ ఓవర్లో 14 పరుగులు రావడంతో 200 మార్క్‌కు ఆమడ దూరంలో నిలిచింది.

బట్లర్, సామ్సన్ ధనాధన్

జైస్వాల్ (0) ఇన్నింగ్స్ రెండో బంతికే డకౌట్ కావడంతో బెంగళూరు శిబిరం సంబరాల్లో మునిగింది. కానీ ఈ ఆనందం ఆవిరయ్యేందుకు ఎంతోసేపు పట్టలేదు. బట్లర్‌కు కెప్టెన్ సంజూ సామ్సన్ జతవడంతో చేజింగ్ చాలా సులువుగా సాగింది. మయాంక్ డాగర్ వేసిన 6వ ఓవర్‌ను పూర్తిగా ఆడిన బట్లర్ 4, 0, 4, 6, 4, 0లతో 20 పరుగులు పిండుకున్నాడు. పవర్‌ప్లేలో రాయల్స్ స్కోరు 54/1 తక్కువే అయినా అక్కడ్నుంచి ఇద్దరు దంచేసే పనిలో పడటంతో బౌండరీలు, సిక్సర్లు క్రమం తప్పకుండా వచ్చేశాయి. బట్లర్ 30 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకోగా... కాసేపటికే సామ్సన్ ఫిఫ్టీ 33 బంతుల్లో పూర్తయింది. ఇద్దరి దూకుడు కొనసాగడంతో బంతులు, పరుగుల మధ్య అంతరం తగ్గిపోయింది. సామ్సన్‌ను ఎట్టకేలకు సిరాజ్ అవుట్ చేయగా... 148 పరుగుల రెండో వికెట్‌కు భాగస్వామ్యం ముగిసింది. తర్వాత పరాగ్ (4), జురెల్ (2) స్వల్ప వ్యవధిలోనే అవుటయ్యారు. కానీ అప్పటికే 18 బంతుల్లో 14 పరుగుల సమీకరణం రాజస్తాన్‌కు విజయాన్ని ఖాయం చేసింది. 6 బంతుల్లో పరుగు అవసరమైన చోట 94 పరుగుల వద్ద ఉన్న బట్లర్ సిక్సర్‌తో సెంచరీని, మ్యాచ్‌ను ఒకేసారి పూర్తి చేశాడు.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి నాటౌట్ 113; డుప్లెసిస్ (సి) బట్లర్ (బి) చహల్ 44; మ్యాక్స్‌వెల్ (బి) బర్గర్ 1; సౌరవ్ (సి) జైస్వాల్ (బి) చహల్ 9; గ్రీన్ నాటౌట్ 5; ఎక్స్‌ట్రాలు 11; మొత్తం (20 ఓవర్లలో 3 వికెట్లకు) 183. వికెట్ల పతనం: 1-125, 2-128, 3-155. బౌలింగ్: బౌల్ట్ 3-0-30-0, బర్గర్ 4-0-33-1, అశ్విన్ 4-0-28-0, అవేశ్‌ఖాన్ 4-0-46-0, చహల్ 4-0-34-2, పరాగ్ 1-0-10-0.

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) టాప్లీ 0; బట్లర్ నాటౌట్ 100; సామ్సన్ (సి) యశ్ (బి) సిరాజ్ 69; పరాగ్ (సి) కోహ్లి (బి) యశ్ 4; జురెల్ (సి) కార్తీక్ (బి) టాప్లీ 2; హెట్‌మైర్ నాటౌట్ 11; ఎక్స్‌ట్రాలు 3; మొత్తం (19.1 ఓవర్లలో 4 వికెట్లకు) 189. వికెట్ల పతనం: 1-0, 2-148, 3-155, 4-164. బౌలింగ్: టాప్లీ 4-0-27-2, యశ్ దయాళ్ 4-0-37-1, సిరాజ్ 4-0-35-1, మయాంక్ 2-0-34-0, గ్రీన్ 3.1-0-27-0, హిమాన్షు 2-0-29-0.

ఐపీఎల్‌లో నేడు

ముంబై × ఢిల్లీ
వేదిక: ముంబై
మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి

లక్నో × గుజరాత్
వేదిక: లక్నో
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	4	4	0	8	1.120
కోల్‌కతా	3	3	0	6	2.518
చెన్నై	4	2	2	4	0.517
లక్నో	3	2	1	4	0.483
హైదరాబాద్	4	2	2	4	0.409
పంజాబ్	4	2	2	4	-0.220
గుజరాత్	4	2	2	4	-0.580
బెంగళూరు	5	1	4	2	-0.843
ఢిల్లీ	4	1	3	2	-1.347
ముంబై	3	0	3	0	-1.423

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

భారత్‌కు భారీ ఓటమి

5-1తో ఆస్ట్రేలియా ఘన విజయం



పెర్త్: ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల హాకీ సిరీస్‌ను భారత జట్టు పరాజయంతో మొదలు పెట్టింది. శనివారం జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా 5-1 గోల్స్ తేడాతో భారత్‌పై ఘన విజయం సాధించింది. ఆరంభంనుంచి చివరి వరకు తమ పట్టు నిలబెట్టుకున్న కంగారూలు ప్రత్యర్థికి ఎలాంటి అవకాశమూ ఇవ్వలేదు. ఆసీస్ సాధించిన ఐదు గోల్స్‌లో నాలుగు ఫీల్డ్ గోల్స్ కావడం విశేషం. ఆస్ట్రేలియా తరఫున బ్రాడ్ టిమ్ (3వ నిమిషం), విక్రమ్ టామ్ (20వ ని., 38వ ని.), రింటాలా జోయెల్ (37వ ని.), ఒగిల్‌వి ఫ్లయిన్ (57వ ని.) గోల్స్ కొట్టారు. భారత్ తరఫున ఏకైక గోల్‌ను గుర్జంత్ సింగ్ (47వ ని.) నమోదు చేశాడు. మ్యాచ్ మొదలైన కొద్ది సేపటికే లాంగ్ పాస్ అందుకున్న బ్రాడ్... భారత ఆటగాడు జర్మన్‌ప్రీత్‌ను దాటి గోల్ పోస్ట్‌ను ఛేదించడంలో సఫలమయ్యాడు. 10వ నిమిషంలో భారత్‌కు పెనాల్టీ దక్కినా అది గోల్‌గా మారలేదు. ఆ తర్వాత ఆసీస్ భారత డిఫెన్స్‌పై ఒత్తిడి పెంచింది. తొలి అర్ధభాగం ముగిసే సరికి జట్టు 2-0తో ఆధిక్యంలో నిలిచిన ఆసీస్ మూడో క్వార్టర్‌లోనూ దూకుడు సాగించింది. అయితే చివరి క్వార్టర్‌లో కోలుకున్న భారత్ ప్రతిఘటించింది. రెండు నిమిషాలకే రాహిల్ ఇచ్చిన పాస్‌ను అందుకున్న గుర్జంత్ దానిని గోల్‌గా మలిచాడు. కొద్ది సేపటికే పెనాల్టీ వచ్చినా భారత్ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు నేడు జరుగుతుంది.


విదిత్ గుజరాతీ సంచలన విజయం

- హంపికి 'డ్రా'
- క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్



టొరంటో: ప్రతిష్టాత్మక 'ఫిడే' క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో రెండో రౌండ్‌లో నాలుగు గేమ్‌లలో కూడా ఫలితం వచ్చింది. భారత గ్రాండ్‌మాస్టర్ విదిత్ గుజరాతీ...అమెరికాకు చెందిన వరల్డ్ నంబర్ 3 హికారు నకమురాపై 29 ఎత్తుల్లో సంచలన విజయం సాధించడం విశేషం. వరుసగా 47 గేమ్‌లలో ఓటమి లేకుండా కొనసాగిన నకమురా విజయయాత్రకు విదిత్ బ్రేక్ వేశాడు. భారత ఆటగాళ్ల మధ్య జరిగిన పోరులో డి.గుకేశ్ 33 ఎత్తుల్లో ప్రజ్ఞానందను ఓడించాడు. ఇతర రెండో రౌండ్ గేమ్‌లలో ఇయాన్ నెపోనియాచి (రష్యా) 45 ఎత్తుల్లో అలీ రెజా ఫిరోజా (ఫ్రాన్స్)పై విజయం సాధించగా...మరో గేమ్‌లో ఫాబియానో కరూనా (అమెరికా) 37 ఎత్తుల్లో నిజాత్ అబసోవ్ (అజర్‌బైజాన్)పై గెలుపొందాడు. మహిళల విభాగంలో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ కోనేరు హంపి తన రెండో రౌండ్ గేమ్‌ను 'డ్రా'గా ముగించింది. కటారినా లాగ్నో (ఉక్రెయిన్)తో ఈ గేమ్ 38 ఎత్తుల తర్వాత ముగిసింది. మరో గేమ్‌లో మ్యాచ్‌లలో చైనాకు చెందిన టాన్ జోంగీ చేతిలో భారత ప్లేయర్ వైశాలి ఓటమిపాలైంది.

వెర్‌స్టాపెన్‌కు పోల్




సుజుకా: ఫార్ములా వన్ సీజన్ జపాన్ గ్రాండ్‌ప్రి ప్రధాన రేసును రెడ్‌బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ కొత్త ఉత్సాహంతో మొదలు పెట్టనున్నాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన గత రేసులో కారు బ్రేకులు వైఫల్యంతో రేసు మధ్యనుంచి తప్పుకున్న వెర్‌స్టాపెన్... శనివారం జరిగిన జపాన్ గ్రాండ్ ప్రి క్వాలిఫయింగ్‌లో మొదటి స్థానంలో నిలిచాడు. క్వాలిఫయింగ్ రేసును వెర్‌స్టాపెన్ 1 నిమిషం 28.197 సెకన్లలో పూర్తి చేశాడు. రెడ్‌బుల్‌కే చెందిన సెర్గియో పెరెజ్ (1 నిమిషం 28. 263 సెకన్లు)కు రెండో స్థానం దక్కగా...ల్యాండో నోరిస్ (మెక్లారెన్ - 1 నిమిషం 28.489 సె.) మూడో స్థానంలో నిలిచాడు.

సినిమా

సేనాపతి రాక అప్పుడే...!

జూన్‌లో థియేటర్స్‌కు రానున్నాడు భారతీయుడు. హీరో కమల్ హాసన్, దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ 'ఇండియన్' (తెలుగులో 'భారతీయుడు'). ఈ సినిమాలో సేనాపతి పాత్రలో కనిపిస్తారు కమల్‌హాసన్. 1996లో విడుదలైన ఈ సినిమాకు పాతికేళ్ల తర్వాత 'ఇండియన్ 2', 'ఇండియన్ 3' సీక్వెల్స్‌ను రూపొందించారు హీరో కమల్‌హాసన్, దర్శకుడు శంకర్. ఈ రెండు చిత్రాల చిత్రీకరణ పూర్తయింది. 'ఇండియన్ 2' సినిమాను జూన్‌లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ శనివారం అధికారికంగా ప్రకటించారు. ''సేనాపతి మళ్లీ వస్తున్నాడు. జూన్‌లో 'ఇండియన్ 2' సినిమా థియేటర్స్‌లో విడుదల కాబోతోంది'' అని 'ఎక్స్'లో ఈ సినిమా కొత్త పోస్టర్‌ను షేర్ చేశారు కమల్‌హాసన్. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో రకుల్‌ప్రీత్ సింగ్, బాబీ సింహా, సిద్ధార్థ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సుభాస్కరన్, ఉదయనిధి స్టాలిన్ నిర్మించిన ఈ చిత్రం జూన్ 14న విడుదలయ్యే అవకాశం ఉందని కోలీవుడ్ సమాచారం. ఈ సినిమాకు అనిరుధ్ రవిచంద్రన్ స్వరకర్త.



• కమల్‌హాసన్

అర్జున్‌కి కనెక్ట్ అయ్యా!



• నాగచైతన్య

''ఓపెన్ చేస్తే వైజాగ్‌లో అందమైన ఇల్లు...'' అంటూ నాగచైతన్య ఇచ్చిన వాయిస్ ఓవర్‌తో మొదలైంది 'డియర్' చిత్రం ట్రైలర్. జీవీ ప్రకాశ్ కుమార్, ఐశ్వర్యా రాజేశ్ నటించిన చిత్రం 'డియర్'. తమిళంలో ఈ నెల 11న, తెలుగులో 12న ఈ చిత్రం విడుదల కానుంది. వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి. పృథ్వీరాజ్ నిర్మించిన ఈ చిత్రాన్ని ఆంధ్రాలో అన్నపూర్ణ స్టూడియోస్, తెలంగాణలో ఏషియన్ సినిమాస్ తెలుగులో విడుదల చేస్తున్నాయి. భార్య (ఐశ్వర్యా రాజేశ్) గురక కారణంగా భర్త (జీవీ ప్రకాశ్) సతమతమవుతుంటాడు. ఆ గురక కారణంగా వారి అనుబంధంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయనేది 'డియర్' కథాంశం. ''ఈ ప్రపంచంలో నాకు బాగా నచ్చేది ఏంటో తెలుసా? రాత్రిపూట మంచి నిద్ర. ఈ కథను ('డియర్'కి ఇచ్చిన వాయిస్ ఓవర్‌ని ఉద్దేశించి) నెరేట్ చేయడాన్ని ఎంజాయ్ చేశాను. అర్జున్ (జీవీ ప్రకాశ్ పాత్ర) భయానికి నేను కనెక్ట్ అయ్యాను. మీరూ కనెక్ట్ అవుతారనుకుంటున్నాను'' అంటూ 'ఎక్స్'లో 'డియర్' ట్రైలర్‌ని షేర్ చేశారు నాగచైతన్య. ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది.

మమ్మీ తిరిగొస్తోంది



• 'ది మమ్మీ' పోస్టర్

హాలీవుడ్ హారర్ బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ 'ది మమ్మీ' రీ రిలీజ్‌కు సన్నాహాలు మొదలయ్యాయి. స్టీఫెన్ సోమర్స్ దర్శకత్వంలో 1999లో విడుదలైన 'ది మమ్మీ' చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఈ యాక్షన్ అడ్వెంచరస్ హారర్ ఫిల్మ్‌లో బ్రెండన్ ఫ్రేజర్, రాచెల్ వీజ్, జాన్ హాన్నా, ఆర్నాల్డ్ వోస్లూ, జోనాథన్ హైడ్ లీడ్ రోల్స్‌లో నటించారు. జేమ్స్ జాక్స్, సీన్ డేనియల్ నిర్మించిన 'ది మమ్మీ' సినిమాను 1999 మే 7న యూనివర్సల్ పిక్చర్స్ పంపిణీ చేసింది. ఈ సినిమా విడుదలై పాతిక సంవత్సరాలు సమీపిస్తున్న సందర్భంగా ఏప్రిల్ 26న థియేటర్స్‌లో రీ రిలీజ్ చేస్తున్నట్లుగా యూనివర్సల్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది.

ఆర్‌జీవీ యువర్ ఫిల్మ్



• రామ్‌గోపాల్ వర్మ

దర్శక-నిర్మాత రామ్‌గోపాల్ వర్మ (ఆర్‌జీవీ) 'యువర్ ఫిల్మ్' అంటూ ఓ కాన్సెప్ట్‌ను క్రియేట్ చేశారు. ప్రేక్షకులే ఓ సినిమా నటీనటులు, సాంకేతిక నిపుణులను ఫైనలైజ్ చేసే విధానానికి శ్రీకారం చుడుతూ ఆర్‌జీవీడెన్.కామ్ అనే వెబ్‌సైట్‌ను మొదలుపెట్టారు ఆర్‌జీవీ. ఈ వెబ్‌సైట్‌లో నటీనటులు, సాంకేతిక నిపుణులు, క్లుప్తంగా సినిమా కథాంశం వంటి వివరాలను ఉంచుతారు. ఆడిషన్స్ ఇచ్చే వారి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ ఆడిషన్స్‌లో ప్రేక్షకులు ఎవరికి ఎక్కువ ఓట్లు వేస్తే, వారు ఆ ప్రాజెక్ట్‌కి ఫైనలైజ్ అవుతారు. అలా ఫైనల్ అయినవారితో ఆరు నెలల్లో సినిమా నిర్మిస్తారట రామ్‌గోపాల్ వర్మ. ఆర్‌జీవీ డెన్ ద్వారా భాషతో సంబంధం లేకుండా ఈ ఎంపిక జరుగుతుందని రామ్‌గోపాల్ వర్మ పేర్కొన్నారు.

గాయనిగా...



• ఆలియా భట్

'హైవే', 'హంప్టీ శర్మకీ దుల్హనియా' సినిమాల్లో హీరోయిన్‌గా నటించడంతో పాటు గాయకురాలిగా పాటలు పాడారు ఆలియా భట్. ఇలా గాయకురాలిగా కాస్త అనుభవం ఉన్నా కూడా స్వరాలాపనలో మరింత పట్టు సాధించేందుకు ఆలియా భట్ ప్రత్యేక శిక్షణ తీసుకోనున్నారని బాలీవుడ్ సమాచారం. ఎందుకంటే తన తాజా చిత్రం 'లవ్ అండ్ వార్'లో ఆలియా భట్ పూర్తి స్థాయి గాయకురాలి పాత్రలో కనిపిస్తారట. పాత్ర దృష్ట్యా కథలో చాలా పాటలు పాడతారట ఆలియా భట్. ఈ చిత్రం కోసమే ఆమె స్పెషల్ ట్రైనింగ్ తీసుకోనున్నారు. రణ్‌బీర్ కపూర్, విక్కీ కౌశల్ ఇతర లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ సినిమాకు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ఆరంభం కానుంది. ఈ సినిమా వచ్చే ఏడాది క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. పెళ్లి తర్వాత రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ స్క్రీన్ షేర్ చేసుకోనున్న ఈ సినిమాపై అంచనాలు ఉన్నాయి.

టిల్లులో రాధికలా...



• అశ్విని శ్రీ

'బిగ్ బాస్' ఫేమ్ అశ్విని శ్రీ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ 'మిస్ జానకి' ప్రారంభోత్సవం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. తొలి సన్నివేశానికి నిర్మాత సి. కల్యాణ్ క్లాప్ ఇచ్చారు. సతీష్‌కుమార్ దర్శకత్వంలో నాగరాజు నెక్కంటి నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 20న ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అశ్వినీ మాట్లాడుతూ- ''మిస్ జానకి' కథ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. 'డీజే టిల్లు' సినిమాలోని రాధిక పాత్రలా, ఈ సినిమాలో నేను చేసే జానకి పాత్ర కూడా గుర్తుండిపోతుందనుకుంటున్నాను'' అన్నారు. ''ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి'' అన్నారు దర్శక-నిర్మాతలు.

వేడుక వేళ.. ఆనంద హేల



• అమలా పాల్, జగత్ దేశాయ్

హీరోయిన్ అమలా పాల్ తల్లి కాబోతున్నారు. తాజాగా తన సీమంతం వేడుక ఫొటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. భర్త జగత్ దేశాయ్‌తో కలిసి అమలా పాల్ గుజరాత్‌లోని సూరత్‌లో ఈ వేడుక జరుపుకున్నారు. 'ట్రెడిషన్ అండ్ లవ్' అనే క్యాప్షన్‌తో అమలా పాల్ షేర్ చేసిన ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ వేడుక వేళ అమల, జగత్‌ల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇక కొన్ని సంవత్సరాలు రిలేషన్‌షిప్ కొనసాగించి 2023లో అమలా పాల్, జగత్ దేశాయ్ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.

రాజాసాబ్‌లో ఆత్మ...?



• సంజయ్ దత్

రాజా సాబ్‌తో ఆత్మరూపంలో మాట్లాడుతున్నారట సంజయ్ దత్. ప్రభాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రాజా సాబ్'. ఈ హారర్ థ్రిల్లర్ మూవీకి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, నిధీ అగర్వాల్, రిద్ది కుమార్ హీరోయిన్లుగా, ఓ కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపిస్తారనే టాక్ ఎప్పట్నుంచో వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. 'రాజాసాబ్' తాత-మనవడి నేపథ్యంలో సాగే కథ అని, ప్రభాస్‌కు తాతగా సంజయ్ దత్ కనిపిస్తారని టాక్. అంతేకాదు.. ఈ సినిమాలో ఆత్మ రూపంలో ప్రభాస్‌తో సంజయ్ దత్ మాట్లాడిన తర్వాతే కథ కీలక మలుపు తిరుగుతుందని ఫిల్మ్‌నగర్ భోగట్టా. మరి.. సంజయ్ దత్ ఆత్మగా ప్రభాస్‌తో ఏం చెప్పారు? అనేది తెలియాలంటే 'రాజా సాబ్' చిత్రం రిలీజయ్యే వరకు ఎదురు చూడాల్సిందే. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రారంభంలో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రెడ్డి/52Y/ విడో/ఇంటర్/సొంత ఇల్లు & సొంత బిజినెస్/7 ఎకరాల పొలం గల వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9703982351 [H-800468]

మాదిగ/30 సం॥/5'11"/B.Tech/ Job/SWE/Sal: 20L/PA/ Only Son Well settled in Hyd వరుడికి తగిన వధువు కావలెను. Ph: 6281925716 [HA-13853]

మాల/32 సం॥/5'9" / B.Tech / IIT/ 25L/PA/SWE/Job Settled in Hyd బాగా స్థిరపడిన వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9390933661 [HA-13853]

ఆర్యవైశ్య/29 / 5'9"/ B.Tech / MBA/ SWE/Job/ 20L P/A/ Well Settled వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8897091964 [HA-13853]

గంగపుత్ర (బెస్త)/ 29/5'8"/ M.Tech/ Govt.Job/18L P/A/ Own House వరుడికి తగిన వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9581616774 [HA-13853]

రజక/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. బ్యాంక్ మేనేజర్/ SBI/ 80,000/-PM/ 5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14249]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/ 29/5'11"/M.Tech, NIT/Govt. స్టీల్ ప్లాంట్ మేనేజర్/ 1Lakh.PM/ అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14249]

ముదిరాజ్ / B.Tech / C.Govt.Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/12 Lakhs. PA/ 5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14249]

క్రిస్టియన్ మాదిగ/M.Tech/C.Govt. ఇంజినీర్/BHEL/90,000/-PM/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-14249]

రజక/కట్నప్రసక్తి లేదు/B.Tech/C. Govt. Asst. మేనేజర్/SBI/1 Lakh. PM/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14249]

క్షత్రియ/హ్యాండ్సమ్, 26y / 175 cm, M.A, బెంగళూరులో ఫాదర్ వెల్ ఎస్టాబ్లిష్డ్ ఇండస్ట్రీ లిస్ట్, (50 సం॥ల క్రితం వైజాగ్ నుంచి వెళ్లిన) వరునికి సాంప్రదాయ డైనమిక్ వధువు కావలెను. CNB. Ph: 9845134062 [HA-14252]

SC మాదిగ/కట్న ప్రసక్తిలేదు/29/5'10"/ B.Tech (IIT), Indina Audit Accounts Officer C.Govt. 90,000/- PM SSC CGL Selection వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. Ph: 7095019114 [HA-14252]

78y/హైదరాబాద్ / రిటైర్డ్ OC కి ఏ బాదరబందీలేని బాగా చదువుకున్న సంస్కారవంతమైన భాగస్వామి కావలెను. No brokers డైరెక్ట్. Ph: 9440327374 [H-804846]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/ kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Catholic *MBA/1996/5'10"/500Cr *2001/5'8"/500Cr *B.Tech/Canada/ 1990/ 6'/ 15Cr *USA-Citizen/ 1994/ MS/ 5'7"/ 150K/5Cr *Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309

Reddy/Divorcee *B.Tech / Builder/ 1994 / 5'11"/300Cr *1981/5'8"/ 500Cr *USA - Citizen /1976 / 6"/ Rich / 280K. * Cont: K. C.Reddy-Hyd- Ph: 9347807015

Reddy/USA-Doc *1995/5'8"/10Cr *1998 /5'8"*1992/5'11"/ 10Cr *1983/ 5'6"/50Cr *1975 / 6'/ 10Cr * 1990/6"/ 50"Cr * Cont : K.C.Reddy-Hyd- Ph: 9849321309

Reddy/MBBS/PG/DM *1995/ 5'10"/ 400Cr *1996/6'/ 50Cr *1994/5'10"/75Cr *1993/ 5'10"/ 50"Cr *1993/5'11" / 20Cr *1989/ 5'9"/ 30Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/IIT/IIM/B.Tech/MBA *1994/ 5'9"/ 30Cr/ 1Cr/ yr * 1994/5'11"/ 70L/yr / 25Cr * 1992/ 5'9"/85L/yr *1996/5'7"/50L/yr/ 20 Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/Good Business *B.Tech/MBA/ 1989/5'11"/500Cr *1991/5'11"/400Cr *1995/6'/ 100Cr *1994/5'11"/150Cr *1994/5'10"/100Cr. *Cont : K.C. Reddy - Hyd. Ph: 9347807015.

Reddy/Good Business/B.Tech/ 1995/ 5'10"/250Cr *1997/6'400Cr *1994/ 5'11"/ 250Cr * 1997/6'/ 150Cr *1990/6" / 1000Cr. * Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA * 1989/ 5'8"/ 200K *1991/ 5'11"/140K/200Cr * 1987/ 5'9"/150K/50Cr *1990/5'7"/ 120K/ 50Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/B.Tech/MS/ H1/ USA *1997/6'/ 400Cr *1995/5'7"/300K/10Cr *1995/ 5'10"/ 220K/ 70Cr * 1995/6'/ 200K / 20Cr * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS / H1/USA/1996/5'11" / 150K/50Cr *1997/5'9"/60Cr *1994/5'9"/ 120K/150Cr *1995 / 5'9"/110K / 50Cr. * Cont. K.C.Reddy- Hyd-Ph: 9347807015 [P-844]

వరుడు కావలెను

Reddy/Catholic *MBA/1998/5'5"/200Cr *B.Tech/1996/5'5" *MS/ USA/ 2000/ 5'4"/ 100Cr *1992/5'5" *1993/5'3"/B.Tech/500"Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ Divorcee *B.Tech/1985/5'5"/ 400Cr *MBBS/MD/ 1994/5'5"/100Cr *1991/ 5'2"/ 40Cr *1986/5'6"/50Cr *1993/ 5'8"/ 40 Cr. *Cont:K.C.Reddy-Hyd-Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1 / USA *IIT/1996/ 5'7" *1997/5'5"/15Cr*1996/5'8"/15Cr*1997/ 5'4"/200K *1997/5'8"/12Cr *1990/ 5'8"/ 100 Cr. * Cont:K.C.Reddy-Hyd-Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/ USA *1997/ 5'5"/ 60Cr *1989/5'6"/ 30Cr *1996/5'8"/100K *1996/5'3"/ 20"Cr *1999 / 5'6"/200Cr. * Cont : K.C. Reddy -Hyd-Ph: 9849321309

Reddy/ USA - Doc*1996 / 5'8"/40Cr *1996/ 5'2"/20Cr *1995/5'7"/ *1992/5'5"/ 50Cr *1992/5'4"/50Cr *1985/5'4"/50Cr. *Cont: K.C.Reddy-Hyd.Ph: 9347807015

Reddy/MBBS/PG/1998/5'9"/50Cr *1995/ 5'7"/ 15Cr *1996/5'8"/ 40Cr *1998/5'7"/ 50Cr *1990/5'10"/15Cr *1990/5'6"/100Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ MBBS/ PG/ DM/1995/5'5"/100Cr *1997/5'6"/500Cr *1994/5'6"/100Cr *1993/ 5'2"/ 20Cr *1998/5'6"/20Cr *1998/5'5"/25Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/ B.Tech / 1998/5'5"/100Cr *1996/ 5'4"/ 30Cr *1998/5'4"/40Cr *1995/5'3"/50Cr *1993/ 5'7"/ 100Cr * 1992 / 5'3 1/2" / 40Cr. * Cont. K.C.Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/1997/5'4"/ 150Cr *1995/ 5'8"/ 100Cr *1994/5'6"/100Cr *1995/ 5'7"/ 150Cr *1994/5'3"/400Cr *1999/5'8"/15Cr. * Cont : K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/ B.Tech / SWE / 1999 / 5'7"/100Cr *1997/5'6"/30Cr*1996 /5'4"/30Cr *2000/ 5'4"/ 30Cr *2000/5'5"/100Cr. * Cont: K.C.Reddy-Hyd.Ph: 9347807015/9849321309

పద్మశాలి/B.Tech/ C. Govt. బ్యాంక్ క్లర్క్/ SBI / 50,000/-pm/ 5'8" ఎత్తు/ 27 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-14255]

SC మాల/ ఏకైక కుమారుడు/ M.Tech, IIT/ C. Govt. GST ఇన్స్పెక్టర్/ 80,000/- pm/ 5'8" ఎత్తు/ 31 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8897389698 [HA-14255]

2వ పెళ్లి/ Caste No Bar/B.Com (Comp)/ Govt. ఆపరేటర్/ పోలీస్ Dept./70,000/-pm/ 5'8" ఎత్తు/ 40 సం॥ల పిల్లలులేని వరుడికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-14255]

SC మాదిగ/B.Tech (EEE)/ C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 14 Lakhs PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. కట్న ప్రసక్తిలేదు. Ph: 6304407230 [HA-14255]

SC మాల/క్రిస్టియన్/ కట్నప్రసక్తిలేదు/ M.Tech/ C. Govt. కస్టమ్స్ ఇన్స్పెక్టర్/15 Lakhs PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-14255]

యాదవ/కట్నప్రసక్తిలేదు/ M.Tech, NIT/ Govt. AEE/ ట్రాన్స్‌కో/ 18 Lakhs PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-14255]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 27, 6' 1", Engineer, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BS, MS, 36, 5' 11", Hyderabad, Handsome, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6', Infosys, SWE, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS IT (IIT), MS, 30, 6'2", Sr. Engineer, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, MS, 28, 5' 5", Analyst, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 26, 5' 6", SWE, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 29, 5' 7", SWE, 22L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 33, 5' 3", 100 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 29, 5' 11", Sr. Cloud DevOps, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, PG, 30, 5' 9", Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 30, 5' 11", PG Doctor, 20 Crores, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MS, 34, 5' 10", SWE, 12 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 4", Developer, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 3", Product Manager, 150 K, 8 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 8", PG Doctor, 10 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 33, 5' 4", Sr. Associate, 18 L P/A, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

Caste No Bar/ Divorce/ (Father-Yadav, Mother-Kamma)/ 32/6'/ MBA/ LLM, గోల్డ్ మెడలిస్ట్ 26 Lakhs PA/ 40 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9346344474 [HA-14255]

రెడ్డి/41/5'.10"/B.Sc/రెండవపెళ్ళి/ Business /Own House/Car/1 Lakh/ 2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి, OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను. (డైరెక్ట్). 9848230725. [T-1252690]

డైరెక్ట్ కాంటాక్ట్ ఆర్యవైశ్య. 46Yrs/5'.5"/ బిజినెస్, జాబ్, 30Cr. స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను (నో బ్రోకర్స్). 9182161015, 7680872085. [T-3516]

ఆర్యవైశ్య 49-5' 6" MA ప్రైవేట్ జాబ్ ఏ బాదరాబంది లేని ఒంటరి వరునికి 1, 2వ వధువు కావలెను. ఇల్లరికం OK, డైరెక్ట్ Cont : 70953 79309 [Y-784290]

Christian Mala / Central University Professor, 42 Years, 5'7", Fair. + / - 30 years Bride Required. Ph: 9885757388, 9494964312 [HA-18]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/34y/నెలకు లక్ష రూపాయల ఆదాయం. Hyd లో సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి ట్రస్ట్ తెలంగాణ వధువు కావలెను. డైవర్స్/విడో OK కుల, కట్న ప్రసక్తి లేదు. డైరెక్ట్ Ph: 7989079290 [H-801605]

వెలమ / 5'8"/ 33/ Diploma/ Fair/ తల్లి, తండ్రిలేని ఏకైక వరునికి OC లేక BC వధువు కావలెను. డైరెక్ట్ వాట్సప్ సెల్ : 8331961507 [K- 1185979]

కోమట్ల అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35y ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, 36 వేలు, ఆస్తి 80 లక్షలు. M.Sc., M.Ed. నల్లగొండ జి॥, చండూర్. చదువు లేకున్నా సరే. సంప్ర॥ సెల్ : 9121325068 [Y-798319]

వరుడు కావలెను



రెడ్డి/2nd మ్యారేజ్/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ Age:29, Qly: డిగ్రీ/ సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికం Ok). Ph: 9515673252 [HA-14252]

బ్రాహ్మణ/33yrs/5'2"/ఇంటర్/29yrs/ 5'4"/ డిగ్రీ/26yrs/5'2"/MBA వధువులకు వరులు కావలెను/రిక్రూట్‌మెంట్/Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా OK. Ph: 9959725419 [H-804844]

యాదవ్/ఎర్రశాఖ అప్పర్ మిడిల్/ 37/ 5'4" ఎత్తు / యం.ఫార్మసీ వధువుకి Hydలో జాబ్ కల్గి, లక్ష రూ. PM అపై ఆదాయం కల్గిన యాదవ్ వరుడు మాత్రమే కావలెను. డైరెక్ట్ ఫాదర్ ఫోన్ : 9989597799 [H-801686]

కాపు/38yr/ఫెయిర్/కుల పట్టింపు లేదు/ Govt. ఎంప్లాయ్/ 1 లక్ష (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ/ సొంత ఇల్లు కలిగిన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర : 9640133485 [H-804846]

2వ పెళ్లి/డైవర్స్/37Yrs/కుల పట్టింపులేదు/Govt. ఎంప్లాయ్ 1.50 లక్షలు (PM) వెల్ సెటిల్డ్ పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK & Any Profession OK) సంప్ర : 9133715309, 9032445378 [H-804844]

రెడ్డి/32yr/5'5"/ఫెయిర్/కుల పట్టింపు లేదు/ PG/Govt.ఎంప్లాయ్ 80K (PM)/వెల్ సెటిల్డ్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8008474869 [H-804844]

రెడ్డి/విడో/ఒంటరి/55Y/Hyd lo Own Hostels rents/సొంత ఫ్లాట్ షోరూం/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-804844]

పద్మశాలి/ విడో / 59y / తెల్లనిచాయ/ డిగ్రీ/ప్రైవేట్ జాబ్/చిన్న ఇల్లు గల ఒంటరి వధువుకు స్నేహ పూర్వకమైన వరుడు కావలెను. Ph: 9030993696 [H-800468]

రెడ్డి/విడో/60/5'5"/V.Fair/Govt (RM) రిటైర్డ్/పెన్షనర్/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల కొబ్బరితోట/ బిజినెస్/ 2L/PM/ఏ బాదరబందీలేని సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. ఇల్లరికం OK. Ph: 9492718486 [H-800468]

కాపు/55y/విడో/పెన్షనర్/ఆంధ్రా & తెలంగాణాలో ప్రాపర్టీస్ కలిగిన వధువుకు కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9932008377 [H-800468]

కాపు/CNB/IInd Mach/42/5'4"/MBA సెంట్రల్ Govt. Job/10L P/A/ Own House అందమైన వధువుకు వరుడు కావలెను (No Issues) 7702195227 [HA-13853]

కుల ప్రసక్తి లేదు/ 2వ పెళ్లి/ B.Tech/ SWE/Hyd/1 Lakh PM/5'4" ఎత్తు/33 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14249]

క్రిస్టియన్ మాల/50 లక్షల ఆస్తి/ఏకైక కుమార్తె / 25/5'5"/B.Tech / Govt.A.E.E/ ఇరిగేషన్ Dept/50,000/-PM/ అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14249]

వడ్డెర/B.Tech/C.Govt.Asst.మేనేజర్ /కెనరా బ్యాంక్/55000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14249]

యాదవ/50 లక్షల ఆస్తి/B.Tech/Govt. Sr. Asst./డెల్వేర్ & ఎడ్యుకేట్ Dept/45000/-PM/ 5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14249]

SC హిందూ మాల/M.Tech/Govt. గ్రూప్ -II ఆఫీసర్/రెవెన్యూ Dept/62000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-14249]

రెడ్డి/విడో (కుల, ఆస్తి ప్రసక్తిలేదు)/A:30, H:5.5, Qly: B.Com, Own Shops, Agriculture Land గల అందమైన వధువుకి వరుడు కావలెను. 1st or 2nd (ఇల్లరికం Ok). Ph: 9030062353 [HA-14252]

Reddy/60y/5'4"/ V.ఫెయిర్, సొంత ఇల్లు, రెంట్స్, రిటైర్డ్- పెన్షనర్, 25 ఎకరాల పొలం/ షాపింగ్ మాల్, ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. Ph: 9133264812 [HA-14252]

BC/43/5'2"/ డిగ్రీ, వ్యాపారం 5L PM, 60 కోట్ల స్థిరాస్తి, Hyd లో సొంత బంగ్లా, బాగా స్థిరపడి బాధర బందీలేని ఏకైక అందమైన వధువుకు ప్రొఫెషనల్ వరుడు కావలెను. Ph: 9573943211, 8125132949 [HA-14252]

(కుల పట్టింపులేదు) రెడ్డి/26y/5'4"/ B.Tech/ పెద్ద స్థిరాస్తి కలిగి తండ్రిలేని ఏకైక వధువుకు మిడిల్ క్లాస్ వరుడు కావలెను. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చేయండి. Ph: 9885492498 [HA-14252]

ఆర్యవైశ్య/22y&24y&25y&27y&29y&31y&32y & 34y&36y&38y&40y&42y&44y&45y&46y&48y&50y &52y&53y&55y&57y&58y & 60y&62y / జి. సుప్రజా గుప్తా "మా సేవ" (Since 1998): PH/WA: 9291503949 [HA-14252]

ఉగాది శుభాకాంక్షలు అందరికీ.. రెడ్డి/1997/5'4"/ ఫెయిర్/MBA/ కోట్ల ఆస్తి, గుణము గల మంచి వధువుకి మంచి వరుడు కావలెను. వెరీ వెరీ అర్జెంట్. వాట్సప్: 8187053655, 6303293337 [HA-14252]

SC మాల హిందూ/B.Tech/ 25 y/5'4"/ సాఫ్ట్‌వేర్, ఇన్ఫోసిస్ (Hyd) 60K per month/ చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [HA-14252]

రెండవ పెళ్లి/డివోర్స్/41/Dept of infrastructure & investment /1 L PM/Own House/ 10Acr Lands/కోట్ల ఆస్తులు గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. సంప్ర : 9550283044 [H-804846]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్ *29/5'4"/B.Sc *33/5'3"/ఇంటర్ *35/5'3"/B.Sc వధువులకు వరులు కావలెను. పురోహితులు కూడా సంప్ర: 7842635086 [HA-14255]

కమ్మ/B.Tech (EEE)/Govt. Asst. Exq. ఇంజినీర్/ ట్రాన్స్‌కో/ 90,000/-pm/ 5'3" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9618579861 [HA-14255]

SC మాల & క్రిస్టియన్/M.Tech/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI / 65,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల ఏకైక కుమార్తె అయిన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-14255]

వేదికలు



రజక వివాహవేదిక: (Estd-1994) డాక్టర్స్, ఇంజనీర్స్, Govt Jobs ABROAD సంబంధాలకై సంప్ర॥ కోట్ల శ్రీనివాస్ Ph: 8106303155, 9391265304 [H-800468]

వయసు, చిరునామా, ఉద్యోగం ధ్రువీకరించబడిన అన్ని వర్గాల వధూవరుల సంబంధాలకై www.Trustedmatrimony.in లో Reg. చేసుకోండి. 9966464141 (తక్కువ చార్జీలు). [HA-2382]

1st (or) 2nd వివాహం, Govt. Emp. Reddy, Mudiraj, Gowda, Padmashali or All Caste వాళ్ళకి, వధువుకి, వరుడికి, సంబంధం చూస్తాము (OR) ఇల్లరికం Call: 9381696641 [H-804844]

క్రైస్తవ వివాహ పరిచయ వేదిక. ఏప్రిల్ 17, ఉ.10-సా.4 గం. వరకు సికింద్రాబాద్ YMCA లో ప్రొఫైల్స్ వాట్సాప్ చేయండి. 7330957771 www.christianholymatrimony.com [HA-97068]

"శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో TM Estd: 1995 గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, 1st/2nd, డి/విడో సంబంధాలకై సం॥ లింగాల కాంప్లెక్స్ DSNR, HYD వ్యవస్థాపకులు : Late S.నారాయణ గౌడ్. సం॥ S.నాగమణి గౌడ్. 8790690309 [H-800467]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Kiran, Ph: 7702272594 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14253]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14253]

AryaVysya, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Kiran, Ph: 7702272594 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14253]

Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Kiran, Ph: 7702272594 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14253]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14253]

ఫ్రీ రిజిస్ట్రేషన్, 1 & 2వ, లేట్ మ్యారేజ్, బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, రెడ్డి, వెలమ, కాపు, గౌడ్స్, వైశ్యులు, SC, STలతో క్యాస్ట్ వెరిఫైడ్ ప్రొఫైల్‌తో సంబంధాలు కలవు. Ph: 8125033701 [H-804846]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8688006130 [H-804846]

పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ.తెనాలి (గుంటూరు జిల్లా) వారి 13వ వివాహ పరిచయ వేదిక కార్యక్రమము 28.04.2024 ఆదివారము ఉ.9 గం.ల నుండి. 9963924665, 9849851322. [T-244]

Personal Service- అన్ని కులాలు, అన్ని జిల్లాలు సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్,అబ్రాడ్ మొదటి, రెండవ, లేట్ మ్యాచ్‌లు తొందరగా చూడబడును. పూర్ణ మాట్రిమని, తిరుపతి, 7093722724. [T-2925]

★

14/04/2024 బ్రాహ్మణ వధూ-వరుల స్వయంవరం (online) Free Registration bhavanimatrimony, Hyd. 9704656103/ (9533608887-Whatsapp No) [HA-785]

మరోసారి ఏనుగు వస్తే ప్రణాళికతో వ్యవహరించాలి

రాష్ట్రంలోకి ఏనుగు ప్రవేశంపై అటవీ అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచన



సాక్షి, హైదరాబాద్: మహారాష్ట్ర అడవుల నుంచి తెలంగాణలోకి ఏనుగు ప్రవేశించడం వంటి ఘటనలు భవిష్యత్‌లో జరిగితే అనుసరించాల్సిన కార్యాచరణపై కచ్చితమైన ప్రణాళికలతో సిద్ధంగా వుండాలని అధికారులను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. గత నాలుగు రోజులుగా కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రజలను భయాందోళనలకు గురిచేసి, ఇద్దరి మరణానికి కారణమైన ఏనుగును తిరిగి మహారాష్ట్ర అడవుల్లోకి మళ్లించడంలో తెలంగాణ అటవీ శాఖ చేపట్టిన చర్యలు ఫలించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులను, సిబ్బందిని మంత్రి అభినందించారు.

ఇళ్లకు రోజూ నీళ్లు సరఫరా చేయాల్సిందే

సందీప్‌కుమార్ సుల్తానియా ఆదేశాలు

సాక్షి, హైదరాబాద్: వేసవి, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో తాగునీటికి సంబంధించి సమస్యాత్మక ఆవాసాలను గుర్తించాలని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రోజూ నీటి సరఫరా అయ్యేటట్టు చూడాలని సంబంధిత చీఫ్ ఇంజనీర్లను పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఆదేశించారు. ఈ నెల 12 నాటికి అన్ని పంపు సెట్లు, పైప్ లైన్ల మరమ్మతులు పూర్తి చేయాలని మిషన్ భగీరథ నిర్వహణ సంస్థలకు నిర్దేశించారు. శనివారం మిషన్ భగీరథ నిర్వహణ సంస్థలు, పంప్ సెట్స్- సివిల్ ఏజెన్సీలైన మేఘా ఇంజనీరింగ్, రాఘవ కన్‌స్ట్రక్షన్స్, ఎన్‌సీసీ, ఎల్ అండ్ టీ, ఐహెచ్‌పీ, కోయ అండ్ కంపెనీ., ప్రతిభ ఇండస్ట్రీస్, జీవీపీఆర్, కేఎల్ఎస్ఆర్ తదితర సంస్థలతో నీటి సరఫరా నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సుల్తానియా మాట్లాడుతూ అన్ని గ్రామీణ ఆవాసాలలోని ప్రతి ఇంటికీ తాగునీటిని సరఫరా చేయడం శాఖ బాధ్యత అని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ఇంజనీర్-ఇన్-చీఫ్ జి. కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చమన్‌ఖాన్‌దొడ్డిపై నివేదిక ఇవ్వండి

- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం
- గ్రామాన్ని సందర్శించిన ఆర్డీఓ, తహసీల్దార్
- 'సాక్షి' కథనంతో కదిలిన యంత్రాంగం
- తరతరాలుగా ఇక్కడే జీవనం సాగిస్తున్నామని గ్రామస్తుల మొర

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్/ గద్వాల రూరల్: ''మా ముత్తాత, తాత, తండ్రుల నుంచి ఇక్కడే పుట్టి పెరిగినం.. ఇప్పుడొచ్చి ఉన్నఫళంగా ఊరు వదిలేయమంటే ఎట్లా సారూ.. తట్టా, బుట్టా సర్దుకుని ఎక్కడికి పోవాలి.. ఎట్లా బతకాలి.. మేం ఎక్కడికి పోం.. మా తాతలు, తండ్రులు ఇక్కడే పుట్టి ఈ మట్టిలోనే కలిసిపోయారు.. మేం కూడా చచ్చే దాకా ఇక్కడే ఉంటా''మంటూ చమన్‌ఖాన్‌దొడ్డి గ్రామస్తులు గద్వాల ఆర్డీఓ రామచందర్, గట్టు తహసీల్దార్ సరితారాణితో మొరపెట్టుకున్నారు. శుక్రవారం 'సాక్షి'లో 'ఈ ఊరు మాది.. ఖాళీ చేయండి' శీర్షికన ప్రచురితమైన కథనానికి కలెక్టర్ బీఎం సంతోష్ స్పందించారు. చమన్‌ఖాన్‌దొడ్డిని క్షేత్రస్థాయిలో సందర్శించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో శనివారం ఆర్డీఓ, తహసీల్దార్‌తో పాటు సర్వేయర్ నర్సింహులు ఆ గ్రామాన్ని సందర్శించి..



చమన్‌ఖాన్‌దొడ్డిలో గ్రామస్తుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఆర్డీఓ రామచందర్

మొత్తం కలియదిరిగారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. గ్రామానికి సంబంధించి సమగ్ర వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బోయ, కుర్వ, ముస్లిం, గౌడ సామాజిక వర్గాలకు చెందిన వారు 80 ఏళ్లకు పైనే నివసిస్తున్నామని చెప్పారు. ఇంటి పన్ను కడుతున్నామని, ఇళ్లకు సంబంధించిన డాక్యుమెంట్లు కూడా ఉన్నాయని వివరించారు.

ఆ ముగ్గురు బెదిరిస్తున్నారు

చమన్‌ఖాన్‌దొడ్డి పరిధిలో ఉన్న భూమి తమదంటూ ముగ్గురు వ్యక్తులు కోర్టుకు వెళ్లి ఉన్నఫళంగా గ్రామం మొత్తం ఖాళీచేయమని బెదిరిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులతో మాట్లాడిన తర్వాత అధికారులు గట్టులో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి చమన్‌ఖాన్‌దొడ్డికి సంబంధించి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. సర్వే నంబర్ 129లో మొత్తం 11.03 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు. ఇందులో ఎల్ఆర్ఈపీలో ఇళ్ల నిర్మాణాలు ఉన్నట్లుగా రికార్డులు చెబుతున్నట్లు అధికారులు తెలిపారు.

కలెక్టర్‌కు నివేదిస్తాం : రామచందర్, ఆర్డీఓ

'సాక్షి'లో వచ్చిన కథనం మేరకు కలెక్టర్ ఆదేశాలతో చమన్‌ఖాన్‌దొడ్డిని సందర్శించాం. గ్రామానికి సంబంధించిన వివరాలను ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నాం. గ్రామస్తుల అభిప్రాయాలు, తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు సమర్పిస్తాం.

నివేదిక మేరకు చర్యలు : బీఎం సంతోష్, కలెక్టర్

'సాక్షి'లో చమన్‌ఖాన్‌దొడ్డి గ్రామానికి సంబంధించి వచ్చిన కథనాన్ని పరిశీలించాం. దీనిపై సమగ్ర విచారణకు ఆర్డీఓ, తహసీల్దార్‌ను ఆదేశించాం. వారు ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వ పరంగా అవసరమైన చర్యలు తీసుకుంటాం.

'గాంధీ'లో డయాలసిస్ హబ్ ప్రారంభం

- దేశంలోనే తొలి డయాలసిస్ స్పోక్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు
- 22 ప్రభుత్వ డయాలసిస్ కేంద్రాలతో అనుసంధానం
- అందుబాటులోకి 24 గంటలపాటు సేవలు



సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో డయాలసిస్ హబ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

గాంధీ ఆస్పత్రి: సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి మరో అరుదైన ఘనత సాధించి డయాలసిస్ రోగులకు తీపికబురు అందించింది. దేశంలోనే తొలి డయాలసిస్ స్పోక్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఉత్తర తెలంగాణలోని 22 ప్రభుత్వ డయాలసిస్ కేంద్రాలను అనుసంధానిస్తూ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ నెఫ్రాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ హబ్‌ను ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీహరి, నెఫ్రాలజీ హెచ్ఓడీ మంజూష శనివారం ప్రారంభించారు.

డయాలసిస్ కేంద్రాలతో వీడియో కాన్ఫరెన్స్‌లకు వీలు..

డయాలసిస్ హబ్ ఏర్పాటుతో కిడ్నీ వ్యాధి బాధితులు ఆయా సెంటర్లలో చికిత్స పొందుతున్న డయాలసిస్ రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం కలుగుతుందని రాజారావు చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నిరంతరం సేవలు అందిస్తుందని, నిష్ణాతులైన వైద్యులు 24 గంటలపాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయా సెంటర్లలో రోగులకు డయాలసిస్ సమయంలో క్లిష్ట సమస్యలు తలెత్తినా అక్కడి వైద్యులు కమాండ్ కంట్రోల్‌లోని నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి బాధితులను ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని వివరించారు. అవసరమైన రోగులకు జీవన్‌దాన్ ట్రస్ట్ ద్వారా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ నెఫ్రాలజీ వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రిజర్వేషన్ల పరిమితి తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం

- ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్ రెడ్డి



ముషీరాబాద్ (హైదరాబాద్): రిజర్వేషన్ల పరిమితిని 50 శాతానికి మించి అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి. కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. జాతీయ సర్వేలు కాంగ్రెస్ పార్టీకి 40 లోక్‌సభ స్థానాలకు మించి రావని చెబుతున్న నేపథ్యంలో, రిజర్వేషన్ల తేనెతుట్టెను కదిపి సింగిల్ డిజిట్‌కు పరిమితం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. అగ్రవర్ణ పేదల పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో ఇతర వర్గాలకు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ తప్పిదాలు, ఆయన అహం కారణంగా కాంగ్రెస్ గెలిచిందనే విషయం మరచి పోతోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రెడ్డి కార్పొరేషన్‌తో పాటు అన్ని వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆదుకుంటున్న నేపథ్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో రిజర్వేషన్ల అంశాన్ని తొలగించి తీర్మానం చేసి పంపాలని కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

12లోగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

జర్నలిస్టులకు సమాచార శాఖ సూచన

సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ సాధారణ ఎన్నికల పోలింగ్ వార్తల కవరేజీకి ఎలక్షన్ అథారిటీ లెటర్ల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం ఈ నెల 12లోగా ఫారం-12 దరఖాస్తులను సమర్పించాలని రాష్ట్ర సమాచార, ప్రజాసంబంధాల శాఖ కోరింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే జర్నలిస్టులు రాష్ట్ర సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద ఉన్న పబ్లిసిటీ సెల్ కార్యాలయంలో ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని శనివారం ఓ ప్రకటనలో కోరింది. ఓటర్ గుర్తింపు కార్డు, అక్రెడిటేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని సూచించింది. ఆన్‌లైన్ ఓటర్ పోర్టల్‌లో తమ ఎపిక్ నంబర్‌ను సరిచూసుకుని దరఖాస్తును నింపాలని కోరింది.

బూటకపు ఎన్‌కౌంటర్లకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత

మావోయిస్టు పార్టీ బీకే కమిటీ కార్యదర్శి ఆజాద్

చర్ల: బూటకపు ఎన్‌కౌంటర్లకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని.. ములుగు జిల్లా ఎస్పీ కనుసన్నల్లోనే ఎన్‌కౌంటర్ల పరంపర కొనసాగుతోందని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు జిల్లాల డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాకు లేఖ విడుదల చేశారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్.. అన్ని రాజకీయ పార్టీలూ మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతోనే పనిచేస్తున్నాయని విమర్శించారు. ఆదివాసీ ప్రాంతాల్లోని విలువైన ఖనిజ వనరులను బడా కంపెనీలకు తాకట్టు పెట్టేందుకు ఆదివాసీ ఉద్యమాలను రాక్షసంగా అణగదొక్కుతున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర సరిహద్దుల్లో ముగ్గురు మావోయిస్టులపై విషప్రయోగం చేసి, చిత్రహింసలకు గురిచేసి హతమార్చడంతో పాటు ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లారని ఆజాద్ ఆరోపించారు. తాజాగా బీజాపూర్ జిల్లాలో తెలంగాణ గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ, కోబ్రా పోలీసులకు.. మావోలకు జరిగిన పోరాటంలో ముగ్గురు మావోయిస్టులు అమరులయ్యారని తెలిపారు. ఇందులో తెలంగాణ ఎస్‌జెడ్‌సీ సభ్యుడు సాగర్, ఏరియా కమిటీ మెంబర్ మణిరాంతో పాటు మరొకరు అమరులయ్యారని ఆజాద్ వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌కు ములుగు జిల్లా ఎస్పీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

క్లుప్తంగా...



తిరుమల శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి శనివారం దర్శించుకున్నారు.

ఓవోయిడ్ ఫార్మా కంపెనీ డైరెక్టర్‌పై కేసు నమోదు

సాక్షి, హైదరాబాద్: ఫోర్జరీ సంతకాలతో డ్రగ్ లైసెన్స్‌ను తయారు చేసిన ఓవోయిడ్ ఫార్మా కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ నరసపల్లి రాముడుపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారుల ఫిర్యాదు మేరకు రాముడుపై ఐపీసీ సెక్షన్ 420 (మోసం), 468 (ఫోర్జరీ) కింద కేసు నమోదు చేసినట్లు డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. అనుమతి లేకుండా మందులు తయారు చేస్తున్నారన్న సమాచారంతో డీసీఏ అధికారులు సదరు ఫార్మా కంపెనీలో సోదాలు నిర్వహించి రూ.23.93 లక్షల విలువైన మందులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే సోదాల్లో భాగంగా డ్రగ్ లైసెన్స్‌ను ఫార్మాకంపెనీ యాజమాన్యం ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఈ అంశంపై డీసీఏ అధికారులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.


3 వారాల్లో రూ.31.12 కోట్ల నగదు స్వాధీనం

సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత నుంచి గత మూడు వారాల్లో రాష్ట్రవ్యాప్తంగా సోదాల్లో రూ. 31.12 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసు శాఖ వెల్లడించింది. మార్చి 16న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి శనివారం వరకు రూ. 3,21,13,070 విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది. ఈ మేరకు డీజీపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 466 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో 85 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేస్తున్నట్టు పోలీసు శాఖ వివరించింది. అలాగే 16.897 కిలోల బంగారం, 36.532 కిలోల వెండి పట్టుబడినట్టు తెలిపింది. నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులు కలిపి మొత్తం రూ.49 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది.

ఉప్పల్ స్టేడియానికి కరెంట్ కట్‌పై విచారణ

సాక్షి, హైదరాబాద్: ఉప్పల్ స్టేడియానికి విద్యుత్ సరఫరా నిలిపివేసిన ఘటన విషయంలో విద్యుత్ శాఖపై వచ్చిన ఆరోపణలపై విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్పీని ఆదేశించారు. ఉప్పల్ స్టేడియంలో గత శుక్రవారం ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉండగా, ఒక రోజు ముందు విద్యుత్ సరఫరాను స్థానిక విద్యుత్ అధికారులు నిలుపుదల చేయడంపై వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. విద్యుత్ బిల్లుల బకాయిలను చెల్లించకపోవడంతోనే సరఫరాను నిలుపుదల చేసినట్టు విద్యుత్ అధికారులు పేర్కొనగా, ఐపీఎల్ మ్యాచ్ టికెట్ల కోసం చేశారని హెచ్‌సీఏ వర్గాలు ఆరోపించాయి. క్రికెట్ అభిమానులను నిరుత్సాహ పర్చరాదనే ఉద్దేశంతో ఆ వెంటనే విద్యుత్ సరఫరాను విద్యుత్ శాఖ పునరుద్ధరించింది. దీంతో శుక్రవారం ఐపీఎల్ మ్యాచ్ సాఫీగా జరిగింది. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.






నాడు జలకళ.. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టులో గత ఏడాది జూలై నెలలో కురిసిన వర్షాలకు కడెం ప్రాజెక్టు వద్ద భారీగా నీరు చేరి గేట్ల పైనుండి ప్రమాదకరంగా ప్రవహించింది. ప్రాజెక్టుకు ప్రమాదం తప్పింది. జూన్, జూలై నెలల్లో ప్రాజెక్టు దిగువనున్న పంట పొలాలు కళకళలాడుతూ కనిపించాయి. ఈ ఏడాది ఎండల తీవ్రతకు కడెం ప్రాజెక్టు డెడ్ స్టోరేజ్‌కు చేరుకుంది. ఇప్పుడు యాసంగిలో పంటలు వేద్దామంటే చుక్క నీరు లేక.. పంట పొలాలు కళ తప్పాయి. **నేడు విలవిల..**

\- సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

గ్రేటర్ ఓటర్లు బద్ధకస్తులే!



సాక్షి, హైదరాబాద్

ఎన్నిక ఏదైనా సరే.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోలింగ్ అతి తక్కువగా నమోదవుతూ వస్తోంది. నిర్లక్ష్యం, ఉదాసీనత కారణాలేమైనా ఇక్కడి ఓటర్లు బద్ధకస్తులేనన్న అభిప్రాయం నెలకొంది. ఎన్నికల సంఘం ఓటరు అవగాహన కార్యక్రమాలు ఎన్ని చేపట్టినా ఫలితం ఉండటం లేదు. 2019 సార్వత్రిక ఎన్నికలలో దేశంలో తక్కువ ఓటింగ్ శాతం నమోదైన 50 లోక్‌సభ నియోజకవర్గాల్లో నాలుగు తెలంగాణలోనే ఉన్నాయి. ఈ నాలుగు హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల సెగ్మెంట్లు గ్రేటర్ హైదరాబాద్‌లోనివే కావడం గమనార్హం.



హైదరాబాద్‌లో అత్యల్పంగా 44.84 శాతం ఓటింగ్

దేశవ్యాప్తంగా 50 లోక్‌సభ స్థానాల్లో జాతీయ సగటు కంటే తక్కువ పోలింగ్

- అందులో మన రాష్ట్రంలోని నాలుగు నియోజకవర్గాలు
- ఆ నాలుగూ గ్రేటర్ హైదరాబాద్‌లోని లోక్‌సభ స్థానాలే..
- సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్లలోనూ తక్కువగానే నమోదు..
- పోలింగ్ కేంద్రాలను పెంచకపోవడమూ తక్కువ పోలింగ్‌కు కారణమే
- అవగాహన కార్యక్రమాలకే పరిమితమవుతున్న ఈసీ

➤ 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ సగటు అయిన 67.4 శాతం కంటే తక్కువ పోలింగ్ జరిగిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ (62.7 శాతంతో) ఏడో స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా అత్యల్ప ఓటింగ్ జరిగిన నియోజకవర్గాల్లో హైదరాబాద్ 4వ స్థానంలో నిలిచింది. సికింద్రాబాద్ 7వ, మల్కాజ్‌గిరి 12వ, చేవెళ్ల 25వ స్థానాల్లో నిలిచాయి.

విస్తీర్ణంలో హైదరాబాద్.. ఓటర్లలో మల్కాజ్‌గిరి..

1951–52లో దేశంలో జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికల్లో 17.3 కోట్ల మంది ఓటర్లు నమోదుకాగా.. అందులో 17 శాతం ఓటర్లు మాత్రమే పట్టణాల్లో ఉండేవారు. తర్వాత పట్టణాల్లో జనాభా పెరిగిపోయింది. ప్రస్తుతం హైదరాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో 21.97 లక్షలు, సికింద్రాబాద్‌లో 20.98 లక్షలు, మల్కాజ్‌గిరిలో 37.38 లక్షలు, చేవెళ్లలో 29.06 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. విస్తీర్ణంపరంగా 78.12 చదరపు కిలోమీటర్లతో రాష్ట్రంలోనే అతిచిన్న నియోజకవర్గం హైదరాబాద్ కాగా.. ఎక్కువ మంది ఓటర్లున్న సెగ్మెంట్ మల్కాజ్‌గిరి. ఇక్కడి ఓటర్ల సంఖ్య 37,36,216.

తక్కువ పోలింగ్‌కు కారణాలివే..

- ➤ పట్టణ ఓటర్ల సంఖ్య వేగంగా పెరుగుతున్నా.. ఆ స్థాయిలో పోలింగ్ కేంద్రాలను పెంచడం లేదు.
- ➤ ఉద్యోగం, చదువు, ఇతర కారణాలతో చాలా మంది ఓటర్లు వేరే నగరం, ఇతర దేశాలలో ఉంటున్నారు.
- ➤ పోలింగ్ రోజు సెలవురోజు అయినా రోజువారీ వేతన జీవులు పనికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం.
- ➤ పోలింగ్ కేంద్రాలలో క్యూలైన్లలో గంటల కొద్దీ నిల్చునే ఓపిక ఓటర్లకు లేకపోవడం.
- ➤ రైల్వే క్రాసింగ్‌లు, హైవేలను దాటి పోలింగ్ స్టేషన్లకు వెళ్లాల్సి రావడంతో ఇబ్బంది.
- ➤ కొందరు ఓటర్లకు 2 చోట్లా ఓటు ఉండటం వంటివి పోలింగ్ శాతం తగ్గడానికి కారణమవుతున్నాయి.

పోలింగ్ పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలివీ..

- ➤ అర్బన్ ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచాలి.
- ➤ హైరైజ్ భవనాలు, గేటెడ్ కమ్యూనిటీలలోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.
- ➤ ఓటు వేసిన వారికి మాత్రమే వేతనంతో కూడిన సెలవు, అలవెన్స్‌లు ఇచ్చేలా యాజమాన్యాలను ఆదేశించాలి.
- ➤ పోలింగ్ బూత్‌కు వెళ్లే రూట్ మ్యాప్‌ను ఓటర్లకు వాట్సాప్ ద్వారా పంపించాలి.
- ➤ క్యూ లైన్, పోలింగ్ సరళిపై ఓటర్లకు సమాచారమివ్వాలి.
- ➤ డబుల్ ఓట్లను గుర్తించి తొలగించాలి.
- ➤ యువ ఓటర్లను ఆకర్షించేందుకు మారథాన్లు, వాకథాన్స్, సైకిల్‌థాన్స్ వంటివి నిర్వహించాలి.
- ➤ ప్రజా రవాణా, పారిశుధ్య వాహనాలపై ఎన్నికల ప్రచారం చేపట్టాలి.
- ➤ సామాజిక మాధ్యమాలలో ఓటు చైతన్యంపై ప్రచారం జరగాలి.

సాగునీటిపై మంత్రులకు అవగాహన లేదు

అన్నారం, సుందిళ్ల నుంచి నీటిని వృథాచేశారు: పొన్నాల

సాక్షి, హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర మంత్రుల్లో అవగాహన లోపం, అనుభవరాహిత్యం మాత్రమే కనపడుతున్నాయని బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత జిల్లా, సొంత గ్రామానికి ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టు గురించి కూడా మాట్లాడటం లేదని ఎద్దేవా చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'గోదావరి జలాలపై కేసీఆర్‌కు అవగాహన లేదని మంత్రి ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. సీఎం రైతుల సమస్యలపై దృష్టి పెట్టే తీరికలేకున్నా క్రికెట్ మ్యాచ్‌లకు వెళ్లే సమయం మాత్రం దొరుకుతోంది. మేడిగడ్డ బ్యారేజీలో సమస్య ఉంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి నీటిని ఎందుకు ఎత్తిపోయలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. తుపాకులగూడెం బ్యారేజీ నుంచి 4 నెలలుగా 48 టీఎంసీల నీరు దిగువకు వెళ్లినా దేవాదుల మోటార్లు నడిపించలేదు. రాష్ట్ర ప్రభుత్వం సమయానుకూల నిర్ణయాలు తీసుకోకపోవడంతో నష్టం జరుగుతోంది' అని పొన్నాల చెప్పారు. తాను కాళేశ్వరం ప్రాజెక్టును ఎన్నడూ తప్పుపట్టలేదని, ఖర్చు గురించే మాట్లాడానన్నారు. అమలు కాని హామీలు ఇవ్వడం ద్వారా లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ మేనిఫెస్టో పేరిట ప్రజలను కాంగ్రెస్ పార్టీ మరోమారు దగా చేస్తోందని డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి విమర్శించారు.



జంపన్నవాగు దాటి గొత్తికోయగూడెంకు వెళ్తున్న పీఓ, వైద్య సిబ్బంది

వాగు దాటి.. గూడేల గోడు విని..

గిరిజన గూడేలకు కాలినడకన ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా

ఏటూరునాగారం: దట్టమైన అటవీ ప్రాంతంలోని వాగును దాటి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి చిత్రామిశ్రా. గొత్తికోయగూడేల్లోని కుటుంబాల సమస్యలు, వారి ఇబ్బందులను తెలుసుకునేందుకు ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని అల్లంవారిఘణపురం గ్రామం మీదుగా చిత్రామిశ్రా జంపన్నవాగు నీటిలోనుంచి నడుచుకుంటూ వెళ్లారు. వైద్యురాలు సుమలత, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్‌లతోపాటు పీఓ కలిసి వాగు దాటారు. వేసవి కాలంలో వాగులో నీరు తక్కువగా ఉంటుందని, వర్షాకాలంలో వాగు దాటే పరిస్థితి ఉండదని వైద్య సిబ్బంది పీఓకు తెలిపారు. గతంలో ఏ పీఓ కూడా వాగు దాటి గూడేల్లోకి వెళ్లే ప్రయత్నం చేయకపోవడం.. తమ గూడేనికి పీఓ రావడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు.


ప్రచండ భానుడు @ 44.5 డిగ్రీలు

- రాష్ట్రంలో బెంబేలు ఎత్తిస్తున్న ఎండలు
- కరీంనగర్, నల్లగొండ, కొత్తగూడెం జిల్లాల పరిధిలో అత్యధిక ఉష్ణోగ్రతలు
- ఖమ్మంలో సాధారణం కంటే 6.1 డిగ్రీల మేర అధికంగా నమోదు

సాక్షి, హైదరాబాద్/వీణవంక (హుజూరాబాద్)/సాక్షి ప్రతినిధి, నల్లగొండ: రాష్ట్రంలో ఎండలు బెంబేలెత్తిస్తున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. నల్లగొండ జిల్లాలోని నాంపల్లి మండల కేంద్రం, సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహడ్ మండల కేంద్రంతోపాటు భద్రాద్రి కొత్తగూడెంలో శనివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 44.5 డిగ్రీల మేర గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే కరీంనగర్ జిల్లా వీణవంకలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. మరికొన్ని ప్రాంతాల్లోనూ సుమారు 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చాలాచోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల సెల్సియస్ నుంచి 6.1 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదయ్యాయి. ఖమ్మంలో సాధారణం కంటే ఏకంగా 6.1 డిగ్రీల సెల్సియస్ అధికంగా ఉష్ణోగ్రత నమోదైంది. ఎండలకు తోడు వాతావరణంలో తేమ శాతం పెరగడంతో ఉక్కపోత కూడా పెరుగుతోంది. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.

నేడు వడగాడ్పులు.. రేపు తేలికపాటి వానలు

రానున్న రెండు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ఆదవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తాయని, రాత్రిపూట సైతం సాధారణం కంటే ఎక్కువ వేడిగా ఉంటుందని తెలిపారు. ఆది, సోమవారాల్లో కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వానలు కురిసే అవకాశం ఉన్నట్లు చెప్పారు.



పల్లె 'నాడి' పట్టడం లేదు..

- వెనుకబాటులో గ్రామీణ వైద్య సేవలు
- అసలు వైద్యానికే నోచుకోని పల్లెలూ ఉన్నాయి
- నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

సాక్షి, హైదరాబాద్: 'నా ఆరోగ్యం నా హక్కు'.. ప్రపంచ ఆరోగ్య సంస్థ సరికొత్త నినాదమిది. ప్రతి వ్యక్తికి నాణ్యతతో కూడిన ఆరోగ్య సేవలు అందాలనేది డబ్ల్యూహెచ్ఓ లక్ష్యంగా నిర్దేశించి కార్యక్రమాలను చేపడుతోంది. ఈ బాధ్యతను ప్రభుత్వాలు సమర్థవంతంగా నిర్వహించాలని, అప్పుడే ప్రజలకు మెరుగైన జీవనం అందుతుందని సూచిస్తోంది. దేశంలో ఆరోగ్య సేవలపై నివేదికను ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా విడుదల చేసింది. ఆయుష్మాన్ భారత్ పేరిట పేదలకు ఆరోగ్య సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు కేంద్రం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆరోగ్య సేవల తీరు ఎంతో మెరుగుపడాల్సిన అవసరం ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలను వేరువేరుగా చూస్తే గ్రామీణ ప్రాంతంలో సేవలు బాగా వెనుకబడి ఉన్నట్లు స్పష్టమవుతోంది.

పేదరికంతో సతమతం...

గ్రామీణ భారతంలో పేదలే ఎక్కువ. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో 30 శాతం నుంచి 47 శాతం మంది శస్త్రచికిత్సల కోసం రుణాలు తీసుకోవడం, అప్పులు చేస్తున్నారు. ఇక 20 శాతం నుంచి 28 శాతం మంది ఆర్థిక స్తోమత లేకపోవడంతో వైద్యానికే నోచుకోవడం లేదు. పట్టణ ప్రాంత జనాభాతో పోలీస్తే గ్రామీణ ప్రాంతాల్లోని జనాభాలో 64% మంది వయసు మీదపడకముందే మరణిస్తున్నారు. ఇక దేశ జనా



భాతో పోలిస్తే 6లక్షల డాక్టర్ల కొరత ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

లక్ష్యాలు బాగున్నా...

ప్రజారోగ్యం కోసం ప్రభుత్వాలు భారీ లక్ష్యాల్ని నిర్దేశించుకుంటున్నప్పటికీ వాటి ఆచరణ మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నట్లు డబ్ల్యూహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రపంచ దేశాలు వైద్య సేవల కోసం చేస్తున్న సగటు ఖర్చు జీడీపీలో 5.8శాతం కాగా, భారత్ మాత్రం 1%మాత్రమే ఖర్చు చేస్తోంది. 195 దేశాల్లో వైద్య సేవలపై అధ్యయనం చేసిన డబ్ల్యూహెచ్ఓ పలు కేటగిరీల్లో దేశాలకు ర్యాంకులు ఇచ్చింది. ఆస్పత్రి ప్రసవాల్లో 125వ ర్యాంకు, శిశు మరణాల్లో 135వ ర్యాంకుతో భారత్ సరిపెట్టుకుంది.

కేటాయింపులు రెట్టింపు చేయాలి

వైద్య రంగానికి ప్రభుత్వాలు చేస్తున్న కేటాయింపులు రెట్టింపు చేయాలి. అవసరాలకు తగ్గట్లు కేటాయింపులు లేకపోవడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు కొరవడతున్నాయి.

\- డాక్టర్ కిరణ్ మాదల, నేషనల్ కోఆర్డినేటర్ ఫర్ మెడికల్ టీచర్స్

పెద్దపులి, పులిపిల్ల సంచారం

ఫర్హాబాద్ పరిసరాల్లో చూసిన అటవీ సిబ్బంది

మన్ననూర్: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ పెద్ద పులుల రక్షిత అభయారణ్యం మన్ననూర్ అటవీ రేంజ్ పరిధిలోని ఫర్హాబాద్ సమీపంలో పెద్ద పులితో పాటు ఒక పులిపిల్ల సంచరిస్తున్నట్లు మన్ననూర్ ఎఫ్‌ఆర్‌వో ఈశ్వర్ తెలిపారు. పెట్రోలింగ్ కోసం శనివారం వెళ్లిన అటవీ శాఖాధికారులు, సిబ్బందికి.. కొంతదూరంలో తల్లి పులితో కలిసి పులి పిల్ల వెళ్తుండగా కనిపించినట్లు పేర్కొన్నారు. కొంతకాలంగా ఈ ప్రాంతంలో పెద్ద పులులు, చిరుత పులుల సంఖ్య పెరుగుతోందని ఎఫ్‌ఆర్‌వో తెలిపారు.

Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G.,
Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800.